తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM 29-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 359, పేజీలు : 12 వెల : 6.50

## సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి చర్యలు

### రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ల అభివృద్ధి: సిఎం జగన్



**విజయవాడ,జనవరి28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లను నాడు,నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తోంది.ఇప్పటికే ఈ పనుల్లో పురోగతిని ప్రభుత్వం సాధించింది. హాస్టళ్లన్నింటిలోను ఆధునిక సదుపాయాలను కల్పిస్తోంది. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు అన్ని మౌలిక సదుపాయాలను అందుకోవాలన్నది సిఎం జగన్ సంకల్పం. నాడు,నేడు కింద వాటి పరిస్థితులను పూరి_ స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమని అధికారులకు ఇచ్చిన ఆదేశాల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అక్కడ విద్యార్థులకు ఆతీ ్మయతతో కూడిన ఇంట వాతావరణం ఉండాలన్నారు. సంక్షేమ హాస్టళ్ల విషయంలో అధికార యంత్రాంగం కీలకంగా దృష్టి పెట్టాలన్నారు.ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు.నాడు-నేడులో భాగంగా హాస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు.

విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఇంబర్సుమెంటుగా జమ చేసామన్నారు. వాహనమిత్ర, రైతుభరోసా,పింఛను కానుక, సున్నావడ్డీ, లానేస్తం, నేతన్ననేస_ం, మత్స్యకార భరోసా, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, ఆరోగ ్య

>>2



ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన సుప్రీంకోర్టు వజ్రోత్సవాల్లో ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న సిజెఐ చంద్రచూడ్

### విశ్వసనీయ న్యాయ వ్యవస్థకోసం కేంద్రం కృషి: ప్రధాని మోడీ

2

### రెండు రోజుల్లో టెట్ నోటిఫికేషన్

## 21మంది ఐఎఎస్‌ల బదలీ

### ఎన్నికల కమిషన్ ఆదేశాలతో 11 మంది కలెక్టర్లకు స్థాన చలనం

### తిరుపతి కలెక్టర్‌గా లక్ష్మీషా, అన్నమయ్య జిల్లాకు అభిశత్ కిశోర్

**రాజంపేట అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 21 మంది ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు 172 జిఒ జారీ అయ్యింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 11 మంది కలెక్టర్‌లను బదిలీ చేశారు. అన్నమయ్యజిల్లా కలెక్టర్‌గా రాష్ట్ర ఆర్థికశాఖలో సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న అభిశత్ కిషోర్‌ను నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న గిరీషాను ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తిరుపతి జిల్లా కలెక్టర్‌గా లక్ష్మీషాను నియమించారు. అక్కడ పనిచేస్తున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డిని హౌసింగ్ ఎండిగా నియమించారు. అలాగే శ్రీకాకుళం కలెక్టర్ ఎల్ఎస్ బాలాజీరావును బదిలీ చేశారు. మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ కమిషనర్‌గా నియమించారు. శ్రీకాకుళం కలెక్టర్‌గా డాక్టర్ మనజీర్ జీలానిశామూల్‌ను నియమించారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులును నంద్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. అన్నమయ్యజిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తూ సెలవులో ఉన్న ఎ.తమీమ్‌అన్సారియాను ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరిగా బదిలీ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విపత్తు నిర్వహణ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్వతిపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా జెసి ఆర్.కుర్మానాధ్‌ను విపత్తు నిర్వహణ శాఖ డైరెక్టర్‌గా బదిలీ చేశారు.

>>2

సమర్పిస్తున్నాము
ఎల్ఐసి జీవన్ ఉత్సవ్
వేడుకలు జరుపుకోవడానికి గ్యారంటీడ్ కారణం
Plan No.: 871 UIN: 512N363V01

జీవిత కాల గ్యారంటీడ్ రాబడులతో
ఆన్‌లైన్‌లో కూడా లభిస్తోంది
ప్రయోజనాలను ఎంచుకునే ఫ్లెక్సిబిలిటితో సంపూర్ణ జీవిత బీమా
- 5 నుంచి 16 సంవత్సరాల పరిమిత ప్రీమియం చెల్లింపు వ్యవధి
- ప్రీమియం చెల్లింపు వ్యవధిలో గ్యారంటీడ్ అడిషన్‌లు
- రెగ్యులర్ ఇన్‌కమ్ బెనిఫిట్/ఫ్లెక్సీ ఇన్‌కమ్ బెనిఫిట్
- ₹5 లక్షల కనీస ప్రాథమిక బీమా సొమ్ము
నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, ఇండివిద్యువల్, సేవింగ్స్, సంపూర్ణ జీవిత బీమా
LIC/P1/2023-24/13/Tel
LIC లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా LIFE INSURANCE CORPORATION OF INDIA
licindia.in | కాల్ సెంటర్ సర్వీసు: (022) 6827 6827 | మా వాట్సాప్ నం. 8976862090 'Hi'
వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి
మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512
ప్రతి క్షణం మీకు తోడుగా

MARUTI SUZUKI NEXA




VISIT YOUR NEAREST NEXA DEALERSHIP OR LOG ON TO WWW.NEXAEXPERIENCE.COM TO BOOK YOUR TEST DRIVE.
Contact us at 1800-200-[6392] 1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE
**CONTACT YOUR NEAREST NEXA DEALER: VIZAG: NEXA VIP ROAD** (JAYABHERI AUTOMOTIVES PH: 04067263428), **NEXA DASAPALLA HILLS** (VARUN MOTORS PH: 04067263434), **SRIKAKULAM: NEXA SRIKAKULAM CENTRAL** (VARUN MOTORS PH: 9885294466), **NEXA VIZIANAGARAM CENTRAL** (JAYABHERI AUTOMOTIVE PH: 04067263325) **RAJAMUNDRY: NEXA RAJAHMUNDRY EAST** (SB MOTOR CORP PH: 04067263416), **KAKINADA: NEXA KAKINADA JAGNADHPURAM** (VARUN MOTORS PH: 04067263351).
Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Images used are for illustration purposes only.

29-1pg2exHNWMJQE.qxd:29-1pg2exHNWMJQE.qxd 1/1/02 6:40 AM Page 1





ఆదివారం పాట్నాలో నితీశ్ చేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్

# నితీశ్ రాజీనామా.. మళ్లీ ప్రమాణం

## జెడియు-బిజెపి కొత్త ప్రభుత్వం ఏర్పాటు

## బిజెపి నుంచి ఇద్దరికి డిప్యూటి సిఎంలు

**పాట్నా,జనవరి 28:** బీహార్‌లో జరిగిన నాటకీయ పరిణామాలమధ్య జెడియు అధినేత నితీష్ కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసారు. ఇండియా కూటమినుంచి వైదొలిగి ఎన్డీయేతో చేతులు కలిపిన నితీష్ మరోసారి రాజకీయ సంచలనం సృష్టించారు. ఎన్డీయే మిత్రపక్షంగా మారి ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణంచేసిన నితీష్‌తోపాటు ఇద్దరు బిజెపి నాయకులు ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. మొత్తం బలం 123 మంది ఉన్నా మాజీ సిఎం జితన్‌రామ్ మాంఝి ఆధ్వర్యంలో హిందూస్థాన్ ఆవామీ మోర్చా పార్టీకి నాలుగు స్థానాలుండటంతో ఇపుడు బలం 128కి పెరిగింది. దీనితో పోటీయే లేకుండా సిఎం కొనసాగుతారని అంచనాలువేస్తున్నారు. ఇండియా కూటమి ఆవిర్భావానికి కీలకంగా కృషిచేసిన నితీష్‌కుమార్ ఆకస్మికంగా తీసుకున్న నిర్ణయం పట్ల రాజకీయ వర్గాల్లో విస్మయం వ్యక్తం అవుతోంది. బీహార్ అభివృద్ధి తనకు ముఖ్యమని, తన ప్రజలు తనకు దేవుళ్ల అంటూ నితీష్‌కుమార్ ఈ ఆకస్మిక నిర్ణయం ప్రకటించారు. హటాత్తుగా రాజీనామా చేయడం గవర్నర్ ఆమోదం పొందడం తదనంతరం ఎన్డీయేతో సంప్రదింపులు జరపరడం ముఖ్యమంత్రిగా మళ్లీ తానే కొనసాగేందుకు ఒప్పందం సాగడంతోపాటు ఇద్దరు బిజెపి నేతలకు డిప్యూటి సిఎంల అంగీకారం కూడా చకచకా జరిగిపోయాయి. అంతకు కొద్దిసేపటి కిందటే జెడియు శాసనసభా పక్ష సమావేశంలో నితీష్‌కుమార్‌ను తమ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదనంతరం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతు ఉందని ప్రభుత్వం ఏర్పాటుచేయాల్సిందిగా ఆహ్వానించాలని కోరుతూ లేఖ ఇచ్చారు. అలాగే బిజెపి శాసనసభ్యులు మొత్తంకూడా తమ శాసనసభా పక్షనేత ఆధ్వర్యంలోతాము జెడియుకు మద్దతిస్తున్నట్లు ప్రకటిస్తూ లేఖను ఇచ్చారు. హెచ్ఎఎం నేతలు కూడా మద్దతును ప్రకటించడంతో నితీష్‌కుమార్ తొమ్మిదవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసారు. సిఎం నితీష్ కుమార్‌తో పాటే డిప్యూటి సిఎంలుగా సామ్రాట్ చౌదరి, విజయ్‌కుమార్ సిన్హాలు ప్రమాణం చేయగా ముఖ్యమంత్రితోపాటే ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసారు. జెడియు నుంచి ముగ్గురు, బిజెపినుంచి ముగ్గురు, హిందూస్థాన్ ఆవామీ మోర్చానుంచి ఇద్దరు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్‌లు మంత్రులుగా ప్రమాణంచేసారు. ఈప్రమాణ స్వీకార కార్యక్రమానికి హోంమంత్రి అమిత్‌షాతోపాటు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా హాజరయ్యారు. నితీష్ సీఎంగా ప్రమాణం స్వీకారం చేయడంపై ప్రధాని నరేంద్రమోడీ అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికోసం ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే దిశగాపనిచేస్తుందని ప్రధాని పేర్కొన్నారు. కొత్తబృందం రాష్ట్ర ప్రజలకు నిబద్ధతతో సేవలందిస్తున్నదన్న నమ్మకం ఉందని ట్వీట్‌చేసారు.

# అభివృద్ధికి చర్యలు

>>ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన, చేదుడు, కాపు నేస్తం,గోరుముద్ద,30లక్షల పట్టాలు, కంటి వెలుగు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోను "నాడు,నేడు" ఏ ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు. బిసిల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు. ఎస్సీ,ఎస్టీలకు విడివిడిగా కమీషన్ల ఏర్పాటు,మాల,మాదిగ,రెల్లికులాలకు విడి,విడిగా కార్పొరేషన్ల ఏర్పాటు చేసామన్నారు.14నెలల్లో అమలు చేసినవి ఎన్ని అమలు కోసం క్యాలెండరు ఇచ్చేసి ప్రారంభానికి సిద్దంగా ఉన్న పథకాలు ఎన్ని అనేవి నిజాయితీగా లెక్క వేస్తే మొత్తం ఇచ్చిన హామీలు 129అన్నారు. వాటిలో83 అమలు చేసామన్నారు.ప్రారంభాలకు తేదీలు ఖరారు చేసినవి 30 ఉన్నాయన్నారు.ఇంకా అమలు కావాల్సినవి 16 అన్నారు. మొత్తం 90శాతం వాగ్దానాలు అమలు చేసామన్నారు.మిగిలిన త్వరలో అమలు చేస్తామన్నారు.

పాఠశాలలు ప్రారంభమైనందున సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. బిసిల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.బీసీ వర్గాలకు సం క్షేమ ఫలాలు అందించేందు కోసమే ప్రత్యేక కార్పోరేషన్ల ఏర్పాటు చేసామన్నారు.సంక్షేమ హాస్టళ్ల కీలకంగాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్దిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ఆదివారం ప్రత్యేకంగా మాట్లాడారు, ఆయా హాస్టల్స్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని హాస్టళ్ళలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్ధులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగామారాలి. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్లలో 4,84,862 మంది విద్యార్థులున్నారని అధికారులు తెలిపారు. దాదాపు 4వేల హాస్టళ్లకు స్వంత భవనాలు ఉన్నాయని తెలిపారు. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఆ హాస్టళ్లలో మార్పులు చేస్తామని సిఎమ్ జగన్ పేర్కొన్నారు. ఎన్నికల్లో నవరత్నాలను ప్రణాళికలో అమలు చేస్తామని ప్రకటించామన్నారు.అన్నట్లుగానే నిబద్ధతతో ప్రజలకు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. విద్యార్థులకు అనేక విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. విద్యవ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. అనేక విధాలుగా విద్యవ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గోరుముద్ద, కంటి వెలుగు,చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు.గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ఆరోగ్య శ్రీ కార్యక్రమంలోకి క్యాన్సర్ వ్యాధిని తీసుకుని వచ్చి పరిమితి లేకుండా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మూత్రపిండాల వ్యాధి గ్రస్తుల కోసం ప్రత్యేకాస్పత్రిని ఉత్తరాంధ్రలో తీసుకుని వచ్చామన్నారు.ప్రతి జిల్లా,పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గీత,నేత,మత్స్యకార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు.వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు.

# రెండు రోజుల్లో టెట్ నోటిఫికేషన్

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బిఇడి, డిఇడి పూర్తిచేసిన అభ్యర్థులకు మరో శుభవార్త త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క ఏర్పాట్లు చేసూతనే మరోవైపు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. 2022, 2023 కాలంలో డిఇడి, బిఇడి పూర్తిచేసిన వారికి కూడా ఈ డీఎస్సీ నోటిఫికేషన్‌లో అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో టెట్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి రాష్ట్రంలో చివరిసారిగా 2022 ఆగస్టులో టెట్ నోటిఫికేషన్ జారీచేశారు. అప్పుడు 4.50 లక్షల మంది దరఖాస్తు చేసుకుని పరీక్ష రాస్తే దాదాపు 2 లక్షల మంది అర్హత సాధించారు. ఈసారి సుమారు 5 లక్షల మంది టెట్‌కు హాజరుకావొచ్చని విద్యాశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. టెట్ నిర్వహణకు అనుగుణంగా మార్గదర్శకాలను విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ ఒకట్రెండు రోజుల్లో పూర్తి వివరాలతో నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.



ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన సుప్రీంకోర్టు వజ్రోత్సవాలలో ప్రధాని మోడీ, సిజెఐ చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘవాల్ తదితరులు

## విశ్వసనీయ న్యాయ వ్యవస్థకోసం

# కేంద్రం కృషి: ప్రధాని మోడీ

## మారుతున్న పరిస్థితులకు అనుగుణంగానే చట్టాలలో మార్పులు

## సుప్రీంకోర్టు భవనం ఆధునీకరణకు రూ. 800 కోట్లు

## సర్వోన్నత న్యాయస్థానం వజ్రోత్సవాలలో ప్రధాని మోడీ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** న్యాయ వ్యవస్థలలో విశ్వసనీయత కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం పని చేసోందని, మారుతున్న కాలానికి అనుగుణంగానే చట్టాలలలో మార్పులు తీసుకువస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. సుప్రీంకోర్టు భవనం విస్తరణ ఇతర కార్యక్రమాలకు గానూ రూ. 800 కోట్లు ఇప్పటికే మంజూరుచేసినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు ప్రారంభమై 75 సంవత్సరాలైన సందర్భాన్ని పురస్కరించుకుని సుప్రీంకోర్టు అవరణలో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వజ్రోత్సవాలను ప్రధాని ప్రారంభించారు. ఆతర్వాత మోడీమాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు సుప్రీంకోర్టు కృషి చేస్తోందని ప్రశంసించారు. కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన మూడు నేర చట్టాలవల్ల దేశంలోని న్యాయ, పోలీస్, దర్యాప్తు సంస్థలు సరికొత్త యుగంలోకి ప్రవేశించాయని చెప్పారు.

వికసిత్‌భారత్‌లో న్యాయవ్యవస్థ కూడా భాగమేనని, న్యాయవ్యవస్థలలో పారదర్శకత తీసుకు రావడానికే అనేక మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఆ దిశలోనే జన విశ్వాస్ బిల్లు ఒక అడుగుగా మోడీ అభివర్ణించారు. ఈ బిల్లు తీసుకురావడం ద్వారా భవిష్యత్తులో న్యాయవ్యవస్థపై భారం తగ్గుతుందని, ప్రతి ఒక్క పౌరుడికి న్యాయం అందుతుందన్నారు. ప్రపంచం దృష్టి భారత్ పైనే ఉన్న ప్రస్తుత తరుణంలో ప్రతి పౌరుడికి న్యాయం అందాల్సి ఉందని, అప్పుడే భారత్‌పై విశ్వాసం పెరుగుతుందని చెప్పారు. ఆ దిశలోనే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టంచేశారు. ప్రతి పౌరుడికి న్యాయం అందించడంలో సుప్రీంకోర్టు ప్రధాన మాధ్యమమని అన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న మౌలిక సదుపాయాల అవసరాలకు సంబంధించి ఇది వరకే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తన దృష్టికి తెచ్చారని.

అందు కోసం ఇప్పటికే రూ. 800 కోట్లు విడుదల చేసినట్లు ప్రధాని వెల్లడించారు. సుప్రీంకోర్టు తీర్పులు డిజిటల్ ఫార్మాట్‌లలో అందుబాటులోకి తీసుకురావడం సంతోషించదగ్గ విషయమనీ, అత్యున్నత న్యాయస్థానం తీర్పులు స్థానిక భాషల్లోకి అందుబాటులోకి తీసుకు రావడం హర్షించదగ్గ విషయమని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు.

**న్యాయవ్యవస్థలో మహిళల ప్రాధాన్యత పెరగడం సంతోషించదగ్గ విషయం: సుప్రింకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్**

తోటి పౌరుల పట్ల పరస్పర గౌరవంతో మెలగాలని రాజ్యాంగం చెబుతోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు సర్వోన్నత న్యాయస్థానం వజ్రోత్సవాలు జరుపుకోవడం గర్వించదగ్గ, ఆనందించదగ్గ క్షణాలని అన్నారు. ఈ రోజు దేశ ప్రజలకు అత్యంత ముఖ్యమైన సందర్భం... రాజ్యాంగం ద్వారానే సుప్రీంకోర్టును అందించారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించే ప్రధాన బాధ్యత న్యాయవ్యవస్థదేనని అన్నారు. యావత్ భారతదేశంలోని కోర్టు కేసుల వివరాలకు సంబంధించిన సమాచారాన్ని ఒక్క చోటునుంచి పర్యవేక్షించడానికి వీలుగా టెక్నలాజికల్ వార్ రూంను త్వరలో అందుబాటులోకి తేనున్నామని వెల్లడించారు. సుస్వాగతం యాప్ ద్వారా సుప్రీంకోర్టుకు వచ్చేవారికి ఇప్పటివరకు 1.23 లక్షల డిజిటల్ పాస్‌లను మంజూరు చేశామని చెప్పారు.

న్యాయవ్యవస్థలో మహిళలకు అవకాశాలు పెరగడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో 36 శాతం మహిళా న్యాయాధికారులు ఉన్నారని, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు 36 శాతం ఉన్నారని, జడ్జీలకు సహకరించే సిబ్బందిలో 41 శాతం మహిళలేనని సిజే పేర్కొన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం, కేసుల వాయిదాల సమస్యలు పరిష్కరించేందుకు తగు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం రాగా, 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోని వచ్చిందని, సరిగ్గా 75 ఏళ్ల క్రితం 1950 జనవరి 28న సుప్రీంకోర్టు ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌తో పాటు 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 25 రాష్ట్రాలకు చెందిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు పాల్గొన్నారు.

## రాజకీయాల నుంచి వైదొలగుతున్నా - గల్లా జయదేవ్

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనను లక్ష్యంగా చేసుకున్న ప్రస్తుత పరిస్థితుల్లో మౌనంగా ఉండలేకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదన్న ఆయన తాజా నిర్ణయం తాత్కాలికమేనవి చెప్పారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలతో ఎదురవుతున్న ఇబ్బందుల్ని చూస్తూ పార్లమెంట్లో మౌనంగా కూర్చోలేను. నాపని పూర్తిగా నిర్వర్తించలేకపోతున్నాననే భావన ఉంది. మళ్లీ పోటీ చేసినా గెలుస్తాను. కానీ రాజకీయాల్లో ఉండకూడదని నిర్ణయం తీసుకున్నా. రెండేళ్ల క్రితం మా నాన్న వ్యాపారాల నుంచి రిటైర్ అయ్యారు. ఈ నేపథ్యంలో రెండింటినీ సమన్వయం చేసుకోవడం కష్టమవుతోంది. అందుకే రాజకీయాలను వదిలేస్తున్నా అని గల్లా జయదేవ్ అన్నారు. ముఖ్తా రాజకీయాల నుంచి దూరంగా ఉన్నట్లు చెప్పిన ఆయన. స్థానిక నాయకులు, ప్రజలను నమ్ముకొని ముందుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర సమస్యలు ప్రత్యేకహోదా కోసం పార్లమెంట్‌లో పోరాడా రాజధానిగా అమరావతికే మద్దతిస్తా అన్నారు.

# 21మంది ఐఎఎస్‌ల బదలీ

>> వైజాగ్ జెసి కెఎస్ విశ్వనాథ్‌ను వైజాగ్‌లోనే అడిషనల్ కమిషనర్ గ్రేటర్ విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. విజయనగరం జెసి కెఎం అశోక్‌ను వైజాగ్ జెసిగా నియమించారు.

ప్రకాశం జిల్లా జెసిగా గోపాలకృష్ణ రోనంకిని బదిలీ చేశారు. పోలవరం ప్రాజెక్టు పరిపాలన అధికారి ప్రవీణ్‌ఆధిత్యను కాకినాడ జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. కాకినాడ జెసిగా ఉన్న అలేఖ్యను పోలవరం పరిపాలన అధికారిగా బదిలీ చేశారు. సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్‌గా ఆర్.గోవిందరావును నియమించారు. అల్లూరు సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్‌ను విజయనగరం జెసిగా బదిలీ చేశారు. మరో ఐఎఎస్ అధికారి భావనను అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. తిరుపతి మున్సిపల్ కమిషనర్ డి.హరితను ఎపియుఎఫ్ఐడిసి ఎండిగా నియమించారు. న్యూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్స్ రాజేంద్రన్‌ను నెల్లూరు జిల్లా జెసిగా నియమించారు. విజయవాడ సబ్‌కలెక్టర్ అతిథిసింగ్‌ను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బదిలీ చేశారు. మరో ఐఎఎస్ అధికారిని జి.రేఖారాణిని పబ్లిక్ ఎంటర్‌ప్రైజస్‌శాఖకు బదిలీ చేశారు.

## వచ్చే అంతర్జాతీయ తెలుగు మహాసభలు అమరావతిలో : గజల్ శ్రీనివాస్

**విజయవాడ, జనవరి 28, ప్రభాతవార్త:** అంతర్జాతీయ తెలుగు మహాసభలను 2026 ఫిబ్రవరి 3వతేదీ నుండి మూడురోజులపాటు రాష్ట్రరాజధాని అమరావతిలో నిర్వహించనున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, కార్యదర్శి రెడ్డప్ప ధవేజీలు తెలిపారు. ఆంధ్రమేవ జయతే అన్న స్ఫూర్తితో జరిగే ఈ 3వఅంతర్జాతీయ తెలుగు మహాసభలకు వివిధ దేశాల అధ్యక్షులను, రాయబారులను, వివిధ రాష్ట్రాల గవర్నర్‌లు, ముఖ్యమంత్రులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు, సాంస్కృతిక సంఘాలను ఆహ్వానించనున్నట్లు వారు తెలిపారు. తెలుగురాష్ట్రంలో జరిగే ఈకార్యక్రమాన్ని పెద్దఉత్సవంలా నిర్వహించేందుకు ఇప్పటి నుండే సన్నద్ధం అవుతున్నట్లు చెప్పారు.

## వారం - వర్జ్యం

తేది : 29-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చవితి పూర్తి, పూర్వ ఫాల్గుణి సా.6.56
వ.రా.3.05-4.54,దు.మ.12.51-1.36
2) మ.3.07-3.52, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.9.10.-9.45
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సమీప బంధువులను కలుస్తారు. వ్యాపార లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.

**వృషభం :** జీవితభాగస్వామి సహాయ సహకారాలు అందుకుంటారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం :** ముఖ్యమైన సమస్యలు పరిష్కారమవుతాయి. గృహ సంబంధిత ఖర్చులు అధికమవుతాయి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**సింహం :** ముఖ్యమైన వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యతనివ్వండి. ధనలాభం.

**కన్య :** విలువైన వస్తువుల భద్రతపట్ల అప్రమత్తత వహించండి. అనుకూల ఫలితాలను సాధిస్తారు.

**తుల :** గతంలో చేజారిన అవకాశాలు ఇప్పుడు అందివస్తాయి. నూతన ప్రదేశాలను సందర్శిస్తారు.

**వృశ్చికం :** ఆరోగ్య సూత్రాలు క్రమపద్ధతిలో అమలు పరచాలని నిర్ణయించుకుంటారు. ధనలాభం.

**ధనుస్సు :** కొనుగోలు అమ్మకాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తారు.

**మకరం :** వినోద కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. ఋణాలు వసూలు అవుతాయి.

**కుంభం :** గృహోపకరణ సామాగ్రిని సమకూర్చుకుంటారు. మానసిక వత్తిడి నుండి బయటపడతారు.

**మీనం :** బంధువుల శ్రేయోభిలాషులతో ఇష్టాగోష్టి సాగిస్తారు. వాహనయోగ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:28/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 166139
2nd Prize Rs.7000/- 35560
3rd Prize Rs.3500/-
21954 35987 40165 41633 46791
48744 54814 74616 74748 98466
4th Prize Rs.200/-
0698 1278 1996 2682 4167 4211 4753
7321 9578 9957
5th Prize Rs.100/-
0152 0382 1064 2872 5781 5977 5988
8143 8860 9386
6th Prize Rs.50/-
0148 1837 2722 4357 5637 7123 8269
0244 1849 2762 4386 5668 7233 8549
0273 1851 2773 4390 5807 7235 8727
0368 1880 2922 4547 5945 7251 8736
0789 1923 2991 4563 6036 7305 8990
0822 2090 3079 4633 6129 7338 9233
0947 2159 3095 4716 6274 7383 9418
0981 2221 3259 4729 6341 7401 9769
1120 2239 3598 4909 6359 7517 9804
1155 2403 3782 4912 6370 7623 9920
1456 2509 3816 5015 6502 7684
1632 2517 4206 5098 6641 7868
1671 2550 4210 5148 6726 7971
1704 2657 4248 5437 6975 7994
1724 2658 4324 5445 7063 8084

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 431208
2nd Prize Rs.7000/- 28814
3rd Prize Rs.3500/-
03061 06335 16620 25698 38630
63841 67331 73216 88742 95945
4th Prize Rs.200/-
0307 0553 0928 1089 2825 3741 3893
6869 6911 9927
5th Prize Rs.100/-
2288 3470 3537 3550 5137 5705 6265
7523 8115 9386
6th Prize Rs.50/-
0046 1599 2309 3915 5881 7587 8738
0212 1652 2380 4168 5983 7783 8903
0275 1671 2469 4176 6110 7824 8910
0414 1698 2484 4505 6352 7874 8916
0420 1722 2616 4522 6442 7931 9336
0577 1748 2822 4650 6530 8173 9355
0614 1832 3204 4805 6640 8214 9478
0832 1836 3330 4862 6705 8296 9512
0845 1859 3349 5287 6760 8306 9535
0879 1920 3379 5326 6885 8412 9736
1148 1923 3402 5336 6907 8459
1406 1942 3502 5550 7097 8606
1424 2053 3565 5636 7397 8622
1497 2067 3597 5788 7436 8715
1509 2099 3780 5823 7502 8722

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:28/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 758476
2nd Prize Rs.7000/- 46852
3rd Prize Rs.3500/-
00458 04564 10353 28232 31869
33719 39882 66509 83267 94905
4th Prize Rs.200/-
0524 1482 2906 3037 5181 5252 6303
8992 9052 9647
5th Prize Rs.100/-
0525 1242 1901 3798 5170 6099 6501
8519 8885 9792
6th Prize Rs.50/-
0053 1775 3304 4592 6283 7806 8979
0371 1777 3358 4798 6322 8179 9133
0448 2091 3594 4836 6500 8181 9289
0557 2097 3612 4970 6524 8367 9355
0575 2166 3635 5153 6788 8515 9443
0576 2179 3673 5203 6851 8529 9471
0891 2216 3742 5308 7090 8538 9621
0945 2705 3809 5643 7124 8639 9668
0954 2752 3832 5670 7144 8658 9675
0987 2842 3904 5990 7174 8666 9740
0996 2972 4163 6000 7442 8681
1069 2998 4230 6126 7552 8780
1548 3011 4250 6138 7706 8819
1615 3016 4397 6150 7766 8848
1662 3171 4479 6274 7795 8934

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 246547
2nd Prize Rs.7000/- 95632
3rd Prize Rs.3500/-
00758 11638 19658 25043 29758
38623 66916 77270 81910 94766
4th Prize Rs.200/-
0501 0984 1783 2617 2693 5531 6074
7288 7994 8468
5th Prize Rs.100/-
0039 0151 0479 1579 1940 2320 3299
4385 5981 7257
6th Prize Rs.50/-
0014 1882 3101 4784 5983 7938 9157
0230 1963 3138 4866 6198 8011 9184
0253 2056 3174 4926 6255 8093 9429
0330 2078 3255 5266 6521 8125 9436
0392 2116 3311 5314 6534 8268 9447
0594 2168 3432 5338 6968 8402 9462
0724 2314 3516 5395 7029 8607 9548
0825 2411 3687 5449 7298 8634 9648
1107 2416 3798 5490 7386 8668 9837
1110 2550 4363 5496 7477 8783 9861
1363 2626 4438 5518 7653 8852
1623 2713 4447 5560 7704 8870
1666 2855 4535 5629 7784 8936
1716 2891 4601 5751 7875 9060
1852 3085 4626 5849 7920 9098

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:28/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 316145
2nd Prize Rs.7000/- 55183
3rd Prize Rs.3500/-
06703 09201 13980 34108 46504
49134 59754 66603 66711 94710
4th Prize Rs.200/-
2161 4146 4207 4581 4801 6292 6790
8484 8815 9219
5th Prize Rs.100/-
0213 1673 1732 2044 2717 2977 3297
3590 7805 8256
6th Prize Rs.50/-
0254 1526 2826 5095 6569 7752 9346
0340 1588 2935 5304 6615 7756 9358
0625 1623 3034 5375 6716 7828 9427
0799 1629 3411 5428 6827 7829 9565
0896 1717 3810 5479 6838 7912 9639
0904 1720 3845 5539 6852 8069 9708
0975 1944 4034 5540 6967 8439 9732
0998 1948 4111 5640 7022 8603 9756
1169 2223 4124 5692 7037 8742 9838
1291 2498 4297 5723 7123 8856 9924
1356 2589 4365 5834 7152 8884
1382 2612 4606 5842 7218 8899
1426 2686 4612 6296 7278 9165
1504 2774 4651 6421 7490 9232
1522 2792 5029 6517 7620 9297

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 598526
2nd Prize Rs.7000/- 03760
3rd Prize Rs.3500/-
29982 41916 45567 53298 65612
70627 78796 82887 86368 99337
4th Prize Rs.200/-
0135 1842 2384 2502 4261 6558 8221
8789 9035 9666
5th Prize Rs.100/-
0727 0749 0751 1021 1175 4375 6691
7597 8627 9291
6th Prize Rs.50/-
0030 1589 3203 4555 6256 7519 8899
0031 1598 3237 4666 6436 7525 8995
0241 1697 3253 4890 6513 7572 9188
0268 1785 3335 5020 6545 7895 9226
0393 1969 3388 5225 6633 7991 9342
0552 2093 3403 5255 6796 8038 9349
0617 2352 3735 5570 6853 8115 9530
0742 2364 3796 5693 6979 8321 9663
0783 2584 3820 5698 7041 8333 9918
0831 2815 3896 5700 7226 8378 9987
1110 2867 3903 5768 7258 8632
1254 2933 4025 6075 7339 8633
1392 3047 4331 6113 7362 8681
1409 3056 4369 6116 7504 8839
1519 3067 4374 6201 7506 8853

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:28/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 816162
2nd Prize Rs.7000/- 58335
3rd Prize Rs.3500/-
00560 01649 11080 12082 18764
35866 52567 57336 61086 65558
4th Prize Rs.200/-
2021 3019 3079 3641 3961 4859 6623
7574 7719 9745
5th Prize Rs.100/-
0402 1227 3093 3238 4072 6250 7328
7792 7924 9394
6th Prize Rs.50/-
0035 1184 2634 4174 5231 6647 8712
0177 1450 2637 4225 5308 6849 8791
0194 1474 2657 4237 5540 6864 8836
0289 1626 2716 4319 5549 6874 8865
0399 1882 2915 4397 5626 7230 8905
0413 1912 2963 4537 5690 7337 9093
0492 1938 3015 4552 5786 7716 9229
0521 2040 3067 4558 5937 7753 9436
0533 2069 3139 4570 5940 7943 9492
0563 2155 3275 4624 5970 7975 9943
0594 2254 3350 4742 6067 8210
0775 2373 3537 4795 6157 8217
0826 2436 3839 5034 6261 8277
0930 2509 3972 5081 6314 8303
1077 2518 4030 5119 6481 8548

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 657498
2nd Prize Rs.7000/- 99939
3rd Prize Rs.3500/-
21964 22190 32020 37306 45715
64331 65918 70098 70431 99917
4th Prize Rs.200/-
0832 3181 3771 3796 5523 6277 7576
7986 8134 9752
5th Prize Rs.100/-
1854 2147 2677 3639 3917 4538 4678
5698 6049 6075
6th Prize Rs.50/-
0007 1224 2476 4056 6195 7388 8956
0114 1242 2524 4440 6285 7418 9047
0207 1250 2638 4531 6313 7597 9155
0522 1309 2653 4577 6349 7650 9202
0567 1438 2833 4618 6461 7832 9300
0580 1444 2910 4764 6496 7870 9390
0619 1463 2959 4769 6622 8072 9397
0663 1464 2974 4783 6844 8192 9556
0694 1664 3003 4845 6860 8249 9664
0779 1829 3073 4878 6915 8301 9766
0879 1930 3101 5263 6965 8322
0882 2032 3291 5299 7021 8368
0995 2099 3382 5307 7167 8469
1022 2274 3885 5681 7260 8560
1039 2431 3935 5896 7266 8908

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:28/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 936595
2nd Prize Rs.7000/- 49799
3rd Prize Rs.3500/-
00254 06529 10785 14955 25835
44842 46103 52356 60997 86265
4th Prize Rs.200/-
0288 0390 0592 2403 4426 5700 5929
7241 7414 7843
5th Prize Rs.100/-
1330 2653 2974 3227 4883 5376 7540
7563 7780 9529
6th Prize Rs.50/-
0052 1596 3201 4911 6223 7638 9175
0459 1701 3330 5453 6319 7650 9231
0687 1810 3343 5651 6423 7847 9282
0700 1845 3643 5699 6516 8057 9456
0722 1861 3673 5746 6558 8197 9577
0845 1900 3845 5792 6605 8218 9615
0941 1924 3854 5799 6671 8442 9667
1252 2019 4109 5829 6801 8443 9675
1340 2118 4162 5963 6890 8485 9885
1370 2220 4339 5967 6965 8576 9916
1407 2515 4464 5977 6975 8695
1420 2697 4556 6053 7291 8830
1426 2723 4688 6092 7343 8868
1478 2996 4819 6154 7344 8950
1500 3164 4896 6221 7495 9012

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 937993
2nd Prize Rs.7000/- 63899
3rd Prize Rs.3500/-
14359 22834 47366 48587 53055
53386 53473 64935 72630 91401
4th Prize Rs.200/-
0445 1518 2747 4191 4674 4860 5858
7888 9706 9990
5th Prize Rs.100/-
1322 2140 2552 3146 4607 6080 6315
7432 9113 9375
6th Prize Rs.50/-
0123 1501 3536 5076 6428 7820 8999
0152 1808 3545 5190 6560 7894 9085
0465 2149 3724 5228 6606 8044 9270
0526 2172 3956 5395 6846 8111 9277
0697 2394 4000 5614 6939 8134 9284
0770 2417 4030 5671 6986 8145 9500
0808 2565 4037 5685 7003 8414 9555
0980 2669 4054 5770 7148 8440 9642
1047 2829 4203 5791 7270 8507 9754
1155 2939 4318 5890 7295 8526 9911
1225 3229 4668 5955 7312 8571
1241 3273 4778 6075 7354 8655
1281 3286 4788 6143 7447 8792
1338 3290 4894 6167 7687 8862
1420 3347 5035 6348 7739 8903

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:28/01/24

SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 824881
2nd Prize Rs.7000/- 46699
3rd Prize Rs.3500/-
13673 24250 35527 46180 57355
68278 79361 81127 81956 92428
4th Prize Rs.200/-
0322 2712 3246 3384 3684 3790 4847
5965 8559 8995
5th Prize Rs.100/-
0645 1039 2004 2801 3157 6306 6396
8434 8977 9689
6th Prize Rs.50/-
0079 1324 2843 4222 5491 7241 9125
0266 1393 2964 4242 5546 7509 9296
0401 1445 3045 4274 5624 7666 9544
0448 1483 3573 4385 5628 7711 9592
0537 1566 3619 4518 5713 7786 9619
0546 1617 3741 4576 5714 7841 9817
0633 1683 3743 4622 5776 7847 9856
0768 1702 3875 4695 6079 7872 9884
0874 1765 3945 4807 6081 8180 9902
0964 1962 4064 4960 6213 8208 9917
0986 2143 4086 5087 6232 8294
0991 2451 4094 5147 6514 8371
1065 2511 4154 5320 6534 8605
1217 2535 4220 5362 7070 8658
1241 2733 4221 5440 7204 9058

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 612865
2nd Prize Rs.7000/- 45564
3rd Prize Rs.3500/-
12667 23599 34172 34931 45951
56579 67497 78688 89209 91276
4th Prize Rs.200/-
0242 1972 3496 3840 5192 6092 7750
8163 9247 9471
5th Prize Rs.100/-
1277 2236 2934 3306 4074 4160 6066
7460 7626 8915
6th Prize Rs.50/-
0036 2024 3108 5031 6283 7790 9012
0237 2115 3184 5137 6322 7916 9153
0320 2171 3334 5191 6527 7964 9348
0769 2322 3762 5213 6633 8086 9362
0789 2405 3857 5329 6639 8123 9375
1048 2453 3972 5477 6666 8180 9479
1131 2486 4051 5532 6847 8257 9483
1181 2509 4076 5553 7075 8435 9644
1226 2526 4166 5631 7213 8544 9790
1533 2536 4256 5669 7275 8616 9943
1578 2562 4322 5708 7326 8625
1597 2668 4329 5757 7440 8669
1662 2742 4559 6078 7500 8723
1753 2815 4793 6126 7633 8733
1908 2984 4806 6214 7713 8935

# కంటైనర్ టెర్మినల్‌ను మూసివేయడం లేదు



కృష్ణపట్నం పోర్టు సిఇఒ జిజేరావు

**ముత్తుకూరు(నెల్లూరు) ,జనవరి28,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఆదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ తన కంటైనర్ కార్యకలాపాలను మూసివేసి దానిని కట్టుపల్లి పోర్టుకు మారుస్తున్నట్లు ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలను ఆదాని కృష్ణపట్నం పోర్టు తరుపున పోర్టు సీఈవో జిజెరావు ఖండించారు.

ఆదివారం కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదాని ఓడరేవులు,ప్రత్యేక ఆర్థిక మండలి గత కొన్ని సంవత్సరాలుగా అద్భుతమైన వృద్ధి సాధిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు కూడా వృద్ధి వాటాలో తన వ్యాపారాన్ని క్రమంగా పెంచుకుంటూ ఉంది. మా కంటైనర్ కార్యకలాపాలను కొనసాగిస్తున్నామని మరియు రాబోయే సంవత్సరాల్లో వాటిని మరింత బలోపేతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆదాని గ్రూప్‌లో చాలా ప్రధానమైన పోర్టు ప్రతి ఏడాది తన కార్యకలాపాలను విస్తరించడంతోపాటు మరింత బలోపేతం చేయడంలో నిరంతరం దృష్టి సారిస్తున్నట్లు ఆయన వివరించారు. భవిష్యత్తులో కూడా కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టర్మినల్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆదాని గ్రూపులో ఉద్యోగుల ద్వారా నడిచే సంస్థని అందువలన ఉద్యోగులను తొలగించడం సమస్య ఉత్పన్నం కాదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం మోడల్‌లో భాగంగా మేము ప్రభుత్వానికి ఆదాని వాటాను క్రమం తప్పకుండా చెల్లించడం జరుగుతుందని వివరించారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతూ ఉందన్నారు.కృష్ణపట్నం పోర్టు అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వాతావరణ స్థితిలో పోర్టు తన సేవలను అందిస్తున్న కృష్ణపట్నం పోర్టు లోతైన నౌకాశ్రయం దీంతో పెద్దపెద్ద నౌకలు పోర్టులో కార్యకలాపాలు నిర్వహించేందుకు అనువైన పోర్టు అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.రైలు రోడ్డు మార్గాలకు అనువైన పోర్టుని ఆయన వివరించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ కంటైనర్ టర్మినల్‌ను తరలించే ప్రసక్తే లేదని మరోసారి మీ ద్వారా తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అంగన్వాడీలు విరోచిత పోరాటంతోనే విజయం

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట్

**రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త:** అంగన్‌వాడీలు 42 రోజులు పాటు విరోచిత పోరాటం ఫలితంగానే సమస్యలు పరిష్కారం అయ్యాయని అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలకేంద్రంలో ఆదివారం అంగన్‌వాడీ విజయోత్సవ సభ మండల అంగన్వాడీవర్కర్లు, హెల్పర్సు యూనియన్ అధ్యక్షులు చిన్ని కుమారి, ప్రధాన కార్య దర్శి కలింకోట వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడీల పోరాట స్పూర్తిని జీర్ణించుకోలేక చేస్తున్న విమర్శలపై 11డిమాండ్లను సాధించామని బదులివ్వాలని పిలుపు నిచ్చారు. కార్మికుల పక్షాన పాలక, ప్రతిపక్షపార్టీలు పనిచేయవని అన్నారు. టిడిపి పాలనలో అంగన్వాడీలను గుర్రాలతో తొక్కించారన్నారు. వైసిపి పాలనలో ఇచ్చిన హామీలు అమలుకు 42 రోజులు పోరాటం చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. పెట్టుబడిదారులు, కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా పాలకులు ఉంటున్నారని ఆరోపించారు.అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. మన సమస్యలపై శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఒక్కరే చర్చించారన్నారు. జిల్లా అంగన్‌వాడీ వర్కర్సు, హెల్పర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.నిర్మల మాట్లాడుతూ అంగన్‌వాడీల పోరాటం మిగతావారికి ఆదర్శంగా నిలిచిందన్నారు. గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమం ఒక చరిత్ర అని అన్నారు. ప్రభుత్వానికి దీటుగా సిఐటియుప్రణాళికా బద్దంగావ్యవహరించడం వలనే అంగన్వాడీల విజయం సాదించగలిగాయని అన్నారు. అనంతరం వెంకట్, నిర్మల, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజు, శాంతిరాజు, డివైఎప్‌నాయకులు టి.శ్రీనివాస్, కుమారి, వెంకటలక్ష్మిలను వర్కర్లు, హెల్పర్లు శాలువాలను కప్పి సత్కరించారు. వెంకట్, నిర్మల కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేసారు. విజయోత్సవంలో వివిధ సాంస్రృతిక కార్యక్రమాలను అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు నిర్వహించారు.

ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, రాజేశ్వరి, భవాని,రాధ, వీరలక్ష్మి,చిన్నమ్ములు,మంగ,రమణి,సుందరమ్మ పాల్గొన్నారు.




రాజవొమ్మంగిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, సభకు హాజరైన అంగన్వాడీలు

## ఆలయ ఆస్తుల పరిరక్షణకు
# ఎండోమెంట్స్ చట్టసవరణ
## గవర్నర్ ఆమోదం: డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం ఎండోమెంట్స్ యాక్ట్‌కు సవరణ చేసేందుకు ఏపీ గవర్నర్ ఆమోదం తెలిపారు.దేవాదాయశాఖా మంత్రిత్వ శాఖ బాధ్యులు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.దేవాదాయ చట్టం సెక్షన్ 83లో మార్పులు చేర్పులతో దేవాలయ ఆస్తుల పరిరక్షణ జరుగుతుందన్నారు.దేవాలయాల భూములు ఆక్రమణలను అడ్డుకోవడం కోసం రాష్ట్ర,జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలోనే సీసీఎల్ఏ, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన కమిటీలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో 4.53 లక్షల ఎకరాల దేవాలయాల భూములు ఉన్నాయన్నారు. దేవాలయాల భూములంటే కొందరికి ఎండోమెంట్ పోరంబోక భూములు అన్న అభిప్రాయం ఉందన్నారు.దుర్గగుడిలో ఈవో, పాలకవర్గం నడుమ వివాదాలు ఉన్నయంటూ వస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు,అయితే పాలకవర్గం తన పరిధిని తెలుసుకోవాలన్నారు. వారి విధులు బాధ్యతలపై త్వరలోనే అవగాహన కల్పిస్తామన్నారు.రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కీలక చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆలయాల్లో అవినీతి,అక్రమాలను అదుపులో ఉంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి ప్రధాన ఆలయాల్లో అంతర్గత బదిలీలు ఉంటాయన్నారు.ప్రతి ఆలయంలో భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



# గుండెపోటు మరణాలకు కళ్లెం

- 'స్టెమి' పేరిట వినూత్న కార్యక్రమం
- ఇప్పటికే రుయా ఆస్పత్రిలో అమలు
- వచ్చే జనవరికి రాష్ట్రమంతా విస్తరణ
- సెప్టెంబర్ 29 నుంచి కర్నూలు, గుంటూరు, విశాఖలో అమలు
- వివిధ ఆస్పత్రుల్లో రూ.120 కోట్లతో క్యాథ్‌ల్యాబ్‌లు: సీఎం జగన్



**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** గుండెపోటు సమస్యలు, మరణాలు పెరుగుతున్న క్రమంలో వాటి నివారణకు సీఎం వైఎస్. జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం కార్యచరణ ప్రణాళికను చేపట్టింది. ఎస్టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్(స్టెమి) పేరుతో ఈ ప్రణాళికను రాష్ట్రమంతటా అమలులోకి తీసుకుని వస్తారు.గ్రామీణ ప్రజలకు గోల్డెన్ అవర్(గుండెపోటు లక్షణాలు కన్పించే మొదటి 40 నిమిషాల్లో)లోపు చికిత్సను అందిస్తారు. ప్రస్తుతం తిరుపతిలో పైలెట్ ప్రాజెక్టు అమలవున్న స్టెమి అంతానికిజనవరి నాటికి రాష్ట్రమంతటి విస్తరిస్తారు.ఈ కార్యక్రమాన్ని విలేజీ క్లినిక్ స్థాయి నుంచి జీజీహెచ్‌లు, బోధనాస్పత్రి స్థాయి అమలు చేసేందుకు అన్ని చర్యలు వేగవంతంగా చేపట్టాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యారోగ్యశాఖ కీలక యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసారు.ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునీకరణ సహా అనేక కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్రంలో పెరుగుతున్న గుండె జబ్బులు, క్యాన్సర్‌పై ప్రత్యేక దృష్టిని పెట్టి కార్డియాలజీ, కార్డియోవాస్కులర్ సేవలను మరింత విస్తృతం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.ప్రజలు గుండెపోటుకు గురైన పరిస్థితుల్లో తక్షణ సేవలు ఇంటికి సమీపంలోనే అందుబాటులో ఉండాలి. వారికి సత్వరవైద్య సేవలు అందాలి.వారిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడేందుకు వీలుగా మన ప్రభుత్వ ప్రణాళిక ఉండాలి.రాష్ట్రంలో సంభవిస్తున్న మరణాల్లో 32.4శాతం గుండె సంబంధిత వ్యాధుల కారణంగాన ఉంటున్నాయి. రాష్ట్రంలో వైద్యాధికారుల అంచనాలను అనుసరించి 38లక్షల మందికిపైగా హృద్రోగ బాధితులున్నారు.నాన్ కమ్యూనికబులహ్ డీసీజెస్(ఎన్‌సీడీ)లో గుండె జబ్బులదే అగ్రస్థానంగా ఉంది.ఈ క్రమంలో ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్దతో పక్కా ప్రణాళిక ఎన్‌సీడీ అమలు చేయాలి.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా బీపీ, షుగర్,ఇతర ఎన్‌సీడీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై నిరంతర ఫాలో అఫ్ ఉంచుతున్నారు. ముఖ్యంగా గుండె జబ్బులు,క్యాన్సర్ వ్యాధులపై దృష్టిపెడతారు.సత్వరమే నాణ్యమైన చికిత్సను అందించడం ద్వారా మరణాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నారు.ఇక రాష్ట్రంలో ఇప్పటికే ఎస్టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్(స్టెమి) తిరుపతి రుయా ఆస్పత్రిలో దీనిని పైలెట్ ప్రాజెక్ట్‌గా వైద్య,ఆరోగ్య శాఖలో అమలులో పెట్టింది. రెండో దశ పైలెట్ ప్రాజెక్టు కర్నూలు, గుంటూరు, విశాఖపట్టణం కేంద్రంగా ప్రాజెక్టును అమలు చేస్తారు. మాసాంతం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తారు.ఈ లోగా 11 పాత బోధనాస్పత్రుల్లో కార్డియాలజీ, కార్డియో వాసుక్కులర్(సీటీవీఎస్) విభాగాలను బలోపేతం చేస్తారు.ఈ విభాగాల్లో పనిచేసేందుకు 94 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. కార్డియాలజీ,క్యాథ్‌ల్యాబ్ సీటీవీఎస్ విభాగాల్లో వీరు పనిచేస్తారు,వివిధ ఆస్పత్రుల్లో రూ.120 కోట్లతో క్యాథ్‌ల్యాబ్‌లును సమకూర్చింది.విద్య,వైద్య వ్యవస్థల్లో ప్రజా ప్రయోజిత సంస్కరణలు తీసుకుని రావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నారు.ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.చరిత్రలో ఎన్నడులేని రీతిలో రూ.వేలకోట్లు వ్యయం చేసి వైద్యరంగంలో అనుహ్యామార్పులు తీసుకుని వచ్చామన్నారు. వైద్యఆరోగ్యశాఖ వైద్యులనుంచి అన్ని స్థాయిల ఉద్యోగుల పోస్టులను దాదాపు 53వేల వరకు భర్తీ చేసామన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ది చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఇప్పుడు గుండె జబ్బులకు ప్రాథమిక చికిత్సను అందించనున్నామని సీఎం జగన్ స్పష్టం చేసారు.అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నానన్నారు. అనుభవం. సమర్ధత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.ఒక ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తానన్నారు వాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు.శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్ళుగా స్వీకరించాలన్నారు.

# రాజన్న వారసురాలు షర్మిలే!

## కాంగ్రెస్ టికెట్ కోసం క్యూలు
## డిసిసి అధ్యక్షుడు కామన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 28, ప్రభాతవార్త:** పేద బడుగుల ఆశాజ్యోతి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నిజమైన వారసురాలు వైఎస్ షర్మిల మాత్రమేనని అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు పేర్కొన్నారు. మండపేట ఏడిద రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కామన పాల్గొని మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అంటే ప్రాణమన్నారు. ఆయన తుదిశ్వాస వరకూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైతం రాజన్నకు పెద్దపీట వేసిందన్నారు. రెండుసార్లు ప్రదేశ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ గానూ, రెండు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి గానూ అవకాశం కల్పించిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ఫోటో పెట్టుకునే హక్కు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఒక కొడుకుగా తండ్రి ఫోటో వాడుకోవచ్చేమో గానీ పార్టీ పరంగా మాత్రం ఆయన ఫోటో వాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు. రాజన్న నిజమైన వారసురాలు షర్మిల మాత్రమేనన్నారు. షర్మిలమ్మ వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు.టికెట్‌లు కోసం ఆశావాహులు పోటెత్తుతున్నారన్నారు. అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ ఈ సారి కాంగ్రెస్ పార్టీ విజమ ఢంకా మ్రోగించడం ఖాయమన్నారు.ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీ,ముఖ్యమంత్రిగా షర్మిలాలు ప్రమాణ స్వీకారంచేసి తీరుతారన్నారు. రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్ శ్రేణులంతా కష్టించి పనిచేయాలని కామన పిలుపునిచ్చారు. మరోవైపు కొన్నిపార్టీల వారు షర్మిలపై అవాకులు చవాకులు పేలు తున్నారని,ఎటువంటి వారి తాటతీస్తామని హెచ్చరించారు.షర్మిలకు చిన్న అపకారంతలపెట్టినా కాంగ్రెస్ పార్టీఅంతాకలిసి బుద్ధిచెబుతుందని హెచ్చరించారు.

# అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ అపూర్వం

## రాజమండ్రిలో వీర శివాజీ విగ్రహం త్వరలో ఏర్పాటు
## భారీ హిందూ సంగమంలో ఎంపీ భరత్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 28, ప్రభాతవార్త:** హిందువుల వందల ఏళ్ళనాటి కోరిక అయిన అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట నిర్వహించడం, ఎంతో పవిత్రమైన.. అద్భుతమైన ఆ కార్యక్రమాన్ని వీక్షించే మహద్భాగ్యం కలగడం మన పూర్వజన్మ సుకృతం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్‌విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. ఆదివారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీ హిందూ సంగమం నిర్వహించారు. అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి హిందూ జాగరణ సమితి ప్రతినిధి ఆలే శ్యాం కుమార్, కాకినాడ శ్రీ పీఠం నిర్వాహకులు పరిపూర్ణానంద స్వామి విచ్చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ భరత్ మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు, ఉభయ తెలుగు రాష్ట్రాలకూ సాంస్కృతిక రాజధాని అయిన రాజమండ్రిలో ఇంత పెద్ద ఎత్తున హిందూ సంగమం నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట రోజున రాజమండ్రి నగరంలో అత్యంత భారీ ఎత్తున శోభాయాత్ర నిర్వహించామని, రాముని కళ్యాణం, రామ పట్టాభిషేకం ఎంతో వేడుకగా వేలాదిమంది భక్తుల సమక్షంలో నిర్వహించామని తెలిపారు. కొంతమంది చేసిన విజ్ఞప్తి మేరకు రాజమండ్రి నగరంలో నందం గనిరాజు జంక్షన్ వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. గుర్రంపై కత్తి పట్టుకుని సవాల్ విసురుతున్నట్టు ఉండే వీర శివాజీ విగ్రహాన్ని సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేస్తానని ఎంపీ భరత్ ప్రకటించగానే కార్యక్రమానికి హాజరైన అశేష జనం ఛత్రపతి శివాజీ పేరుతో కొద్ది సెకన్ల పాటు నినాదాలివ్వడంతో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో హిందూ జాగరణ సమితి గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కర్రి రామారెడ్డి, సమితి అధ్యక్షుడు దినేష్ వైష్ణవ్, ఉపాధ్యక్షుడు గుండెపూడి సురేష్, కోశాధికారి బండ్ల రామ శంకర్, ఓలేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శంఖరావాన్ని పూరించిన
# ప్రధాన రాజకీయ పార్టీలు

- ప్రజల్లో ఆసక్తి, ఉత్కంఠ
- జగన్ ఒంటరిగా...
- చంద్రబాబు, పవన్ కలిసి, పురందేశ్వరి, షర్మిల విడివిడిగా
- ప్రజలను ఆకర్షించడానికి నానా తంటాలు పడుతున్న రాజకీయ పార్టీలు

**సచివాలయం, జనవరి 28, ప్రభాతవార్త:** ఎన్నికలకు సమయం దగ్గర పడే కొద్ది ప్రధాన రాజకీయ పార్టీల నాయకులతో పాటు ప్రజల్లో కూడా ఆసక్తితో పాటు ఉత్కంఠ రోజరోజుకు పెరిగిపోతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మార్చి లేదా ఏప్రిల్ నెలలో లోక్‌సభతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికల షెడ్యూలు ప్రకటనలు వెలువడే అవవకాశం ఉందని ఉహాగానాలు రావ టంతో అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయ కులు ఎవరికి వారు ఎత్తుకుపై ఎత్తులు వేస్తున్నారు. తమ పార్టీ అధికారంలో వస్తే రానున్న ఐదేళ్లల్లో రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తామనే ప్రచారంతో, ప్రజలను ఆకర్షించి వారి వైపుకు తిప్పుకోవడానికి రాజకీయ పార్టీల నాయకులు నానా తంటాలు పడుతున్నారు. రానున్న ఎన్నికల్లో అధికారం కోసం రాజకీయంగా ఒక పార్టీపై మరొక పార్టీ నాయకులు విమర్శలు చేసుకుంటున్నారు. అధికార వైఎస్సార్సీపీ సర్కారు మాత్రం వివిధ పథకాల కింద లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా దాదాపు రూ.2.50 లక్షల కోట్లకుపైగా నగదును బదిలీ చేయడం జరిగిందని, దీని ద్వారా అవినీతి, అక్రమాలను అరికట్టామని వెల్లడిస్తుంది. అప్పుడప్పుడూ నిధులు కొరత ఉన్నప్పటికి పేద, మధ్యతరగతి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల కింద ఇస్తున్న డబ్బును మాత్రం లబ్దిదారుల ఖాతాల్లోకి జాప్యం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందంటున్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయానికి దోహదపడతాయని ఆ పార్టీ నాయకులు అభిప్రా యపడుతున్నారు. నాలుగున్నర ఎళ్లుగా ప్రభుత్వ పాలనపై దృష్టి సారించిన సీఎం జగన్ గత నెల, రెండు నెలల నుండి పార్టీ కార్యక్రమాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అందులో భాగం గానే దాదాపు 58 ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలలో పైగా కొత్త అభ్యర్థులను సమన్వయ కర్తలుగా నియమించడం జరిగింది. దీంతో రానున్న ఎన్నికల్లో టిక్కెట్ ఆశించి భంగపడుతున్న కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు అసంతృప్తిగా, మరికొందరు పార్టీ మారే ఆలోచనలో ఉండగా, మరికొందరు ఎమ్మేల్యేలు మాత్రం వైఎస్సార్సీపీ అధినేత, సీఎం జగన్ తీసుకున్న నిర్ణయానికి, పార్టీ నిర్ణయానికి కట్టుబడి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయానికి కృషి చేస్తామంటున్నారు. సీఎం జగన్ కూడా ఎన్నికల శంఖరావాన్ని పూరించారు. ప్రతిపక్ష నాయకులు, తెలుగుదేశం అధినేత చంద్రబాబు మా త్రం వరుస పెట్టిసభలు, సమావేశాలునిర్వహిస్తూ ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై, అధికార పార్టీ చేసిన తప్పులను ఎండ కడుతూ ప్రజల్లోకి వెళుతూన్నారు. ప్రదానంగా అమరావతిని అభివృద్ధి చేయకపోవడం, మూడు రాజధానులలంటూ ఒక్క రాజధానిని కూడా నిర్మించలేదంటూ, రాష్ట్రంలో అభివృద్ధి లేదు, పరిశ్రమలు రాలేదు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రాలేదు, అవినీతి, అ క్రమాలు అధికార వైసీపీ ప్రభుత్వంలో పెరిగిపోతున్నాయంటూ చంద్రబాబు ప్రజల్లోకి వెళుతున్నారు. అధికార వైసీపీని విమర్శించిన లేక ప్రశ్నించిన వారిపై కూడా అక్రమ కేసులు పెడుతున్నారంటూ సభల్లో చంద్రబాబు విమర్శిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాన్ కూడా అధికార పార్టీ చేసిన తప్పులపై నిప్పులు చెరుగుతున్నారు. తెలుగుదేశం, జనసేన కలిసి రానున్న ఎని న్నికల్లో ఉమ్మడిగా పోటి చేయాలని నిర్ణయించుకున్నాయి. బిజేపి, కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు కూడా అధికార వైసీపీ ప్రభుత్వం పైన సీఎం జగన్ పైన కూడా విమర్శలు చేస్తునా న్నరు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఒంటరిగా పోటికి వెళుతుంటే, తెలుగుదేశం, జనసేన ఇప్పటికే పొత్తులో ఉన్నాయి, వీటితో పాటు బిజేపి, వామపక్షాలు కూడా కలిసి పోటి చేసే అవకాశం ఉందంటున్నారు. షర్మిల రాకతో కాంగ్రెస్‌లో ఓట్ల శాతం పెరిగే అవకాశం ఉంటుందని, ఆ ఓట్లలో ఎక్కువ శాతం వైసీపీ నుంచి వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు. రానున్న ఎని న్నకల్లో వైసీపీ అధినేత, సీఎం జగన్ ఒక్కరే ఒంటరిగా పోటి చేసు _ంటే, మిగిలిన పార్టీలన్ని కలిసి గాని విడివిడిగా గాని వైపీపి అధినేత సీఎం జగన్‌పై పోటి చేసే అవకాశం ఎక్కువగా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# రాష్ట్రం మొత్తం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి చేస్తా

- ఐదేళ్లు పట్టించుకోని ప్రభుత్వం ఇపుడు పట్టాల పేరుతో హడావుడి -టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ -లోకేష్ సమక్షంలో వందలాది మంది పార్టీలో చేరిక

**అమరావతి, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరిలో ఎక్కడా అధికార వైకాపా కన్పించటం లేదని, మరో 72 రోజుల తర్వాత రాష్ట్రమంతా మంగళగిరివైపు చూసేలా అభివృద్ధిచేసి చూపిస్తానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. ఆదివారం ఇక్కడ వైకాపాకు చెందిన పలువురు ప్రముఖులతోపాటు 500కు పైగా కుటుంబాలు లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈసందర్భంగా వీరందరికీ లోకేష్ తెదేపా కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం లోకేష్ మాట్లాడారు.. 2019లో అతి తక్కువ సమయం ఉండటం వల్ల మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకోలేక పోయానని చెప్పారు. అయితే 2019లో మంగళగిరిలో ఓడిపో యాక నాలో కసి పెరిగిందన్నారు. ఓడిపోయినా కూడ 29 సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మంగళగిరిలో అమలు చేస్తున్నానని అన్నారు. గత అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేద న్నారు. కనీసం ఒక్క ఇల్లు కూడ కట్టిం చలేద న్నారు. ఇన్ని రోజులు పట్టించుకోని వైకాపా నాయకులు ఇపుడు ఇళ్లపట్టాలి స్తామని హడావుడి చేస్తున్నారని లోకేష్ ధ్వజ మెత్తారు. 72 రోజుల్లో రాబోయే ఎన్నికల తర్వాత మంగళగిరి తోపాటు రాష్ట్రమంతాపసుపు మయం కాబోతోందన్నారు. అధికారంలోకి వచ్చాక యావత్ రాష్ట్ర ప్రజానీకం మంగళగిరివైపుచూసేలా అభివృ ద్ధికార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. నియో జకవర్గ ప్రజలకు ఏకష్టమొచ్చినా తానుకం టికిరెప్పలా చూసుకుంటానని లోకేష్ భరోసా నిచ్చారు. టిడిపిలో చేరిన వారిలో మంగళగిరి రూరల్ మండలం నవులూరుకు చెందిన మాజీ ఎంటిపిసి, వైకాపా నేత షేక్ హసన్‌తోపాటు 50 కుటుంబాలు, నవులూరుకు చెంది కాంగ్రెస్ నేత రుద్ర శ్రీనివాస్ రావుతోపాటు 10కుటుంబాలు చిర్రావూరుకు చెం దిన వైకాపా నేత ముక్కపాటి ఏసుప్రసాద్‌తోపాటు 60 కుటుంబాలు, మంగళగిరి 24వ వార్డుకు చెందిన వైకాపా నతే ఉజ్జురి నాగేం ద్రంతోపాటు 60 కుటుంబాలు, దుగ్గిరాల మండ లం చింతలపూడికి చెందిన మాజీ సర్పంచ్‌లు డోల శివగంట బాబు, రాయపూడి కోటేశ్వరరావుతోపాటు 10 కుటుంబాలు చేరాయి.

IIFL HOME LOAN

ఐఐఎఫ్ఎల్ హౌస్, సన్ ఇన్ఫోటెక్ పార్క్, రోడ్డు నం. 16వి, ప్లాట్ నం. బి-23, ఎంఐడిసి థాణే ఇండస్ట్రియల్ ఏరియా, వాగ్లే ఎస్టేట్, థాణే-400604

CIN No.: U65993MH2006PLC166475

ఈ నోటీసు ద్వారా, సాధారణ ప్రజానీకానికి మరియు ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క కస్టమర్‌లకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, ప్లాట్ నం. 8, డోర్ నం. 8-12-5/5, 1వ అంతస్తు, సిద్దార్థ నగర్, 1వ లేన్, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీస్‌కి దగ్గర, ఆర్‌టిసి కాంప్లెక్స్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535003 చిరునామాలో ఉన్న ఐఐఎఫ్ఎల్ హోమ్ లోన్ బ్రాంచ్ 10 మే, 2024 నుంచి మూసివేయబడుతుంది.

పైన తెలియజేసిన విషయం గమనించవలసిందిగా మరియు మీకు సమీపంలో ఉన్న ఇతర ఐఐఎఫ్ఎల్ హోమ్‌లోన్ బ్రాంచిలను తెలుసుకునేందుకు iiflhomeloans.com/locate-us సందర్శించవలసిందిగా కస్టమర్‌లను మరియు సాధారణ ప్రజానీకాన్ని కోరడమైనది.

29-1pg5.qxd:29-1pg5.qxd 1/1/02 6:05 AM Page 1



# 'ఇండియా' కూటమి నుంచి నితీష్ నిష్క్రమణకు కారణం?



## కాంగ్రెస్ విధానాలపై జెడియు ఆరోపణలు

**పాట్నా, జనవరి 28:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇండియా కూటమి నుంచి వైదొలుగుతున్నట్లు తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే, ఇండియా కూటమి నుంచి నితీష్‌కుమార్ నిష్క్రమించడానికి బలమైన కారణం ఉందని జనతాదళ్ (యునైటెడ్) జెడియు చెబుతోంది. దీనంతటికీ కారణం కాంగ్రెస్ పార్టీనే అని జెడియు నేతలు ఆరోపిస్తున్నారు. ప్రతిపక్ష కూటమి నాయకత్వాన్ని హైజాక్ చేయాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగానే.. మమతాబెనర్జీ సహాయంతో కూటమి తరపున ప్రధానమంత్రిగా మల్లికార్జున ఖర్గే పేరు ప్రతిపాదించారని జెడియు ముఖ్య నేత కెసి త్యాగి ఆరోపించారు.

'ఇండియా కూటమి నాయకత్వాన్ని కాంగ్రెస్ హైజాక్ చేయాలనుకుంది. డిసెంబరు 19న జరిగిన సమావేశంలో.. ఇండియా కూటమికి నాయకత్వం వహించడానికి మల్లికార్జున పేరును ప్రధానమంత్రిగా ప్రతిపాదించారు. గతంలో జరిగిన సమావేశంలో ప్రధాని అభ్యర్థి ఎవరనేది ముందుగా ప్రకటించకుండానే ఇండియా కూటమి పనిచేస్తుందని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని తుంగలోకి తొక్కారు.' అని జెడియు పార్టీ సీనియర్ నాయకుడు చెప్పారు.

**సీట్ల పంపకాలపై కాలయాపన..**

'సీట్ల పంపకాల విషయాన్ని ఎటూ తేల్చకుండా నాన్చుతూ వచ్చింది. ఈ విషయాన్ని లాగుతూనే వస్తోంది. సీట్ల పంపకాన్ని త్వరగా పూర్తి చేయాలని అనేక సందర్భాల్లో చెప్పినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదు. ఇండియా కూటమి వద్ద బిజెపికి వ్యతిరేకంగా పోరాడే ప్రణాళికలు లేవు' అని ఆయన చెప్పుకొచ్చారు. ఇక, ఇండియా కూటమి ప్రధానమంత్రిగా మల్లికార్జునఖర్గే పేరును తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ప్రతిపాదించారని , నితీష్ కుమార్ కన్వీనర్ పదవిని తిరస్కరించడంతో ఖర్గేను ప్రతిపక్ష కూటమి చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారని జెడియు చెబుతున్నారు. మహాఘట్‌బంధన్ కూటమిలో నితీష్ కుమార్‌ను అగౌరవపరిచారని, నితీష్ తన ఉనికి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని నేతలు వెల్లడించారు.

**కాంగ్రెస్ ఫైర్..**

నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంతోపాటు.. ఇండియా కూటమి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ మాట్లాడుతూ.. నితీష్‌కుమార్ నిష్క్రమణతో ఇండియా కూటమికి వచ్చే ముప్పు ఏమీ లేదన్నారు. నితీష్‌ను ఊసరవెల్లితో పోలుస్తూ తీవ్ర విమర్శలు చేశారు. నితీష్‌కుమార్ ఊసరవెల్లితో పోటీ పడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ఇండియా కూటమి నిర్వహించిన అన్ని సమావేశాలకు ఆయన హాజరయ్యారని, ఆయనకు చాలా ప్రాధాన్యత ఇచ్చామని జైరాంరమేష్ చెప్పారు. 'ఎన్నికలు సమీపిస్తున్నాయి. భారతదేశ భవిష్యత్ ప్రమాదంలో ఉంది. కానీ, ఇండియా కూటమి భవిష్యత్‌కు వచ్చిన ధోకా ఏమీలేదు. బిజెపి కొనసాగితే.. ఆ ప్రభుత్వం చాటున ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం కొనసాగితే ఒక సమాజంగా, ఒక దేశంగా భారతదేశం భవిష్యత్ ప్రమాదంలో పడిపోతుంది' అని జైరాంరమేష్ పేర్కొన్నారు. నితీష్ పోతే వచ్చే నష్టమేమీ లేదని, ఇండియా కూటమి మరింత బలోపేతమవుతుందన్నారు.

**మమత లేకుండా కూటమి లేదు..!**

ఇదే సమయంలో మమతాబెనర్జీపైనా జైరాం రమేష్ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇండియా కూటమి మరింత బలపడుతుందని మమతా బెనర్జీ స్వయంగా చెప్పారని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి లేకుండా ఇండియా కూటమిని ఊహించుకోలేమని ఆయన అన్నారు. కాగా, భారత్ జోడో న్యాయ్ యాత్రపై నితీష్ అంశం ఏమాత్రం ప్రభావం చూపబోదని ఆయన అన్నారు. బీహార్ ప్రజలు నితీష్‌కు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. నితీష్‌కుమార్, బిజెపి మహాఅయితే ఒకటి రెండు రోజులు వార్త కథనాల్లో టాప్‌లో ఉంటారు. ఆ తర్వాత ప్రజలే వారికి బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు.



# శ్రీరాముడిపాలన రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తి

## మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, జనవరి 28:** అయోధ్యలో అత్యంత వైభవంగా ప్రారంభం అయిన రామమందిర అంశాన్ని ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం మన్‌కీబాత్‌లో ప్రస్తావించారు. మందిరం దేశప్రజలను ఎలా సమైక్యంచేసిందనే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. శ్రీరాముడి పాలన మన రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తిగా నిలిచిందని గుర్తుచేసారు. లోతైన చర్చలతో రూపొందించిన భారత రాజ్యాంగంలోని మూడవ అధ్యాయంలో భారత పౌరుల ప్రాథమిక హక్కులను వివరించడం జరిగిందని ప్రధానిచెప్పారు. ఈక్రమంలోనే మన రాజ్యంగ నిర్మాతలు శ్రీరాముడు, సీత, లక్ష్మణులను వర్ణిస్తూ ఆయా చిత్రాలను అధ్యాయ ప్రారంభంలో ఉంచడం ఆసక్తికరమని అన్నారు. అయోధ్యలో రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట కార్యక్రమం దేశ పౌరులను సమైక్య పరిచిందని అన్నారు.

దేశప్రజల మనోభావాలు ఒకేలా ఉన్నాయని ప్రతి ఒక్కరి హృదయంలో రాముడు ఉన్నాడని చాటిచెప్పారని పేర్కొన్నారు. ఈ సమయంలో దేశవ్యాప్తంగా వివిధప్రాంతాల్లోని ప్రజలు రామ భజనలు చేసారని, 22న సాయంత్రం దేశమంతటా రామ్‌జ్యోతి వెలిగించి దీపావళి జరుపుకున్నారని గుర్తుచేసారు. ఇక ఈనెలలో జరిగిన రామాలయ ప్రారంభం రిపబ్లిక్‌డే పరేడ్,ఖేలో ఇండియా, యూత్‌గేమ్స్, పద్మా అవార్డులు వంటి కీలక అంశాలను మోడీ తన మన్‌కీబాత్ ప్రసంగంలోప్రస్తావన తెచ్చారు.

# రాహుల్‌డూప్ వివరాలు త్వరలోనే తేలుస్తా

## అసోం సిఎం హిమంత బిశ్వశర్మ



**గువాహతి, జనవరి 28:** కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మరోసారి మండిపడ్డారు. భారత్‌జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ డూప్ ఉన్నారని, ఆతడి వివరాలను త్వరలో బయట పెడతానని అన్నారు. సోనిత్‌పుర్‌జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. అచ్చం రాహుల్‌లా కనిపించే వ్యక్తి ఈ యాత్రలో ఉన్నారంటూ మీడియా ప్రచురించిన కథనాలను ఆయన ప్రస్తావించారు. తాజాగా ఇదే విషయమై విలేకరులు ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి మాట్లాడుతూ నేను వాస్తవాలు మాత్రమే చెపుతా. రాహుల్‌గాంధీ డూప్ వివరాలతో సహా ఆతడిపేరునూ వెల్లడిస్తా. అయితే దీనికి కొంత సమయం పడుతుంది. ముఖ్యమైన పనిపై నేను దిబ్రూగఢ్ వెళ్లాల్సి ఉంది. గువాహటికి చేరుకున్న వెంటనే అందరికి తెలియజేస్తా అంతవరకూ వేచి చూడాలని కోరారు. గువాహతి సరిహద్దు వద్ద పోలీసులకు రాష్ట్రపోలీసులకు మధ్య వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. దీనితో రాహుల్ సహా మరికొందరిపై ఎఫ్ఐఆర్ నమోదయింది.

ఈ కేసులకు సంబంధించి లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత అరెస్టులు ఉంటాయని హిమంత వెల్లడించారు. జనవరి 14న మణిపూర్‌లోని తౌబాల్‌జిల్లానుంచి ప్రారంభించిన జోడోయాత్ర 110 జిల్లాలు 100 లోక్‌సభ స్థానాలమీదుగా 67 రోజులపాటు కొనసాగనున్నది. ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లో యాత్ర కొనసాగుతోంది.

# వచ్చే 2నుంచి హైదరాబాద్‌లో సిపిఐ జాతీయ సమితి మహాసభలు

## రాముడి పేరుతో గెలిచేందుకు మోడీ యత్నం: నారాయణ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఓటమితోనే ఇండియా కూటమిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బలహీన పర్చేందుకు ప్రయత్నిస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు.సిపిఐ జాతీయ సమితి సమావేశాలు వచ్చే నెల 2వ తేది నుంచి 4 వరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను నారాయణ ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, ఇటి నర్సింహాతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్ల కాలంలో సాధించింది ఏమీలేదని నారాయణ విమర్శించారు. అందుకే శ్రీరాముని పేరుతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కేంద్రంలోని బీజేపీది మోస్ట్ క్రిమినల్ గవర్నమెంట్ అని నారాయణ విమర్శించారు. ఒక న్యాయనిపుణుడు కూడా ఇది క్రిమినల్ గవర్నమెంట్ అని చెప్పారని నారాయణ గుర్తు చేశారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే లోక్‌సభ ఎన్నిలక నోటిఫికేషన్ కంటేముందే మోడీ ప్రభుత్వం అయోధ్య రామాలయాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికను రూపొందించుకున్నదన్నారు. వాస్తవంగా ఆలయం పూర్తికాకపోయినా ప్రారంభించారని విమర్శించారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తోపాటు జార్ఖండ్ సిఎంకి నోటీసులు జారీ చేశారని.. ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 25 కోట్లు ఇచ్చేందుకు బిజెపి సిద్ధమవుతోందని నారాయణ మండిపడ్డారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు మోడీ ప్రతిజ్ఞ చేసినట్టుగా కనిపిస్తోందని విమర్శించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విశాల దృక్పథంతో ఉండాలన్నారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు సాగాలని



ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న నారాయణ

నారాయణ సూచించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ఇద్దరూ కూడా బిజెపికి అనుకూలంగా ఉన్నారని నారాయణ విమర్శించారు. జగన్ కోడికత్తి కేసు, బాబుపై 17ఏ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన సచివాలయం తరహా భవనాలను కెసిఆర్ అనుభవించలేక పోయారని నారాయణ అన్నారు. రాజకీయాల్లో అవినీతి, అసహనం పెరిగితే మంచిది కాదని హితవు పలికారు. తానే ముఖ్యమంత్రి అవుతానని కెటిఆర్ అనుకున్నారని.. సిఎం పదవి రాకపోయే సరికి ఇబ్బంది పడుతున్నారని ఒక ప్రశ్నకు సమాధానంగా నారాయణ చెప్పారు.



# అయోధ్యలో దర్శనవేళలు పొడిగించిన ట్రస్టు

**అయోధ్య, జనవరి 28:** అయోధ్యలో బాల రాముడిని దర్శించుకునే వేళలను ముందుకు జరిపించారు. రామమందిర ప్రాణప్రతిష్ఠతర్వాత తండోపతండాలుగా భక్తులు తరలిరావడంతో అయోధ్యకు రద్దీ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. ఈనెల 25నుంచి కూడా రామ మందిరంలో దర్శన వేళలను ఉదయం ఆరు గంటలనుంచే ప్రారంభించాలని నిర్ణయించినట్లు అయోధ్య ట్రస్టువెల్లడించింది. 22వ తేదీతర్వాత నుంచి లక్షలాదిగాభక్తులు తరలి వస్తున్న సంగతి తెలిసిందే. ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఆయోధ్య బందోబస్తుకు నియమితులయ్యారు. బస్తీ, గోండా, అంబేద్కర్‌నగర్, బారాబంకి, సుల్తాన్‌పూర్, అమేథి వంటి ప్రాంతాలకు వెళ్లే రోడ్లను సైతం భక్తుల రద్దీకి అనుగుణంగా బ్లాక్‌చేసారు.

అయోధ్యలో దేవాలయ ట్రస్టీప్రతి నిధులు ఉదయం ఆరునుంచి రాత్రిపదిగంటల వరకూ ప్రార్ధనలు నిర్వహించుకునేందుకు అనుమతించింది. అలాగే 15 నిమిషాలు ఆరతి, భోగ్‌లకు మధ్యాహ్నం 12 గంటల సమయంలో సడలింపులు ఇచ్చింది. అంతకుముందు ఉదయం ఏడునుంచి సాయంత్రం ఆరుగంటలవరకే ఉన్నాయి. తాజాగా ఉదయం ఆరుగంటలనుంచి రాత్రి పదిగంటలవరకూ కూడా దర్శన వేళలను పొడిగించింది. దేశంలోని మారుమూల రాష్ట్రాల నుంచి కూడా అయోధ్య సందర్శనకు వస్తుండటంతో అయోధ్యపరిసరాల్లో భక్తుల తీవ్రత ఎక్కువగా ఉంది.

# సిలిగురిమీదుగా భారత్‌జోడోయాత్ర ప్రారంభం

**కోల్‌కత్తా, జనవరి 28:** అసోం రాష్ట్రపర్యటన సందర్భంగా చెలరేగిన ఉద్రిక్తతలు, కార్యకర్తలపై లాఠీఛార్జి వంటి సంఘటనలతో నిలిచిన రాహుల్ జోడోయాత్ర మళ్లీ పునరుద్ధరించారు. పశ్చిమబెంగాల్‌లోని జల్పాయిగురి నుంచి రాహుల్ తిరిగి జోడో న్యాయ్ యాత్రను పునరు ద్ధరించారు. పశ్చిమబెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అధిర్‌రంజన్‌చౌదరి యాత్రకు స్వాగతం చెప్పారు. అంతకుముందు సిలిగురిలోని బాగ్డోరా ఎయిర్‌పోర్టులో ఆయన రాహుల్ ఇతరప్రతినిధులకు స్వాగతం పలికారు. సిలిగురినుంచి జల్పాయిగురిజిల్లాకు నేరుగా వెళ్లిన రాహుల్ అక్కడినుంచే యాత్రను షురూచేసారు. బస్సుల్లోను, పాదయాత్రరూపంలో బయలుదేరిన యాత్ర రాత్రికి సిలిగురిలో బసచేస్తుంది. సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని దినాజ్‌పూర్ జిల్లాలోని ఇస్లామ్‌పూర్‌కు చేరుతుంది. బీహార్‌లోకి ప్రవేశించేముందు యాత్ర యుపిలోని నియోజకవర్గాలు కూడా కవర్‌చేస్తుంది. తిరిగి ఈనెల 31వ తేదీ మళ్లీ బెంగాల్‌లోకి వస్తుంది. మాల్దామీదుగా ముర్షిదాబాద్‌నుంచి ప్రయాణించిన యాత్ర ఫిబ్రవరి ఒకటవ తేదీ రాష్ట్రంనుంచి పూర్తిగా వెళుతుంది.



ఈసందర్భంగా ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి లేఖరాస్తూ జోడోయాత్రను సజావుగా కొనసాగేందుకు అవసరమైన రక్షణ చర్యలు కలిపంచాలనికోరారు.జోడోన్యాయ్‌యాత్ర 6713 కిలోమీటర్లమేర కొనసాగుతుంది. 67 రోజులపాటు 110 జిల్లాల్లో 15 రాష్ట్రాల్లోప్రయాణించి చివరకు ముంబయిలో మార్చి 20 లేదా 21వ తేదీల్లో ముగుస్తుంది.

# ఒకేసారి మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చిన ఇరాన్

**టెహ్రాన్, జనవరి 28:** ఇరాన్ ఆదివారం ఏకకాలంలో మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ మీడియా పేర్కొంది. దేశీయంగా అభివృద్ధి చేసిన సిమోర్గ్ రాకెట్ వాటిని 450 కిలోమీటర్ల ఎత్తున ఉన్న కక్ష్యలోకి చేర్చింది. రోదసిలోకి పంపిన వాటిలో 35 కిలోల బరువున్న ఉపగ్రహం ఒకటి ఉండగా.. మిగిలిన రెండూ 10 కిలోల లోపు బరువున్న నానో శాటిలైట్లు. వీటితో జియో పొజిషనింగ్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లను పరీక్షించనున్నారు.

వీటిల్లో పెద్ద ఉపగ్రహాన్ని 'మహ్దా'గా.. మిగిలిన వాటిని కహ్యాన్-2, హాతెఫ్-1 అని వ్యవహరిస్తున్నారు. వీటిని ఇరాన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. వివిధ రకాల పేలోడ్‌లను అంతరిక్షంలోకి చేర్చడంలో సిమోర్గ్ రాకెట్ కచ్చితత్వాన్ని ఈ సందర్భంగా పరీక్షించారు. ఈ నెలలోనే ఇరాన్ సొరయా అనే 50 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని 750 కిలోమీటర్ల ఎత్తున్న కక్ష్యలోకి పంపించారు. దీనిని ఆ దేశానికి చెందిన అత్యున్నత సైనిక విభాగమైన ఐఆర్‌జిసి తయారుచేసింది. అమెరికా, ఐరోపా దేశాల్లో ఈ ప్రయోగం ఆందోళనలు పెంచింది. ఇలాంటి సాంకేతికతనే దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణుల్లో కూడా వాడుతుందని అవి ఆరోపించాయి. ఈ నేపథ్యంలో పలు దేశాలు టెహ్రాన్ చర్యను ఖండించాయి.

కానీ, తాము శాంతియుతంగా అభివృద్ధి సాధించడానికే వీటిని వాడతామని ఇరాన్ సమర్థించుకుంది.రాత్రివేళ జరిగిన తాజా ప్రయోగానికి సంబంధించిన దృశ్యాలను ప్రభుత్వ టివి చానెళ్లలో ప్రసారం చేశారు. సెమ్నాన్ ప్రావిన్స్‌లోని ఇమామ్ ఖొమైని స్పేస్ పోర్టులో దీనిని నిర్వహించినట్లు ఓ ఆంగ్ల వార్తాసంస్థ పేర్కొంది. సిమోర్గ్ రాకెట్ ప్రాజెక్టులో గతంలో చేసిన ఐదు ప్రయోగాలు విఫలం అయ్యాయి.

# విమానం ఆలస్యమైందని రెక్కపైకి ఎక్కి ప్రయాణికుడి డాన్సులు

**మెక్సికోసిటీ, జనవరి 28:** విమానం ఎంతకీ బయలుదేరడం లేదని చిరాకుపడిన ఒక ప్రయాణీకుడు ఎమర్జెన్సీడోరు తెరుచుకుని రెక్కపైకి ఎక్కి హల్‌చల్ చేసాడు. మెక్సికో సిటీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఈఘటన జరిగింది. ఏరో మెక్సికోకు చెందిన ఎఎం 672 విమానం గురువారం ఉదయం 8.42 గంటలకు గ్వాటమాలాకు బయలుదేరాల్సి ఉంది. కొన్ని కారణాలవల్ల విమానం నాలుగు గంటలపాటు ఆలశ్యంగా బయలుదేరాల్సి వచ్చింది. ఈలోపు ప్రయాణీకుల్లో ఒకరు తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరకు విమానం ఎమర్జెన్సీ డోర్ తెరుచుకుని రెక్కపైకి ఎక్కేసాడు. ఇదిచూసి కంగు తిన్న సిబ్బంది వెంటనే తేరుకుని ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత స్థానిక పోలీసులకు అప్పగించారు.

మరోవైపు విమానంలోని ఇతరప్రయాణీకులు ఎయిర్‌లైన్స్‌పై మండిపడ్డారు. విమానం రెక్కపైకి ఎక్కిన వ్యక్తికి మద్దతు తెలిపారు. నాలుగు గంటలపాటు విమానంలోనే ఉండిపోవాల్సి వచ్చినా కనీసం మంచినీళ్లుకూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. అయితే ఎయిర్‌లైన్స్ మానరతం ఈఘటనపై ఇంకా స్పందించాల్సి ఉంది.

# తూర్పుతీరంవైపు ఉత్తర కొరియా క్రూయిజ్ క్షిపణులు




## సియోల్‌ను కవ్వించిన కిమ్

**సియోల్, జనవరి 28:** ఉభయ కొరియాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. క్షిపణి ప్రయోగాలతో ఉత్తరకొరియా కవ్వింపు చర్యలను కొనసాగిస్తోంది. ఆదివారం ఉదయం మరోసారి తూర్పుతీరం దిశగా పలు క్రూజ్ క్షిపణులు ప్రయోగించినట్లు దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. ఇవి తమ దేశంలోని ప్రధాన సైనిక స్థావరాల మీదుగా వెళ్లినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. దీనిని యుఎస్ నిఘా విభాగం క్రూడా ధ్రువీకరించింది. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు, ఉత్తర కొరియా కదలికలు గమనించేలా తమ రక్షణ విభాగం అమెరికాతో కలిసి పనిచేస్తోందని సియోల్ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ప్యాంగ్‌యాంగ్ ఎన్ని క్షిపణులను ప్రయోగించిందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు.

వారం రోజుల వ్యవధిలో ఇది రెండో కవ్వింపు చర్య. గతవారం కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం 'పుల్వాసల్-3-31' అనే వ్యూహాత్మక క్రూజ్ క్షిపణిని పరీక్షించింది. దానికి అణ్వాయుధ సామర్థ్యం ఉందని ప్రకటించింది. తమ సరిహద్దుల్లో అమెరికా, దక్షిణ కొరియా గత వారం ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించడాన్ని ప్యాంగాంగ్ ఖండించింది. వాటికి ప్రతిచర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు ఆదివారం ఉదయం ఆ దేశ మీడియా సంస్థ కెసిఎన్ఎ తెలిపింది.

ఈ ప్రకటన వెలువడిన కొద్ది నిమిషాల్లోకే క్షిపణి ప్రయోగాలు జరిగినట్లు వెల్లడించింది. కొంతకాలంగా అమెరికా సహా దాని మిత్ర దేశాలతో ఉత్తరకొరియా ఘర్షణలకు దిగుతోంది. భవిష్యత్తులో ప్యాంగ్‌యాంగ్ మరిన్ని కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు పొరుగు దేశాలతో కిమ్ యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు ఎలాంటి సంకేతాలు లేవని అమెరికా, దక్షిణ కొరియా చెబుతున్నాయి. రష్యా సహకారంతోనే ఉత్తర కొరియా క్షిపణి సామర్థ్యాన్ని పెంచుకుంటోందని ఆరోపించాయి.

# నితీశ్ ప్రభుత్వ జీవితకాలం తక్కువే

## ప్రశాంత్ కిశోర్



**పాట్నా, జనవరి 28:** బీహార్‌లో ఇండియాకు గుడ్‌బై చెప్పి ఎన్డీయే గూటికిచేరి తొమ్మిదోసారి సీఎంగాప్రమాణంచేసిన నితీష్‌కుమార్‌ప్రభుత్వం ఎంతోకాలం నిలవదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ పేర్కొన్నారు. జెడియు బిజెపి కూటమి ఎక్కువకాలం నిలవదంటూ జోస్యం చెప్పారు. ఈ ప్రభుత్వం జీవితకాలం కొన్ని నెలలు మాత్రమేనన్నారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలవరకూ కొనసాగే అవకాశాలు తక్కువేనని అన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరిగిన ఆరునెలల్లో ఈ మార్పు వస్తుందని, ఈ విషయం లిఖిత పూర్వకంగా నిరూపిస్తానని అన్నారు. 2022లో ఎన్డీయే కూటమినుంచి తొలిగిన నితీశ్‌కుమార్ ఆర్జేడీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారని ఇలాగే కొనసాగితే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం ఐదు సీట్లుకూడా రావని గతంలో తనతో చెప్పారని ప్రశాంత్‌కిశోర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో నితీష్ ఏ పార్టీతోకలిసి పోటీచేసినా 20 సీట్లకంటే ఎక్కువ రాబట్టుకోలేరన్నారు. అంతకంటే ఎక్కువ సీట్లు వస్తే తాను రాజకీయాలనుంచి వైదొలుగుతానని చెప్పారు.

# దేశంలో కరోనా తాజాకేసులు-182

## ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 182 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,25,076కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,90,106 మంది కోలుకోగా 1525మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,445కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.

## జనవరి 30న పంచాయితీ సర్పంచ్‌ల నిరసన దీక్షలు



నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30వ తారీకున ఉమ్మడి విశాఖజిల్లా విశాఖపట్నంలో జీ.వీ.ఎం.సీ. ఆఫీస్ ఎదురుగా గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సర్పంచుల నిరసన దీక్ష చేపట్టనున్నట్లు పంచాయితీ రాజ్ ఛాంబరు ఉపాధ్యక్షులు యేజర్ల వినోద్ రాజు తెలిపారు. ఆదివారం పెదగుమ్ములూరులోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా 73, 74 రాజ్యాంగ సవరణ లోని ఆర్టికల్ 243జి11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలలోని నిధులు, విధులు, అధికారాలను స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులైన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్‌లకు బదలాయించి గ్రామపంచాయితీ, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులను బలోపేతం చేయాలన్నారు. అదేవిధంగా సర్పంచుల16 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మహాత్మా గాంధీ వర్ధంతి రోజైన జనవరి 30న ఉమ్మడి విశాఖ జిల్లా విశాఖపట్నంలో జీ.వీ.ఎం.సీ.ఆఫీస్ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద రాజకీయాలకతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు నిరాహార దీక్ష చేపట్టి ఈ సమస్యలు మావి కావు మమ్మల్ని నమ్మి మాకు ఓటేసిన మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజలవి అని రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసి నిధులు విధులు అధికారాల సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి

### బీజేపీ గిరిజన మోర్చా మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కురుస పార్వతమ్మ



ముంచంగిపుట్టు, జనవరి 28, ప్రభాతవార్త

గిరిజన ప్రజలందరూ గిరిజన సంస్కృతి, ఆచార వ్యవహారాలను, పండగలను కట్టు బొట్లను కాపాడు కోవాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కురుస పార్వతమ్మ అన్నారు, ఆదివారం ముంచంగిపుట్టు మండలంలో వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం, ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన తల్లులు పిల్లలకు చిన్నవయసు నుంచే గిరిజన పండుగలు, ఆచార వ్యవహారాలను నేర్పించాలనీ పిలుపునిచ్చారు. మరిచిపోతున్న గిరిజన సంప్రదాయాలను మళ్ళీ ఒకసారి ప్రజలకు గుర్తు చేసేందుకు వనవాసి కళ్యాణ్ ఆశ్రమం, విజయనగరం గిరిజన విశ్వ విద్యాలయం సంయుక్తంగా తూర్పు కనుమల గిరిజన సంస్కృతి పరిరక్షణ యాత్ర నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు, వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ప్రతి నిధులు విద్యాధర్ మహంతి, పాంగి రామయ్య, శ్రీనివాస్, నాగేశ్వరావు, బీజేపీ యువ నాయకులు లకే భాస్కర్ రావు, పాంగి మత్స్య కొండబాబు, మినుముల గోపాల పాత్రుడు, రాఘవేంద్రరావు, శరబ వేమన పలు పంచాయితీలో గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## 31న ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రీజినల్ జాబ్ మేళా



మాధవధార, జనవరి 28, ప్రభాతవార్త

ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 31న ఉత్తరాంధ్రలో విజయనగరంలో ఉన్న సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో రీజినల్ జాబ్‌మేళా నిర్వహిం చునట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారా యణ, ప్రొఫెసర్ వైస్ ఛాన్సెలర్ పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి, సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు తెలిపారు. 87 బహుళజాతి కంపెనీ లతో రీజినల్ జాబ్‌మేళా కరపత్రాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ రీజినల్ జాబ్ మేళాలో ఐటీ సెక్టార్, ఫార్మా, మేనుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, బ్యాంకింగ్, ఫైనాన్స్, టూరిజం, హాస్పిటాలిటీ, రిటైల్, మార్కెటింగ్, లాజిస్టిక్స్, రిటైల్ జ్యువలరీల నుండి సుమారుగా 5892 ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ఉత్తరాంధ్రలో ఉన్న ఆరు జిల్లాలో ఉన్న యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ రీజినల్ జాబ్ మేళాకు పదవతరగతి నుండి పీజీ వరుకు చదువుకొని ఉన్న నిరుద్యోగ యువతీయువకులు హాజరు కావాలని, స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా ఉందని తెలియజేసారు. ఎంపికైన అభ్యర్థులకు విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉద్యోగం ఉంటుందని, అభ్యర్థుల స్కిల్ బట్టి రూ.15వేల నుండి రూ.60వేల వరుకు వేతనాలు ఉంటాయని, బుధవారం ఉదయం 9గం.కు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు తెలిపారు. రీజినల్ స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి రోహిణి, విజయనగరం జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి గోవిందరావు, విశాఖపట్నం జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి సాయి కృష్ణ చైతన్య, ప్లేస్‌మెంట్ అధికారులు రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


## గిరి గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కోడా సింహాద్రి ప్రచారం



అరకులోయ, జనవరి 28, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం పరిధిలోని గిరిజన గ్రామాల్లో ఆదివారం వైసిపి అరకులోయ నియోజక వర్గం నేత కోడా సింహాద్రి విస్తృత పర్యటన జరిపి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. దీనిలో భాగంగా మండలంలోని లోతేరు పంచాయితీ పెదవలస, ఇరగాయి పంచాయితీ పరిధిలోని ఇరా గాయి, బొండుగూడ గ్రామాలను ఆయన సందర్శిం చి అక్కడి ప్రజలతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో వృద్ధాప్య పింఛన్లు 3 వేలు, మహిళలకు చేయూత, జీరో వడ్డీకి రుణాలు, అమ్మ ఒడి, వైఎస్ఆర్ భీమ, ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి, నాడు నేడు పనుల ద్వారా కార్పొరేట్ తరహా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్పుట, వైఎస్సార్ రైతు భరోసా, తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. 2024లో జగనన్నను తిరిగి ముఖ్యమంత్రి చేయవలసిన బాధ్యత మన అందరి మీద ఉందని ఆయన ప్రజలను కోరారు. జగనన్నను ముఖ్యమంత్రి చేసే వరకు మనమందరం సైనికులు లాగా పనిచేయాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరు జగనన్న వెనకాల నిలబడాలని, గ్రామాల్లో ఉన్న ఓట్లన్నీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వేసేలా యువకులు బాధ్యత తీసుకోవాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అరకులోయ నియోజకవర్గంలో అత్యధిక ఓట్లతో గెలిపించాలని నియోజకవర్గస్థాయిలో ప్రతి గ్రామంలో 2024 ఎలక్షన్ అయ్యేదాకా పర్యటించనున్నట్లు ప్రజలకు సిద్ధం చేసున్నామని ఈ సందర్భంగా సింహాద్రి తెలిపారు. దీనిలో భాగంగానే గిరిజన గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. మాజీ సర్పంచ్ జన్ని రఘునాథ్, వార్డ్ మెంబర్ కొర్ర వెంకటరావు, ఇరగాయి, కొండబాబు, యూత్ కమిటీ నాయకులు రాంబాబు నాయుడు, పాంగి శ్యామ్ గణేష్, వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ నాయకులు రవికాంత్ నాయుడు, పెదవలస గ్రామపెద్దలు పి బిస్వాద్ జన్నివెంకటరావు, పాంగిదొంబు, ఇరగాయి గ్రామ పెద్దలు కొండబాబు, గ్రామవాయిదు, సూకూరు అప్పల నాయుడు, ఇరగాయిమోహన్ ఇరగాయిరమేష్, సూకూరుపోతురాజు, లైకొన్ పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగిఉండాలి : మల్కాపురం సీఐ సన్యాసి నాయుడు



గాజువాక, జనవరి 28,ప్రభాతవార్త

రౌడీ షీటర్లు హద్దు మీరితే కఠిన చర్యలు తీసుకుంటామని మల్కాపురం శాంతిభద్రతల సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు హెచ్చరించారు. హార్బర్ సబ్ డివిజన్ మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సి లింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్‌లో రౌడీ షీటర్లు సత్ప్రవర్తన తో మెలగాలన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని అన్నారు. పోలీస్ కమిషనర్ రవి శంకర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సీఐ సన్యాసినాయుడు తెలిపారు.


## మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



గాజువాక జనవరి 28,ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 62వార్డులో వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు, అల్లూరి సీతారామరాజు కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని రానున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం బాండ్లు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన 62వ అధ్యక్షులు ఇంద్రజిత్, యూనిట్ ఇన్చార్జులు డొప్ప సన్యాసిరావు, కోరుబిల్లి రాము, అన్నెపు చంద్రశేఖరరావు, గ్రామ నాయకులు పార్టీ నాయకులు గంగాధర్, రుంజాల దిలీప్, పిలక వాసు, సిపిసింగ్, పిల్లి రమణమ్మ, ఎం.శ్రీను, సింగంపల్లి శ్రీను, లక్ష్మీ, వెంకటలక్ష్మి, నర్సింగరావు, అప్పారావు, కనకరాజు, సూర్యనారాయణ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సర్క్యులర్ ప్రకారం వేతనాలు చెల్లించాలి



నర్సీపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

ఏపి పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్టుమెంట్ ఏపిఎస్ ఆర్టీసి నర్సీపట్నం డిపోలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సర్కులర్ ప్రకారం వేతనాలు పెంచాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం డిపో సూపరిండెంటెంట్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏపిఎస్ ఆర్టీసి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ గౌరవ అధ్యక్షులు అడిగర్ల రాజు మాట్లాడుతూ. నర్సీపట్నం డిపో సుమారు 70 మంది అన్ని విభాగాలలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారన్నారు. వీరికి కాంట్రాక్టర్లు సర్కులర్ ప్రకారం వేతనాలు చెల్లించడం లేదన్నారు. అన్ని విభాగాల ఉద్యోగుల వేతనాలలో తమ తమ స్థాయిలో కోత విధిస్తున్నారన్నారు. అలాగే లేబర్ హాలిడేస్ అమలు కావడం లేదన్నారు. చేయాల్సిన పని గంటల కంటే అదనంగా పని చేస్తున్నారని చెప్పారు. కావున ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి : తెదేపా రెబల్ అభ్యర్థి అబ్రహం



హుకుంపేట, జనవరి 28, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గంలో గెలుపై లక్ష్యంగా నాయకులు పని చేయాలని మాజీ ఎస్టి ఎస్సి కమిషన్ సభ్యుడు, తెదేపా రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహం పేర్కొన్నారు. మండలంలో కొంతిలి కోలాని వద్ద నాయకులతో సమావేశమయ్యారు. ఈసదర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల కోరిక మేరకు తెదేపా రెబల్ అభ్యర్థిగా రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తు న్నానని దీనిని గుర్తించి గెలిపించాలని ఆయన కోరారు. గతంలో నియోజకవర్గంలో దివంగత నేత సివేరి సోమ వెంట ఉన్న నాయకులు నేడు పార్టీ నిర్ణయంతో పని లేకుండా స్వాతంత్ర అభ్యర్థిగా నిలవాలని అత్యధిక మేజార్టీతో గెలిపిస్తామని హామీ ఇవ్వ టంతోనే పోటీకి వస్తు న్నానని పేర్కొన్నారు. అరకు నియో జకవర్గంలో తండ్రి సోమ చేసిన అభివృద్ధి నేడు చేసేందుకు వస్తున్నానని ప్రజల ఆశీర్వాదాలు కావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తీగలవలస మాజీ సర్పంచ్ పల్టాసింగి కామేశ్వరరావు, వార్డు మెంబర్ వెంకట్, టిడిపి సీనియర్ కార్యకర్త అన్నపూర్ణ, మండల టిడిపి నాయకులు స్వామి, త్రినాథ్, నవీన్, సుందర్రావు, సురేష్, కృష్ణ, భీమరాజు, పలువురు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం



నర్సీపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో ఆదివారం చిల్డ్రన్స్ క్లబ్‌లో భాగంగా చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయధికారిణి పి.దమయంతి ఒక్కొక్కరి చేత చక్కని నీతి కథలు చదివించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి.ప్రభాకర్ పిల్లలకు లాలాలజపతి రాయ్ జయంతిని పురస్కరించుకొని అతని విశిష్టతను, స్వాతంత్ర ఉద్యమంలో చేసిన పోరాటాలను వివరించారు. అనంతరం బాల్స్ రిక్రియేషన్ గేమ్ ఆడించారు.

## మద్యం దుకాణం విషయమై హైకోర్టుకు వెళ్లిన కౌన్సిలర్



నర్సీపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 24వ వార్డులోని మద్యం దుకాణం తొలగింపు విషయమై హైకోర్టును ఆశ్రయించినట్లు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పాఠశాలకు, హాస్టల్‌కు సమీపంలో షాపు ఉందని కోర్టుకు తెలిపామని, దీనిపై హైకోర్టు దుకాణం బిల్డింగ్ ఓనర్‌తో సహా ఆరుగురు అధికారులకు నోటీసులు జారీ చేసిందన్నారు. దీంతో అధికారులు అయ్యన్నపాలెం మహిళలతో వైన్ షాప్ వద్దని సంతకాల సేకరణ చేపట్టారని, అసలు అక్కడ లేని షాప్ కోసం సంతకాలు సేకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ ప్రక్రియ అంతా ఎమ్మెల్యే ఒత్తిడితోనే జరుగుతుందని ఆరోపించారు.

## రాష్ట్రం బాగు కోసం జగన్‌ను ఓడించాలి : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

రాష్ట్ర భవిష్యత్ కోసం జగన్‌ను ఓడించాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆదివారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్నారు. దీని కోసం అధికారులు ఇప్పటికే ఓటరు లిస్ట్ సిద్ధం చేశారన్నారు. ప్రతీ ఒక్కరు ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ఎట్టి పరిస్థితుల్లో గెలవడానికి వీల్లేదన్నారు. వలంటీర్, అధికారులతో కలిసి దొంగ ఓట్లు చేర్పించడం, ఓట్లను తొలగించడం చేస్తూ గెలవాలని చూస్తున్నా =రన్నారు. దీన్ని తిప్పి కొట్టాలన్నారు. టీడీపీ కార్యకర్తలందరూ తమ ఓట్లపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ఉత్తమ అధికారికి సన్మానం



నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్.రాయవరం మండలం ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న ఏ.ఎన్.ఎస్.ఎన్.మూర్తికి జిల్లా ఉత్తమ విద్యాశాఖధికారిగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా ఎస్.రాయవరం మండల యుటిఎఫ్ యూనియన్ సభ్యులు సన్మానించారు. సీనియర్ ఉపాధ్యాయులు సి. హెచ్.రమేష్‌బాబు మాట్లాడుతూ ఉత్తమ విద్యాశాఖధికారిగా అవార్డు అందుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, ఉపాధ్యాయులు అందరూ ఎంఈవో మూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు యరమాటి కొండయ్య, ప్రధాన కార్యదర్శి కె.లోవరాజు, జిల్లా కార్యదర్శి శేషు కుమార్, ఉపాధ్యక్షులు కె.వి. నాగరాజు, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కల్చరల్ అసోసియేషన్ చైర్మన్ వంగపండు ఉషాను కలిసిన ఎల్లేటి



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

రాష్ట్ర కల్చరల్ అసోసియేషన్ చైర్మన్ వంగపండు ఉషాను అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం మాజీ సర్పంచ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లేటి సత్యనారాయణ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో భీముల్లో జరిగిన సిద్ధం సభలో కలిశారు. ఈ సందర్భంగా సభలో ఆలపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాల గీతాలను ఎంతో ఆకట్టుకున్నాయని సత్యనారాయణ తెలిపారు.

## 500 కేజీల గంజాయితో పట్టుబడ్డ అంబులెన్స్.. బెడిసికొట్టిన స్మగ్లర్ల వ్యూహం



మోతుగూడెం, జనవరి 28, ప్రభాతవార్త

ఎత్తులకు పైఎత్తులు వేస్తూ గంజాయి అక్రమ రవాణా చేయుటలో స్మగ్లర్లు రాటు తేలిపోయారో ఏమో! వారివ్యూహాలకు మాత్రం మోతుగూడెం పోలీసులు చెక్ పెడుతూనే వున్నారు.కొందరు పెట్రోలు ట్యాంక్ ఇంకొందరు వాటర్ ట్యాంక్లు పూలమొక్కలు కొబ్బరికాయల లోడ్లు చివరకు భక్తి ముసుగులో మందిరాలతో వున్న వాహనాలలో గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డ వాహనాలు ఎన్నో కెసులు నమోదైవున్నయి. రాజమార్గంలొ గంజాయి అక్రమ రవాణా చేయాలంటే అంబులెన్స్ అయితేనే సులువైన మార్గం అనుకున్నరో ఏమో 500 కెజిల గంజాయితో మోతుగూడెం సమీప అటవి ప్రాంతంలొ లోడుచెసి పట్టుకెలుతుండగా వాహనాల తనికి సందర్బంలొ పోలీసుల వలలో చిక్కింది. చింతూరు అడిషినల్ ఎస్.పి రాహూల్ మీనా ఆదేశాల సమాచరం మేరకు సిఐ గజేంద్రకుమార్ సూచనలతో మోతుగూడెం ఎస్సై గోపాలరావు రానున్న ఎలక్షన్ల భద్రతా నేపద్య విధినిర్వహణలో భాగంగా చెక్ పోస్ట్ వద్ద హవానాల తనికి చేపట్టారు. ఆదివారం సాయంత్రం గంజాయి అక్రమ రవాణాతొ వున్న అంబులెన్స్‌లో ఒడిస్సా రాష్ట్రం గుర్రాలూరు గ్రామానికి చెందిన బారిరామారావు పట్టుబడ్డాడు. రాజస్దాన్‌కి చెందిన ఒకరు ఒడిస్సా రాష్ట్రంకు చెందిన మరొకరు పరారయ్యారని మోతుగూడెం నుండి రాజస్థాన్‌లో ఉన్న జోథ్‌పుర్‌కి తరలిస్తున్నట్లు విచారణలో తెలిశాయని త్వరలోనే నిందుతులను పట్టుకుంటామని ఎస్సై తెలిపారు. గంజాయి విలువ సుమారు 25 లక్షలు వుంటుదన్నారు. ముద్దాయిని కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర రాజేశ్వరరావు రమేష్ శ్రీను రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో జగన్‌ను మళ్ళీ సిఎంని చెయ్యాలి



గాజువాక, జనవరి 28, ప్రభాతవార్త

బీసీ రోడ్డు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద గాజువాక నియోజవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ భీమిలిలో జరిగిన ఎన్నికల శంఖారావం సమావేశానికి నియోజకవర్గం నుంచి వార్డు కార్పొరేటర్లు, వార్డు ఇన్చార్జిలు, వేలాది మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, అందరూ కలిసి పాల్గొని విజయవంతం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 2024లో జరగబోయే ఎన్నికల్లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా కష్టపడి పనిచేయాలని అన్నారు. తేదీ 31 బుధవారం బీసీ రోడ్డు నుంచి గంగవరం పోర్టు వరకు, రత్నవారి వంటిల్లు జంక్షన్ నుండి వై.జంక్షన్ వరకు నాలుగు కోట్ల రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి నగర మేయర్, జివి ఎంసీ కమిషనర్ పాల్గొంటారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వైకాపా నాయకులు మారేడుపూడి పరదేశి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



మాధవధార, జనవరి 28, ప్రభాతవార్త

మర్రిపాలెం పరిధిలోని ఎస్.ఈ రైల్వే ఎయిడెడ్ ఉన్నత పాఠశాల 1998-99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం మర్రిపాలెం రైల్వే క్వార్టర్స్ వద్ద నున్న ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1998-99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ వారంతా వారి హోదాలను మరిచి ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబ పరిస్థితులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమర వేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. చాలా సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం పూర్వపు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## నేటి నుండి త్యాగరాజుస్వామి ఉత్సవాలు

### 6 రోజుల ఉత్సవాలు కళాభారతిలో ప్రారంభం



విశాఖసిటీ, జనవరి 28 ప్రభాతవార్త

త్యాగరాజు స్వామి వారి 177వ వర్ధంతి సందర్భంగా 6 రోజుల పాటు ఉత్సవాలు కళాభారతిలో సోమవారం నుండి ప్రారంభంకానున్నాయి. సాయంత్రం 6.15 గంటలకు కళానిధి డాక్టర్ నైవేలి సంతాన గోపాలన ముఖ్య అతిధిచేతుల మీదుగా ముట్నూరి జలజాక్షికి సంగీత కళాభారతి బిరుదుతో సత్కారం చేయనున్నారు. 7.15 గంటలకు శ్రీరామ నామ దివ్యోత్సవం బృందగానం లలిత చంద్రశేఖర్ నిర్వహణలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానిలే అని త్యాగరాజు ఆరాధన ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## ఎందరో వికీ మీడియన్లు పుస్తకావిష్కరణ



జగదాంబ, జనవరి 28, ప్రభాతవార్త

తెలుగులో అతిపెద్ద అంతర్జాల విజ్ఞాన సర్వస్వమైన తెలుగు వికీపీడియా ప్రారంభమై 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డాల్ఫిన్ హోటల్లో గతరెండురోజులుగా జరుగుతున్న వికీపీగియా 20 వ వార్షికొఓత్సవ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది.ఈ సందర్భంగా తెలుగు వికీపిడియాలో విశేష కృషిచేసిన పలువురు వికీమీడియన్ల గురించి రూపొందించిన 'ఎందరో వికీమీడియన్లు' అనేపుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ పుస్తకాన్ని తెలుగువికీపిగియ సభ్యులు తుమ్మల శిరీష్‌కమార్, రాజశేఖర్, యర్రారామారావు, సుశీల, భవ్య ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో 50 మంది వికపీడియన్లు పాల్గొన్నారు.వాడుకరి అనేమారుపేరుతో పలువురు వికీపీడియారచయితలు ఈ పుస్తకంలోని వాయసాలను రూపొందించారు.

## గాత్ర విద్వాంసురాలు జలజాక్షకి సంగీత కళాభారతి బిరుదు

### త్యాగరాజ స్వామి ఉత్సవాల్లో ప్రదానం నేడు -విఎండిఎ, ట్రస్ట్ సంయుక్త నిర్వహణ

జగదాంబ, జనవరి 28, ప్రభాతవార్త

త్యాగరాజస్వామి వారి సంగీత కృతులను పాడుకుంటూ ఎంతోమంది సంగీత కళాకారులు జీవనం కొనసాగిస్తున్నారు. ఇది త్యాగరాజస్వామి భిక్ష అని కూడా భావిస్తు ఉంటారు. త్యాగరాజస్వామి సాక్షాత్తు శ్రీరామచంద్రుని దర్శించుకుని ఆయనలోనే ఐక్యం అయ్యారు. అలాంటి మహనీయుని 176 వర్ధంతి ప్రపంచ వ్యాప్తంగాజరుపుకుంటారు. ఈ నేపథ్యంలో విశాఖలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలట్రస్ట్ అధ్యక్షుడు మంతెన సత్యనారాయణరాజు, ధానకార్యదర్శి డాక్టర్ గుమ్ములూరి రాంబాబు ర్యఘ్షణలో నిర్వాహక కమిటీ ఆధ్ర లో మద్దిలపాలెం దరిపిఠాపురంకాలనీలో గల కళాభారతి వేదకగా ఈ ఉత్సవాలకు రంగం సిద్దంచేసారు. రెండవ తిరువాయురుగా పేరుగాంచిన విశఖలోత్యారాజు ఆరాధన ట్రస్టు గత 28 సంవత్సరాలుగా ఘనంగా త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను జరుపుకుంటోంది.ఈ ఏడాది 29 నుండి ఫిబ్రవరి3వ తేఈ వరకు 6 రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయన్నారు. త్యారాజ ఆరాధన ట్రస్టు చేస్తున్న ఉత్సవాలకు విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి (విఎండిఎ) కో స్పాన్సర్‌గా సంపూర్ణ సహకారం అందిస్తుంది. ఈనెల 29న సోమవారం జరగనున్న ప్రారంభ సభకు ముఖ్య అతిధిగా ప్రఖ్యాత విద్వాంసులు, సంగీతకళానిధ డాక్టర్ నైవేలీ సంతానగోపాలన్ విచ్చేస్తున్నారని తెలిపారు.అదేరోజు ప్రముఖ స్థానిక గాత్ర విద్వాంసురాలు ముట్నూరి జలజాక్షికి సంగీత కళాభారతి బిరుదు అందచేస్తారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి ఐవిఎల్ శాస్త్రి, పొఫెసర్ కె.సరస్వతి విద్యార్థి ఏర్పాటు చేసిన ఎండోమెంట్ ఫండ్‌పై వచ్చిన వడ్డీ 10 వేల నగదు, ప్రాఖ్యపన పత్రం, నూతన వస్రాతలతో జలజాక్షిని సత్కరించనునానమన్నారు. ప్రముఖ గాత్ర విద్వాంసురాలు లలిత చంద్రశేఖర్ సారథ్యంలోసుమారు 90 మందికళాకాఉలతోశ్రీరామ నామ దివ్వోవం పేరిట అన్ని త్యాగరాజ స్వామి కీర్తనలు బృందగానం ఉంటుందని తెలిపారు.

## 30న ఉపాలి సత్యనారాయణ గోయంకా శతజయంతోత్సవం

జగదాంబ, జనవరి 28, ప్రభాతవార్త

భారత దేశంలో మచ్చుకైనా లేకుండా పోయిన విపశ్యనా ధ్యాన విద్యను మాతృభూమికి తీసుకువచ్చి, నవాళి దు:ఖ నిర్మూలన కోసం విపశ్యనను ప్రపంచం నలుమూలలకు వ్యాప్తి చేసిన సుప్రిద్ధ అంతర్జాతీయ విపస్సనా ధ్యాన విద్య గురుజీ, గ్లోబల్ విపాసనా పగోడా (ముంబై) నిర్మాత, పద్మభూషణ్, కళ్యాణమిత్ర 'సత్యనారాయణ గోయంకాజీ' వంద సంవత్సరాల పుట్టినరోజు వేడుకలు ఈనెల 30వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు మల్కాపురం ఉపాలి బుద్ధ విహార్, విశాఖపట్నం, ఎపిలో సాయంత్రం 5.30 గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్టు గోయంక లైఫ్ మెంబర్ బోరవేణుగోపాల్‌గౌతమ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెయ్యిల సిద్ధార్థ తెలిపారు. బవతు సబ్బ మంగళం వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైఫ్ మెంబర్ కర్రి సత్యనారాయణ, అధగేక్షుఉ దున్నభీమారావు, ధమ్మప్రచారక్ మట్టకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా భావన నియామకం

### జెసి కార్తీక్ విజయనగరం జిల్లా జెసిగా బదిలీ



పాడేరు,జనవరి28,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ విధులు నిర్వహిస్తున్న కొల్లాభత్తుల కార్తీక్ ను విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బావన 2019 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఈమె ప్రస్తుతం గ్రామ సచివాలయాలు,వార్డు సచివాలయాలు అదనపు డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అల్లూరి జిల్లా జెసిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కార్తీక్ 2020 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి ఈయన డిసెంబర్ 19వ తేదీన అల్లూరి జిల్లాకలెక్టర్‌గా బాధ్యతలు సీ ్వకరించారు.అతితక్కువ కాలంలో జెసి కార్తీక్ ప్రభుత్వం వేరే జిల్లాకు బదిలీ చేసింది.

## సార్వత్రిక ఎన్నికలపై గిరిజన గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు



పాడేరు,జనవరి28,ప్రభాతవార్త

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో గిరిజన గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. ఇందులో భాగంగా జి.మాడుగుల పోలీస్ సర్కిల్ పెదబయిలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వనబంగి,కిముడుపల్లి,పెదకోడాపల్లి తదితర మారుమూల ఉన్న గిరిజన గ్రామాల్లో జి.మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.రమేష్‌కుమార్ ఎస్ఐ మనోజ్‌కుమార్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల్లో సిఐ రమేష్‌కుమార్,ఎస్ఐ మనోజ్ కుమార్ ఎన్నికలపై అవగాహన కల్పిస్తూ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గిరిజనులు సహకరించాలని ఎన్నికల ప్రాధాన్యతపై వారిలో చైతన్యం తీసుకువచ్చారు.అలాగే గిరిజనులు గంజాయి సాగు చేపట్టకూడదని రవాణా ప్రోత్సయించకూడదని ఇది చట్టరిత్యా నేరమన్నారు. అలాగే నాటు సారా తయారీ,విక్రయాలు చట్టరిత్యానేరమాన్నరు. గంజాయి సాగు,నాటు సారా తయారీకి గిరిజనులు దూరంగా ఉండాలని జరగనున్న ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని సిఐ రమేష్‌కుమార్,ఎస్ఐ మనోజ్‌కుమార్ కోరారు.

# బీసీ కాలనీలో అంబేద్కర్ నూతన విగ్రహానికి ఆర్థిక సహాయం

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త



92వ వార్డులో ఎస్సీ బీసీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నూతన విగ్రహానికి రూ. 60,000 రూపాయలు ఆర్థిక సాయం వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్. గతంలో బీసీ ఎస్సీ కాలనీలో డాక్టర బిఆర్ అంబేద్కర్ విగ్రహం స్థానంలో నూతన విగ్రహం ఏర్పాటు చేయడానికి ఆడారి ఆనంద్‌కుమార్ పూనుకున్నారు. ఈమేరకు అంబేద్కర్ యువజన సేవా సంఘం స్థానిక నాయకులు విన్నపం మేరకు తన సొంత నిధులు 60వేల రూపాయలు వెచ్చించి నూతన విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అడిగిన వెంటనే సహృదయంతో స్పందించే వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ అని జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, గునిశెట్టి శ్రీనివాసరావు, గొర్లి అప్పలస్వామి నాయుడు ఆదివారం ఉదయం పరిశీలించారు. ఈకార్యక్రమంలో కంపర కోటేశ్వరరావు నీలాపు శ్రీనివాస్‌రెడ్డి కంపర సత్తిబాబు, మల్లేటి భీమయ్య, ఎద్దు దేశుళ్ళు ఎద్దు సన్యాసిరావు, ఎన్ అరుణ్‌కుమార్, సీరపు శంకరరావు, బల్ల రమణ, సీరపురెడ్డి కంపర రామకృష్ణ, సాలాపు రమణ, ఊతపల్లి గోవింద్, నీలాపు మహాలక్ష్మీ మహాలక్ష్మీ నాయుడు, సింహాచలం, కపంర కనకరాజు, బాలు జలగం నాగలక్ష్మి, బోనెల నాగరత్నం, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరిలోవలో ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ఆరిలోవ, జనవరి 28, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు పరిధిలోగల జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో ఆదివారం ఎన్టీఆర్ సేవా సమతి ట్రస్ట్ మరియు ఎంవివిఎస్ మూర్తి ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్ప ందన లభించింది. ఈ శిబిరానికి ముఖ్యఅతిథులుగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, గీతం అధినేత శ్రీభరత్ హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో అనుభవిజు ్ఞలైన గీతం వైద్యనిపుణులతో అన్ని రకాల దంత పరీక్షలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, ఈసీజీ, రక్తపోటు, మధుమేహం తదితర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి రోగికి తగ్గట్టుగా ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏడువాక సన్యాసిరావు, బుడుమూరి గోవింద్, పాత్రికొండ ధర్మరావు, తురకపూడి బాలస్వామి, మజ్జి రమణి, యల్లమల్లి సురేష్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు అండగా వైశాఖి దివ్యాంగ విద్యార్థి సేవా ట్రస్ట్

ఆరిలోవ, జనవరి 28, ప్రభాతవార్త



గత 15 ఏళ్ళుగా మానసిక దివ్యాంగ విద్యార్థులకు అండగా వైశాఖి దివ్యాంగ విద్యార్థి సేవా చారిటబుల్ ట్రస్ట్ వారు ఉంటూ నభూతో నభవిష్యత్ అనే విధంగా సేవలందిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం సిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో 15 వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ ఎడ్వయిజర్ టెలికం పి. నాగరాజు, చీఫ్ మేనేజర్ యూనియన్ బ్యాంక్ భాస్కర్ పట్నాయక్, ఎడి ఫిజికలీ చాలెంజర్ వెల్ఫేర్ జె. మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ దివ్యాంగలకు ఇబ్బందుల అధికంగా ఉంటాయని, ముఖ్యంగా దివ్యాంగల విద్యార్థులకు సహాకారం అందించాలనే ఆలోచనతో 2004లో ట్రస్ట్ స్థాపించడం జరిగిందన్నారు. దివ్యాంగలకు విద్యలో ఇబ్బందులు పడకూడదని, అదే విధంగా వారి ఆరోగ్యం బాగుండాని పౌష్టిక ఆహారం అందించాలనేదే మా ట్రస్ట్ ముఖ్య లక్ష్యమన్నారు. ఈ వార్షికోత్సవానికి ఉత్తరాంధ్ర నుంచి 15 పాఠశాలలకు చెందిన 400 మంది దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం 225 మంది దివ్యాంగ విద్యార్థులకు బ్రైయిలీ రిస్ట్ వాచీలు అందజేశారు. టస్ట్ చైర్మన్ ఎం.శ్రీమన్నారాయణ, కార్యదర్శి కె. సోమేశ్వరరావు, కోశాధికారి కె. లక్ష్మీనారాయణ, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కార్మిక నేతకు ఘన స్వాగతం

## ఆల్ ఇండియా డిఫెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్ కె పతక్

విశాఖపట్నం. జనవరి 28, ప్రభాతవార్త




ఆల్ ఇండియా ఢిఫెన్స్ ఎంప్లాయిస్ ఫేడరేషన్ (ఎఐడిఈఫ్) అధ్యక్షుడు ఎస్ కె పతక్ ప్రధాన కార్యదర్శి సి కుమార్ ఆదివారం విశాఖపట్నం, నేవల్ డాక్ యార్డ్ సందర్శన కొరకు వచ్చిన ఆయనను ఈఎన్‌సి ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు సబ్బం కిరణ్‌కుమార్, వడత అప్పలరాజు, విమానాశ్రయంలో కలిసి స్వాగతం పలికారు అనంతరం కార్మికులను పరిచయం చేశారు. ఈసందర్భంగా జాతీయ అధ్యక్షులు ఎస్ఎన్ పతక్ మాట్లాడుతూ ఫెడరేషన్ వెరిఫికేషన్ ఎన్నికలు 30న జరుగుతున్న కారణంగ ఈస్టర్న్ నేవల్ కమాండ్ పరిధిలో ఉన్న కార్మికులు ఏఐడిఈఎఫ్ కి ఓటు వేసి రక్షణ కార్మికుల సమస్యల పరిష్కారానికి మరింతగా మీ ఓటు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. రక్షణ రంగంలో కార్మిక హక్కుల కోసం ఆల్ ఇండియా డిఫెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఒకటే కార్మికుల హక్కుల కోసం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేస్తున్న నేపథ్యంలో వాటిని తిప్పుకొట్టే విధంగా ఈ ఫెడరేషన్ ఎన్నికల్లో ఓటు వేసి భారీగా మెజార్టీతో ఏ ఐ డి ఈ ఎఫ్ గెలిపిస్తారని కార్మికులను ఉద్దేశించి తెలిపారు. ఈకార్యక్రమంలో ఈఎన్‌సి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సబ్బం కిరణ్‌కుమార్ ఉడత అప్పలరాజు, ఉపాధ్యక్షుడు ఎం ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు వీరోచిత పోరాటంతోనే విజయం

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట్

రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త



అంగన్‌వాడీలు 42 రోజులు పాటు వీరోచిత పోరాటం ఫలితంగానే సమస్యలు పరిష్కారం అయ్యాయని అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలకేంద్రంలో ఆదివారం అంగన్‌వాడీ విజయోత్సవ సభ మండల అంగన్వాడీవర్కర్లు, హెల్పర్సు యూనియన్‌అధ్యక్షులు చిన్ని కుమారి, ప్రధాన కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడీల పోరాట స్ఫూర్తిని జీర్ణించుకోలేక చేస్తున్న విమర్శలపై 11డిమాండ్లను సాదించామని బదులివ్వాలని పిలుపు నిచ్చారు. కార్మికుల పక్షాన పాలక, ప్రతిపక్షపార్టీలు పనిచేయవని అన్నారు. టిడిపి పాలనలో అంగన్వాడీలను గుర్రాలతో తొక్కించారన్నారు. వైసిపి పాలనలో ఇచ్చిన హామీలు అమలుకు 42 రోజులు పోరాటం చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. పెట్టుబడిదారులు, కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా పాలకులు ఉంటున్నారని ఆరోపించారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. మన సమస్యలపై శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఒక్కరే చర్చించారన్నారు. జిల్లా అంగన్‌వాడీ వర్కర్సు, హెల్పర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.నిర్మల మాట్లాడుతూ అంగన్‌వాడీల పోరాటం మిగతావారికి ఆదర్శంగా నిలిచిందన్నారు. గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమం ఒక చరిత్ర అని అన్నారు. ప్రభుత్వానికి దీటుగా సిఐటియుప్రణాళికా బద్దంగా వ్యవహరించడం వలనే అంగన్వాడీల విజయం సాదించగలిగాయని అన్నారు. అనంతరం వెంకట్, నిర్మల, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు,సిఐటియు జిల్లా ఉపాద్యక్షులు పుట్టా రామరాజు, శాంతిరాజు, డివైఎఫ్ నాయకులు టి.శ్రీనివాస్, కుమారి, వెంకటలక్ష్మిలను వర్కర్లు, హెల్పర్లు శాలువాలను కప్పి సత్కరించారు. వెంకట్, నిర్మల కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేసారు. విజయోత్సవంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు నిర్వహించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, రాజేశ్వరి, భవాని, రాధ, వీరలక్ష్మి, చిన్నమ్ములు, మంగ, రమణి, సుందరమ్మ, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



# 30న వేటూరి కలం నుండి జాలువారిన చిత్రగీతాలు

## సినీ గాయని సాహితికి వేటూరి యువగాయని పురస్కారం

జగదాంబ, జనవరి 28,ప్రభాతవార్త



సినీ గేయరచయిత వేటూరి సుదరరామ్మూర్తి 88వ జయతి సందర్భంగా ఆత్రేయ స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో ఈనె 30వ తేఈ డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రం ఆడిటోరియంలో సాయంత్రం 6గంటలక 'ఎదలో మోహనలాహిరి' శీర్షికన వేటూరి విరచతచిత్రగీతాలతో సినీ సంగీత విభావరి జరగనుందని ఆత్రేయ స్మారక కళాపీఠం ప్రధానకార్యదర్శి గంటిమురళీ తెలిపారు. ఈ సందర్భంగా సినీ నేపథ్యగాయని గాలిదేవర సాహితీకి వేటూరి యువగాయని పురస్కారాన్ని అందించనున్నట్టు తెలిపారు.ఇందులోసినీ గాయనీసాహితీ, రమేస్ పట్నాయక్, శంబరజోగారావు, బాలగణేష్, హారిక శ్రీకాకుళం, హారిక విజయనగరం, లిపికారెడ్డి తదితరులు వేటూరి సినీ గీతాలు ఆలపించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ, కళారంగ ప్రముఖులు పాల్గొంటారని, కళాకారులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంస్థ ప్రధానకార్యదర్శి గంటి మురళీ కోరారు.

# 30న భారత్ - ఇంగ్లాండ్ క్రికెటర్ల వైజాగ్ రాక

## 2 నుంచి జరగనున్న టెస్టు మ్యాచ్‌కు ఏర్పాట్లు సిద్ధం

## -అభివృద్ధి పనులను పరిశీలించిన ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాధ్‌రెడ్డి

విశాఖసిటీ, జనవరి 28 ప్రభాతవార్త



భారత్ - ఇంగ్లాండ్‌తో రెండో టెస్టు మ్యాచ్‌కు విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీఏ- వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదిక కానున్న దృష్ట్యా ఇప్పటికే ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాధ్‌రెడ్డి వెల్లడించారు. వచ్చేనెల 2 నుంచి 6వ తేదీవరకు నిర్వహించనున్న టెస్టు మ్యాచ్‌లో భాగంగాభారత్-ఇంగ్లాండ్ జట్ల ఆటగాళ్లు హైదరాబాద్ నుంచి విమానంలో ఈ నెల 30న మధ్యాహ్నం 2.10 గంటలకు బయలుదేరి 3.25 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారని ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాధ్‌రెడ్డి తెలిపారు. వారి తోపాటు మ్యాచ్ అధికారులు ఇతర సిబ్బంది రానున్నట్లు పేర్కొన్నారు. మ్యాచ్ నిర్వహణలో భాగంగా స్థానిక స్టేడియంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను ఏసీఏ ట్రెజర్ ఎ.వి చలంతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. స్టేడియం లోపల బయట చేపడుతున్న పనులను రెండు రోజుల్లో గా పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో పోలీసుల సమన్వయంతో అవసరమైన భద్రతాపరిమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వాహనాల పార్కింగ్ వద్ద తగిన సిబ్బందిని నియమించి ప్రేక్షకులకు ఎలాంటి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రోజుకు 2 వేల మంది చొప్పున 5 రోజులకు 10 వేల మంది విద్యార్థులకు ఉచిన ఎంట్రి ఇవ్వనున్న దృష్ట్యా వారి ఐడి కార్డులను పరిశీలించి స్టేడియంలోకి పంపాలన్నారు. అదేవిధంగా రోజుకు 2,850 మంది చొప్పున 5రోజులకు 14,250మంది రాష్ట్రంలో ఉన్న క్లబ్ క్రీడాకారులకు ఉచిత ఎంట్రీ ఇవ్వనున్నట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాధ్‌రెడ్డి తెలిపారు.

# 11వ బౌద్ధ మహా సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

## -హాజరుకానున్న వందలాది బుద్దిస్టులు

జగదాంబ, జనవరి 28, ప్రభాతవార్త



ది బుద్దిస్ట్ సొసైటి ఆఫ్ ఇండియా 11వ బౌద్ధ మహా సమ్మేళనం సభను ఫిబ్రవరి 25వ తేదీన రామాటాకీస్ సమీపంలో గల అంబేద్కర్ భవన్‌లో ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కార్యక్రమాలు, సాయంత్రం 7 గంటలకు అంబేద్కర్ జీవిత చరిత్ర, బౌద్దమత స్వీకరణ కంజీరకథ చెప్తారని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర వ్రహించనున్నట్టు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బిఎస్ఐ) విశాఖ పట్నం జిల్లా అధ్యక్షుడు బి.గౌతమ్‌బాబు,ప్రధానక్యాదర్శి కె.సత్యనారాయణలు తెలిపారు. ఆదివారం నగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బిఎస్ఐ వై.హరిబాబు మాట్లాడుతూ వచ్చేనెల 25న జరిగే 11వ బౌద్ధమహాసమ్మేళనంకు జాతీయ స్థాయిలోను, అన్ని జిల్లాల్లోని బుద్దిస్టులు, బిఎస్ఐ సభ్యులు, సంఘాలు పాల్గొంటారని తెలిపారు.భారత దేశాన్ని బౌద్ధమయం చేయడానికి ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిధిగా జాతీయ అధ్యక్షులు చంద్రేది పాఠి హజరౌతారని తెలిపారు. అంబేద్కస్తులు, అంబేద్కర్ సంఘాల నుండి వందలాదిమంది హాజరౌతారని తెలిపారు. ఈ సమావేశంలో బిఎస్ఐ జాయింట్‌సెక్రటరీ,విశాఖపట్నం పెయ్యిల సిద్ధార్థ,సభ్యులు బేరా రత్నకుమారి, జి.సత్యనారాయణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మనసు దోచుకునే అందమైన వైజాగ్ బీచ్‌లు

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అందమైన నగరం విశాఖపట్నం, ఈ నగరానికి వాణిజ్యపరంగానే కాక పర్యాటకంగానూ ప్రత్యేక స్థానం ఉంది. సెలవు రోజులను సరదాగా గడిపేందుకు ఇది సరైన గమ్యస్థానం. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా దేవ, విదేశీ టూరిస్టులు కూడా ఏటా అధిక సంఖ్యలో విశాఖ సందర్శనకు వస్తూ ఉంటారు. విశాఖ నగరాన్ని వైజాగ్ అని కూడా పిలుస్తారు. విశాలమైన సాగరతీరం, ఎత్తైన కొండలు, ఉద్యాన వనాలు, నోరూరించే ఆహారపదార్థాలు,షాపింగ్, నైట్ లైఫ్ ఇలా పర్యాటకులకు దొరకనిదంటూ ఏదీ ఉండదు. విశాఖపట్నం వచ్చి ఇక్కడి ప్రముఖ బీచ్‌లను సందర్శించకపోతే మీరు చాలా మిస్ అయిన వారు అవుతారు. తెల్లవారు జామున వాకింగ్ మొదలుకొని సాయంత్రం వేళ సేద తీరే వరకూ సందర్శించాల్సినవి అనేక బీచ్‌లు ఇక్కడ ఉన్నాయి. ఇవి వినోదాన్ని పంచడంతోపాటు మీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. కాబట్టి ఆలస్యం లేకుండా ఆ బీచ్ ప్రదేశాలు ఏమిటీ? ఎక్కడ ఉన్నాయి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆర్.కె.బీచ్ .... అందమైన, సుందరమైన బీచ్...

రామకృష్ణ మఠం ఈ బీచ్‌కు సమీపంలో ఉండడం వలన రామకృష్ణ బీచ్ అనే పేరు వచ్చింది. దీనిని ఆర్.కె.బీచ్ అని కూడా పిలుస్తారు. నగరానికి వచ్చే పర్యాటకులు మొట్ట మొదట ఆకర్షించే బీచ్ ఇదే. దీనిని సందర్శించిన తరువాతే పర్యాటకులు విశాఖలో తమ ట్రిప్ మొదలుపెడుతుంటారు. సాయంత్రం వేళ జనసందోహాలతో ఈ బీచ్ కోలాహలంగా ఉంటుంది. నగరంలో బాగా అభివృద్ధి చెందిన బీచ్‌లలో ఇది ఒకటి. ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లతో పాటు పార్కులు, మ్యూజియంలు, వంటి అనేక పర్యాటక ఆకర్షణలు ఇక్కడ ఉంటాయి. పొడవైన ఈ బీచ్ రోడ్డులో సైకిల్ రైడ్ చేసే వీలుంది. మొబైల్ యాప్ ద్వారా ఈ సైకిళ్లకు కొంత రుసుము చెల్లించి రైడ్‌కు వెళ్లవచ్చు. తొలిసారి సందర్శించే వారికి ఫ్రీ రైడ్ కూడా ఉంటుంది. బీచ్ దృశ్యాలను చూస్తూ రాత్రి బస చేయాలనుకునే పర్యాటకుల కోసం బీచ్ రోడ్డులో అనేక హోటళ్లు అందుబాటులో ఉన్నాయి.

### అందాలకు నిలయం ... రుషికొండ బీచ్....

ఆర్.కె.బీచ్ నుంచి 11.5 కి.మీ. దూరంలో రుషికొండ బీచ్ ఉంటుంది. నగరానికి కాస్త దూరంగా పచ్చదనం మధ్య లేతనీలి రంగులో కనిపించే ఈ బీచ్ దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి. పారా గ్లైడింగ్ స్పీడ్ బోట్ రైడింగ్‌తో పాటు అనేక వాటర్ స్పోర్ట్స్ ఇక్కడ టూరిస్టులకు అందుబాటులో ఉంటాయి. స్నేహితులు లేదా ఫ్యామిలీతో కలిసి ఇక్కడ సరదాగా సమయాన్ని గడపవచ్చు. విదేశీ పర్యాటకుల తాకిడి కూడా ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. టూరిస్టులు బస చేసేందుకు వీలుగా అనేక కాటేజీలు, హోటళ్లు అందుబాటులో ఉంటాయి. సాయంత్రం వేళ రుషికొండలో ప్రకృతి దృశ్యాలు ఎంతో రమణీయంగా అనిపిస్తాయి.

### యారాడ బీచ్... యమ అదుర్స్...

ఆర్.కె.బీచ్ నుంచి 22 కి.మీ దూరంలో యారాడ బీచ్ ఉంటుంది. విశాఖ పర్యటనకు వచ్చే టూరిస్టులు తప్పక చూడవల్సిన బీచ్‌లలో ఇది ఒకటి. విశాఖ నుంచి యారాడ మధ్య ప్రయాణం పర్యాటకులకు ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఇక్కడికి చేరుకోవాలంటే యారాడ కొండ ఎక్కి దిగాల్సి ఉంటుంది. ఈ ఘాట్ రోడ్డు ప్రయాణం, అక్కడి నుంచి కనిపించే సాగర తీర దృశ్యాలు ఎంతో మనోహరంగా ఉంటాయి. ఇక్కడ పర్యాటకులకు నచ్చిన ఆహార పదార్థాలు చాలా తక్కువగా లభిస్తాయి. కాబట్టి కావాల్సిన స్నాక్స్, భోజనం మంచి నీటిని మీ వెంట తీసుకెళ్లడం మంచిది. మీ ప్రియమైన వారితో ఏకాంతంగా గడిపేందుకు యారాడ ఎన్నో సుందర దృశ్యాలను ఆవిష్కరిస్తుంది.

### భీమిలీ బీచ్ అంటే నే బే ఆఫ్ బెంగాల్...

ఆర్.కె.బీచ్ నుంచి భీమిలీ బీచ్ రోడ్డు గుండా 27. కి.మీ ప్రయాణించి ఇక్కడికి చేరుకోవాలి. బే ఆఫ్ బెంగాల్‌లో గొస్తనీ నది కలిసే దృశ్యాలు భీమునిపట్నం బీచ్‌లో పర్యాటకులను ఎంతో ఆకట్టుకుంటాయి. చారిత్రక నేపథ్యంలో ఉన్న భీమిలీలో ఎన్నో పర్యాటక ఆకర్షణలు ఉన్నాయి. 17వ శతాబ్ధం నాటి కోటలు, సమాధులు డచ్ కాలం నాటి వైభవాన్ని కళ్లకు కడతాయి. ఇక్కడి పావురాల కొండపై బౌద్ధమత ఆనవాళ్లతో పాటు లైట్ హౌస్ సందర్శన ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. మత్స్యకారుల జీవన విధానాన్ని అతి దగ్గరగా ఇక్కడ చూడవచ్చు.

### షూటింగ్‌లకు నిలయం ... గంగవరం బీచ్ ...

ఆర్.కె.బీచ్ నుంచి గాజువాక వయా సింథియా మార్గంలో 28 కి.మీ దూరంలో గంగవరం బీచ్ ఉంటుంది. దీనికి సమీపంలో ఉండే పోర్టు ప్రాంతం నగరంలో ఎంతో ప్రసిద్ధి చెందింది. దర్శకులు, టీవీ సీరియళ్లు, సినిమా షూటింగ్‌లకు గంగవరం బీచ్‌కు ప్రాధాన్యత ఇస్తుంటారు. ఆకట్టుకునే ప్రకృతి దృశ్యాలు, కొబ్బరి చెట్లు, తాటిచెట్లు, మధ్య స్నేహితులతో కలిసి సరదాగా ఇక్కడ సమయాన్ని గడపవచ్చు.

# రక్తదానం చేయండి ప్రాణ ధాతలు అవండి

## గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక,జనవరి 28,ప్రభాతవార్త

రాఘవరెడ్డి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని వుడా కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా గల గ్రౌండ్స్‌లో నిర్వహించారు. హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ చైర్మన్ ద్వారంపూడి సూర్యనారాయణ రెడ్డి( సురేష్) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసిగరావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవరెడ్డి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సురేష్ రెడ్డిని అభినందించారు. వారి తమ్ముడు జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేస్తున్నట్లు ఆయన చెప్పారు అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అనే నానుడితో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని యువత అంతా ఇలాంటి బ్లడ్ డొనేషన్ క్యాంపుల్లో పాల్గొని ఆపదలో వున్న వారికి ,బ్లడ్ లేనివారికి ఉచితంగా అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కోకన్వీనర్ సోంబాబు, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, వందే భారత్ బ్లడ్ బ్యాంక్ అదినేత వినోద్ బాలు, జాగారపు శ్రీను, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఢిల్లీ, నాగూర్, శరత్, రఘువరెడ్డి బొడ్డేపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# రైలు ప్రయాణీకులు.. జర జాగ్రత్త...

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త



చాలా దూరం ప్రయాణించే రైలు ప్రయాణీకుల లో చెడు అలవాటు ఉంది. రైలు ప్రారంభ స్టేషన్ నుండి బోర్డింగ్ రిజర్వ్ చేసుకుంటారు. కానీ రెండు లేదా మూడు స్టేషన్లు దాటిన తర్వాత రైలు ఎక్కుతుంటారు. ఉదాహరణకు ఒక వ్యక్తి హౌరా లేదా సీల్డా స్టేషన్ నుండి బోర్డింగ్ రిజర్వ్ చేశారని అనుకుందాం.. కానీ అతను బండేల్ లేదా బుర్ద్వాన్ లేదా మరేదైనా స్టేషన్ నుండి రైలు ఎక్కుతారు. ఇలాంటి అల వాటు చాలా మంది ప్రయాణీకుల్లో కనిపిస్తుంది. అయితే ఈ విధానాన్ని మార్చాలని రైల్వే చెబుతోంది. కొత్త నిబంధనల ప్రకారం 10 నిమిషాల్లో సీట్లో కూర్చోవాలి.. లేకుంటే సీటు రద్దు.. రైల్వే కొత్త నిబంధన సుదూర రైలులో వెళ్తున్నారా? మీరు బెర్త్ రిజర్వ్ చేసుకున్నారా? మీరు ఏదైనా స్టేషన్ నుండి రైలులో వెళ్లాలని ఆలోచిస్తున్నారా? ఆ రోజులన్నీ ముగిసి పోతున్నాయి. రైల్వే సమయాన్ని లెక్కించబోతోంది. మీరు రైలు ఎక్కాల్సిన ప్రదేశం నుండి 10 నిమిషాల లోపు మీ సీటులో కూర్చోవాలి. లేదంటే మీ బుకింగ్ రద్దు చేయబడవచ్చు. ఈసారి రైల్వే శాఖ ఇలా కఠిన నిబంధనలు రూపొందిస్తోంది. దేశంలో అతిపెద్ద రవాణా సంస్థ అంటే అది రైల్వే. ప్రతి రోజు లక్ష లాది మంది రైలు ప్రయాణం చేస్తుంటారు. అయితే ప్రయాణికులు ముందస్తుగానే ఐఆర్‌సీటీసీ ద్వారానో ఇతర ఆన్‌లైన్‌లో, రైల్వే టికెట్ బుకింగ్ కౌంటర్‌లోనే బుక్ చేసుకుంటారు. అయితే ఇండియన్ రైల్వే ఇప్పుడు కొత్త నిబంధనలు తీసుకురాబోతోంది. చాలా దూరం ప్రయాణించే రైలు ప్రయాణీకులలో చెడు అలవాటు ఉంది. రైలు ప్రారంభ స్టేషన్ నుండి బోర్డింగ్ రిజర్వ్ చేసుకుంటారు. కానీ రెండు లేదా మూడు స్టేషన్లు దాటిన తర్వాత రైలు ఎక్కుతుంటారు. ఉదాహరణకు వ్యక్తి హౌరా లేదా సీల్డా స్టేషన్ నుండి బోర్డింగ్ రిజర్వ్ చేశారనుకుందాం.. కానీ అతను బండేల్ లేదా బుర్ద్వాన్ లేదా మరేదైనా స్టేషన్ నుండి రైలు ఎక్కుతారు. ఇలాంటి అలవాటు చాలా మంది ప్రయాణీకుల్లో కనిపిస్తుంది. అయితే ఈ విధానాన్ని మార్చాలని రైల్వే చెబుతోంది. కొత్త రైల్వే నిబంధనల ప్రకారం.. మీరు నిర్దేశించిన సమయానికి 10 నిమిషాలలోపు మీ సీటును చేరుకోకపోతే మీరు ఇబ్బందిని ఎదుర్కోవలసి ఉంటుంది. ఎందుకంటే, నిర్థిష్ట బోర్డింగ్ పాయింట్ తర్వాత టికెట్ చెకర్ 10 నిమిషాలు వేచి ఉంటాడు. మీ సీటుకు చేరుకోకపోతే టిక్కెట్ చెకర్ మీ సీటును ఖాళీగా ఉన్నట్లుగా గుర్తిస్తారు.

# అందమైన యారాడ తీరం... ఓ అద్భుతం...

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త



యారాడ సముద్రతీరం విశాఖపట్నం సమీపంలోని యారాడ వద్ద ఉన్న ఒక పర్యాటక ప్రదేశం. నగరం నుంచి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ తీరం డాల్ఫిన్ నోస్ కొండలకు సమీపంలో ఉంది. ఈ తీరానికి మూడు వైపులా కొండలు, నాలుగో వైపు బంగా ళాఖాతం ఉన్నాయి. ఇక్కడ సౌకర్యాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ చర్యలు తీసుకుంటోంది. ఇక్కడ అరటి తోటలు, కొబ్బరి చెట్లు ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ కొన్ని సినిమాలు కూడా చిత్రీకరణ జరుపుకున్నాయి. ఇది గంగవరం పోర్టుకు దగ్గరగా ఉండటంతో కొన్ని పారిశ్రామిక వ్యర్థాలు కలవడం వలన నీరు కొంత కలుషితమవు తోంది. ఈ బీచ్‌కు చేరుకోవాలంటే రోడ్డు మార్గంలో పోర్టు ఫ్లైఓవర్‌పైనుంచి సింధియా చేరుకొని వెళ్లాల్సివుంటుంది. ఇంకా బోట్‌పై ఫిషింగ్ హార్బర్ నుంచి హార్బర్ చానల్‌ను చేరుకొని, సాగరమాత దేవాలయం మీదుగా యారాడ చేరుకోవచ్చు. అయితే అన్ని సమయాల్లో వెళ్లే వీలుండదు. రోడ్డుమార్గం ఎక్కువ ఏటవాలుగా ఉండటం వల్ల యారాడకు కొద్ది బస్సులు మాత్రమే అందుబాటులో ఉంటాయి.

# పలు రైళ్లు రీ షెడ్యూల్

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

ఈస్ట్ కోస్ట్ రైల్వే, ఖుర్థారోడ్ డివిజన్, ఖుర్థారోడ్ -బ్రహ్మపూర్ సెక్షన్ పరిధిలో జరుగుతున్న లిమిటెడ్ హైట్ సబ్‌వే పనుల నిమిత్తం ట్రాఫిక్ బ్లాక్ తీసుకుంటున్నందున ఈ మార్గంలో నడిచే పలు రైళ్ల ఆయా తేదీల్లో రీ షెడ్యూల్ చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం ఎ.కె.త్రిపాఠి తెలిపారు. ఫిబ్రవరి 1న భువనేశ్వర్‌లో మధ్యాహ్నం 12.10గం.లకు బయల్ధేరాల్సిన భువనేశ్వర్-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ (12830) సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 3గం. ఆలస్యంగా మధ్యాహ్నం 3.10గం.కు బయల్ధేరుతుంది. ఫిబ్రవరి 1న పూరిలో మధ్యాహ్నం 12గం.కు బయల్ధేరాల్సిన పూరీ గుణుపూర్ (18417) ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 3గం.కు బయల్ధేరుతుంది. ఫిబ్రవరి 1న గుణుపూర్‌లో ఉదయం 5గం.కు బయల్ధేరాల్సిన గుణుపూర్ -పూరీ (18418) ఎక్స్‌ప్రెస్ ఉదయం 9గం.కు బయల్ధేరుతుంది. ఈనెల 31న తిరుపతిలో ఉదయం 10.40కి బయల్ధేరాల్సిన తిరుపతి -పూరీ (17480) ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.40గం. బయల్ధేరుతుంది. ఫిబ్రవరి 1న సంత్రాగచ్చిలో ఉదయం 5గం.కు బయల్ధేరాల్సిన సంత్రగచ్చి-తాంబరం (06054) స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 7గం.కు బయల్ధేరుతుంది. ఈ నెల 31న ఎంజీఆర్ చెన్నై సెంట్రల్‌లో రాత్రి 7.50 గం.కు బయల్ధేరాల్సిన ఎంజీఆర్ చెన్నై షాలిమార్ (23826) సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రాత్రి 10.10గం.కు బయల్ధేరుతుంది. ఈ నెల 31న తిరునల్వేలిలో తెల్లవారు 3గం.కు బయల్ధేరాల్సిన తిరునల్వేలి పురూలియా (22606) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 7.15కి బయల్ధేరుతుంది. ఈ నెల 31న పుదుచ్చేరిలో మధ్యాహ్నం 2.15గం.కు బయల్ధేరాల్సిన పుదుచ్చేరి హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 5 గం.కు బయల్ధేరుతుంది. ఈ నెల 31న చెన్నై సెంట్రల్ రాత్రి 7గం.కు బయల్ధేరాల్సిన ఎంజీ ఆర్ చెన్నై సెంట్రల్ హౌరా (12840) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రాత్రి 9గం.కు సికింద్రాబాద్‌లో సాయంత్రం 4.50 గం.కు బయల్ధేరాల్సిన సికింద్రబాద్ హౌరా 17016 విశాఖ ఎక్స్‌ప్రెస్ రాత్రి 7.35గం.కు బయల్ధేరుతుంది.

సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం సిటీలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న రిపోర్టర్లకు సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

జీవీఎంసీ, విఎంఆర్‌డిఎ, కలెక్టర్ ఆఫీస్

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 05-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం -530016

# మురళీనగర్‌లో వివేకానంద యువ మండలి ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం




## ముఖ్య అతిథిగా వైసీపీ యలమంచిలి పరిశీలకులు రొంగలి జగన్నాధం

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

ప్రశాంత పార్కు మురళీనగర్‌లో వివేకానంద యువ మండలి ఆధ్వర్యంలో వివేకానందుని స్ఫూర్తిగా రక్తదానం శిభిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి వైఎస్సార్సీపీ మిగతా 8లో

# ఆంధ్రప్రదేశ్‌లో 21 మంది ఐఏఎస్‌లు బదిలీ

## విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా మయూర్ అశోక్ : జీవీఎంసీ అడిషనల్ కమిషనర్‌గా విశ్వనాధన్

విశాఖసిటీ, జనవరి 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ లో 21 మంది ఐఏఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేయడం ఇప్పుడు చర్చినీయాంశంగా మారింది. విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా మయూర్ ఆశోక్‌ను శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా మంజీర్ జిలానీ నియమించగా పార్వతీపురం జిల్లా మన్యం జాయింట్ కలెక్టర్‌గా బి.ఆర్.అంబేద్కర్‌ను విజయనగరం జిల్లా కలెక్టర్‌గా కొల్లాబత్తుల కార్తీక్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా వెంకటరమణారెడ్డి, మున్సిపల్ శాఖ కమిషనర్‌గా బాలాజీ రావ్‌ను నియమించినట్లు తెలిపారు. ఏపీయూఎఫ్ఐడీసీ ఎండీగా హరితను పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా ఇల్లకియా ను సర్వే సెటిల్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్‌గా గోవిందరావును నియమించారని తెలియజేశారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా అమీమ్ అన్సారియా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్‌గా రోణంకి కూర్మనాథ్, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్‌గా విశ్వనాధన్ ను ప్రభుత్వరంగ సంస్థల విభాగ కార్యదర్శిగా రేఖారాణి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి బదిలీ చేశారు.

# పరిపాలన హామీల అమలులో నూటికి నూరు శాతం ఫెయిల్

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన 730హామీల్లో అమలు చేసినవి కేవలం 15శాతం మాత్రమే అంటే నవరత్నాలు గాని మేనిఫెస్టోలోగాని మొత్తం 199 గాను 17పాదయాత్రలోనూ జిల్లాల వారీగా ఇచ్చిన హామీల్లో మొత్తం 51 గాను కేవలం ఒక్కటంటే ఒక్కటి అమలు కాలేదని పరిపాలనలో హామీల అమలులో నూటికి నూరు శాతం ఫెయిల్ అయని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అని మాజీ మంత్రి టీడీపీ నాయకులు గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు 480కి గాను కేవలం మూడు మాత్రమే అమలు చేసి నూటికి 15శాతం మాత్రమే అమలు చేసే ఫెయిల్ అయ్యారు. జగన్మోహన్‌రెడ్డి చెప్పిన విధంగా ధర్మ యుద్ధం మేము పాండవుల ము చంద్రబాబునాయుడు కౌరవులు అని చెప్పారు. కానీ ప్రజలు జగనే కౌరవులు కౌరవ మిగతా 8లో



విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గీతం చైర్మన్ శ్రీభరత్ ఎంవీపీ కాలనీ రైతు బజార్‌ని సందర్శించారు. రైతులను కలిసి వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, జోన్-1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, నెక్కంటి సత్తిబాబు, చిన్నిపిలి నరేంద్ర, పూసపాటి రాజు, కళావాలి, వాసు, దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# ఎంవివి పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన...

## గడపగడపలో సంక్షేమం, సంతోషం.... -28వ రోజు 9కిలోమీటర్ల మేరకు కొనసాగిన పాదయాత్ర : తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

ఆదివారం స్థానిక జీవీఎంసీ 21వ వార్డు 161, 156వ సచివాలయం పరిధి విద్యానగర్ రెల్లి వీధి, తమిళవీధి, ప్రాంతాలలో పాదయాత్ర ఆర్డు వైసీపీ ఇంచార్జి మధుపాడ రవికుమార్‌తో కలిసి విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పునియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ప్రతి గడపగడపకు వెళ్లి స్థానిక ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం సంక్షేమ పధకాలు చేపట్టలేదని ప్రజలే ప్రజా ప్రతినిధులు దగ్గరకు వెళ్లి సమస్యలు చెప్పుకునే వారని కానీ ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రతినిధులే గడపగడపకు వెళ్లి ప్రజలును కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నారని అన్నారు. తూర్పు నియోజకవర్గంలో గత 28రోజుల నుంచి చేస్తున్న పాదయాత్రలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని ఎంవివి తెలిపారు. సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతుందని ప్రజలు రానున్న ఎన్నికల్లో మరల ఆయనకే మద్దతు పలుకుతున్నారని ఈసందర్భంగా తెలిపారు. కావున వచ్చే ఎన్నికల్లో మీ అందరి దీవెనలు మీ అందరి మిగతా 8లో

## 119వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన

# బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

## ఈ ఆరోగ్య కార్యక్రమం కింద 350మందికి పైగా కంటి పరీక్షలు



8లో

# నేటి నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

## విశాఖ చేరుకున్న ఏపీఈఆర్సీ -విశాఖ కేంద్రంగా విద్యుత్ చార్జీల ప్రతిపాదనపై విచారణ

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాలు రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయం సేకరణ కార్యక్రమం సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి జరుగునుంది విశాఖపట్నం, కేంద్రంగా పర్చువల్ పద్ధతిలో ఏపీఈఆర్సీ నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు అవసరమైన ఏర్పాట్లను ఏపీఈపీడీసీఎల్ ఇప్పటికే పూర్తి చేసి ఆదివారం ట్రైల్ రన్ కూడా నిర్వహించింది ఈ ప్రజాభిప్రాయం సేకరణలో ఏపీఈఆర్సీ అధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ, ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో, సిపిడిసిఎల్ ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు పాల్గొనేందుకు ఆదివారం నాటికి విశాఖపట్టణానికి చేరుకున్నారు. ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి సభ్యులుఠాకూర్ రామసింగ్, సివిఆర్ రెడ్డి అధ్వర్యంలో విద్యుత్ మిగతా 8లో

# ఉత్తరాంధ్ర ఊసేత్తని జగన్

## దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి



విశాఖపట్నం, జనవరి 28, ప్రభావార్త

ఉత్తరాంధ్ర ఊసెత్తని జగన్‌రెడ్డి అని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి అన్నారు ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు లక్షల మంది కాదు ముప్పైవేలమంది వచ్చారని ఎద్దేవా చేశారు. మీనోటితో చెప్పిన హామీలు నీకు గుర్తున్నాయా మద్యపాన నిషేధం అమలు చేశాకే 2024ఎన్నికలకు వెళతాన్నావు ఎక్కడ అమలు చేశావు అని ప్రశ్నించారు. విశాఖ రాజధాని గురించి సభలో ఎందుకు మాట్లాడ లేదు. ఎస్ఇజెడ్‌లో టీడీపీ మంజూరు చ ఏయించిన కంపెనీలను నీ ఘనతగా చెప్పుకుంటావా దేవుడి దయ వుండాలని అంటూనే అదే దేవుడికి చెందిన సిబిసిఎన్‌సి స్థలాలనుమిగతా 8లో




విశాఖ వైఎంసీఏ బీచ్‌లో చెత్తను ఏరివేసి క్లీన్ డ్రైవ్ చేపట్టిన సినీ హీరోయిన్ లావణ్య త్రిపాఠి, మిస్ పెర్ఫెక్ట్ వెబ్ సిరీస్ ప్రమోషన్‌లో భాగంగా జాతీయ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా విశాఖ బీచ్‌ని క్లీన్ డ్రైవ్ నిర్వహించారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# 500 కేజీల గంజాయితో పట్టుబడ్డ అంబులెన్స్



5లో

# పలు రైళ్లు రీ షెడ్యూల్



6లో

# మహిళల అభ్యున్నతికి పాటు పడే మహిళా పక్షపాతి జగనన్న : ముత్తంశెట్టి




విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రడెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం 4వ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్‌ను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అనంతరం మార్ట్‌లో ఉత్పత్తులు కోసం సంబంధిత అధికారులు నుమార్ట్ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యంపిపి కంటుభోతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ చేయూత మహిళా మార్ట్ ఉపాధి మిగతా 8లో

## మురళీనగర్‌లో వివేకానంద యువ మండలి ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం

7వ పేజీ తరువాయి..

రాష్ట్ర కార్యదర్శి, యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు రొంగలి జగన్నాధం ముఖ్య అతిధిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రొంగలి జగన్నాధం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటామని అధ్యాత్మిక గురువు, యోగా వేదాంత భారతీయ తత్వశాస్త్రాలను పాశ్చాత్య దేశాలను అందించిన మహోన్నతి వ్యక్తి స్వామి వివేకా నందుడు అని ఆయన పేర్కొన్నారు.స్వామి వివేకానంద మనసులో ఏ మాత్రం భయం ఉండేదదికాదని అన్నా రు. ఇనుప కండరాలు, ఉక్కునరాలు కలిగిన యువతను ఇస్తే దేశాన్ని మార్చి చూపిస్తానని చెప్పేవారు ఆయన పంచిన జ్ఞానం మాటలు బోధనలను ఆదర్శంగా తీసుకుని ఆయన అలోచనలు ఆశయాలను అనుస రించిన యువత వారి వ్యక్తిత్వం మల్చుకొని అభివృద్ధి చెందిన భారతదేశానికి తోడ్పడదాం అని రొంగలి జగన్నా ధం పిలుపునిచ్చారు.పార్క్ సెక్రటరీ పృద్వే జివి రత్నం భాస్కర్, మోహన్ లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పరిపాలన హామీల అమలులో ...

7వ పేజీ తరువాయి..

దండు అని భావించి ఈ కౌరవ దండుని తరిమేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డిపౌరాణిక పాత్రలో విలను ఆయన పాలన మొదలు పెట్టిన దగ్గర నుంచి మొట్టమొదటిగా ప్రజావేదిక కూల్చేయడంలతో ప్రారంభమైంది. ప్రభుత్వం నిర్మించిన భవనాన్ని ప్రభుత్వమే కాల్చడం అనేది చరిత్రలో కొత్త అలాగే విశాఖ నుంచి రాష్ట్రం మొత్తం వరకు శుక్రవారం మొదలుపెట్టి హింసా కాండ నిర్వహించారు. విశాఖలో గీతం కాలేజీ ఆస్తులు ఇతర బిల్డింగులు, ఆస్తులు రాష్ట్రంలో దేవాలయాలు అంతర్వేదిలో రథం కాల్చివేత రామతీర్థంలో స్వామివారి తలతీసేయడం కాళ్ల తీసేయడం ఇటువంటి అరాచక పాలన చేశారు ఇక మనుషుల్ని చూస్తే డాక్టర్ సుధాకర్ ఆయన నర్సీపట్నం డాక్టర్ కేవలం ట్రీట్మెంట్ కొరకు మాస్కులు కావాలని అడిగితే ఆయనను మానసికంగా శారీరకంగా హింసించి ఆయన మరణానికి కారణమయ్యారు. నిన్నటి వరకు అంగన్వాడీ కార్యకర్తలపై పోలీసులు దమణ కాండ చూసాం ఈ రకమైన ఉద్యమాల అణచివేత పౌరులను హింసిండయం ద్వారా జగన్ పాలన జరిగింది. సాక్షాత్తు జగన్మోహన్‌రెడ్డి చెల్లి గాని తల్లి గాని ఎందుకు మిమ్మల్ని వ్యతరేకించి పోరాడుతున్నారు. మాట్లాడుతున్నారో గమనించాలి, మీ చిన్నాన్న హత్య జరిగితే హత్య చేసిన హంతకులకు మీరు కొమ్ముకాస్తున్నారు. ఎన్నికల ముందు కోడి కత్తి డ్రామా ఏ విధంగా కొనసాగుతుందో చూస్తున్నాం వారి కుటుంబ సభ్యులు దీక్షలు చేస్తున్నారు. ఇక మీ సొంత చెల్లి షర్మిల మీ విజయాని కోసం పాదయాత్రలో పాల్గొని అహర్నిశలు కష్టడి శ్రమించిన షర్మిల మీ వైయస్సార్ పార్టీ అసలు పార్టీ కాదు నకిలీ పార్టీ అని వై అంటే వైవి సుబ్బారెడ్డి, అని ఎస్ అంటే సాయిరెడ్డి అని ఆర్ అంటే సజ్జల రామకృష్ణారెడ్డి అని చెప్పడం జరిగింది కేవలం ఈ ముగ్గురే వైఎస్ఆర్ పార్టీని నడిపిస్తున్నట్లుగా ఆమె వ్యాఖ్యానించారు. మీ సొంత చెల్లి షర్మిల అనేక అంశాలపై ప్రతి అంశం లోని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నారు ఎందుకు జరగలేదు తండ్రి సమయంలో చేసిన అభివృద్ధి ఎందుకు కొనసాగలేదు అనేటువంటి ప్రశ్నలు ఆమె సంధిస్తున్నారు. వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీకు ఉందన్నారు. అలాగేస్టీల్ ప్లాంట్ సంబంధించి వేలాది మంది కుటుంబాలు రోడ్డు పాలు అవ్వడం మీ పార్టీ మీ వల్ల నాశనం అవడం అందరికీ తెలిసిందే అంతేకాక జొన్నగడ్డ పద్మావతి దళిత ఎమ్మెల్యే దళితులపై అణిచివేతను ఆమె ప్రశ్నించినందుకు ఆమెను ఏ విధంగా ఇబ్బంది పెట్టారో చూస్తున్నాం ఆమె వైయస్సార్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అయినా సరే ఎన్నో ఇబ్బందులు పడ్డారు. అలాగే సంజీవ్‌కుమార్ బీసీ ఎంపీ ఆయన కూడా వైఎస్ఆర్ పార్టీలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాట్లాడడం జరిగింది. ఎమ్మెల్యే బాబు ఆయన ఎస్సీ ఎమ్మెల్యే బీసీ ఎమ్మెల్యే మాజీ మంత్రి కూడా వైఎస్ఆర్ పార్టీలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాట్లాడడం జరిగింది. ఎమ్మెల్యే బాబు ఆయన ఎస్సీ ఎమ్మెల్యే బీసీ ఎమ్మెల్యే మాజీ మంత్రి కూడా అలాగేతిప్పేస్వామి దళిత ఎమ్మెల్యే మీరందరూ కేవలం ముఖ్యమంత్రిని కలవడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితులు మీ పార్టీలో ఉన్నాయి. అలాగే తిప్పేస్వామి మిమ్మల్ని కలవడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితుల మీ పార్టీలో ఉన్నాయి. అలాగే తిప్పేస్వామి మిమ్మల్ని కలవడానికి కుదరకపోతే కనీసం సజ్జలనైనా కలవడానికి వస్తే కేవలం రెండు రోజులు తప్పి కారు డోర్ నుంచే ఆ తిప్పే స్వామి ఎమ్మెల్యే తర్వాత కలుద్దామయ్యా అని చెప్పి సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పడం ఎంతవరకు సమంజసం అలాగే అన్నే బాబురావు జగన్ కంటే అంటే ఎంతో మెజారిటీ మెజార్టీ వచ్చిన ఎమ్మెల్యే అయనకు జరిగిన అవమానం కోసం కూడా మనకు తెలుసు ఇన్ని అవమానాలు అసమానతలు మధ్య మీరు మాత్రం నూటికి నూరు శాతం హామీలు అమలు చేశాం మా పాలనకంటే మరే పాలన లేదని చెప్పడం హాస్యాస్పదం మీరు వై నాట్ 175 బదులు వై నాట్ పులివెందుల అనేటువంటిది ప్రజలు నిరూపిస్తారు ఇటీవల జరిగిన మూడు ఎమ్మెల్సీలు కూడా 10జిల్లాల్లోని ఒకటిఅంటే ఒక్క ఎమ్మెల్సీ కూడా గెలవకుండా పది జిల్లాల్లోని తెతుగుదేశం పార్టీ గెలవడం చూసాం.అలాగే అమరావతి అమరావతిని స్మశానం చేశారు. విశాఖలో మీ కోసం విలాసవంతమైన భవనాన్ని నిర్మించుకున్నారే తప్ప విశాఖ పరిపాలన రాజధానిగా చేస్తామన్నారు. అదీ లేదు న్యాయ రాజధాని రాయలసీమ కూడా లేదు. స్టీల్‌ప్లాంట్‌ప్రైవేట్ ట్రైజేషన్ రైల్వేజోన్ మెట్రో, అంతర్జాతీయ విమానాశ్రయం వంటి ఎటువంటి పురోగతి లేదన్నారు. శనివారం జరిగిన సభకు మీరు ఎన్నో అంకాలు పెట్టి జనాన్ని తరలించి వేసిన సభలో మీరు మాట్లాడిన సమయానికి జనాలందరూ వెలుపలికి వెళ్లిపోయారు మీరు ఎలాగైనా వచ్చే ఎన్నికల్లో గెలవాలని దొంగ ఓట్లు సృష్టించి గెలవాలని చూస్తున్నారు. ఎటువంటి జిమ్మిక్కులు చేసిన ప్రజలు మాత్రం మిమ్మల్ని ఇంటికి పంపడం ఖాయమని చెప్పారు. నాలిక నూరుకుంటూ కాకపోతే ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసి ప్రజలను ఇబ్బందులకు పెట్టారు. అలాగే నా రాజీనామా 2021లో ఫిబ్రవరి 12న అంటే అనగా మూడు సంవత్సరాల కిందట ఇస్తే అది మూలను పెట్టి ఈరోజు హడావిడిగా ఎన్నికలు ఉన్నందున ఎలాగైనా తెలుగుదేశం పార్టీ ఓట్లు తగ్గించాలని దురుద్దేశంతో ఆమోదించడం జరిగింది. ఇప్పుడు చూసుకుంటే మీకు సమయం దగ్గర పడింది సిద్ధం అనేది మీరు కాదు ప్రజలే సిద్ధంగా ఉన్నారు. మరోసారి చెబుతున్నాను మీరు ఇంటికి వెళ్లడం ఖాయం వచ్చే రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల కాంబినేషన్లో ముఖ్యమంత్రి అయ్యే రాష్ట్రాన్ని సుభిక్ష సస్య పాలనలో అందిస్తారని ఆశిస్తున్నాను.

## 119వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన ..

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య రక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 500మంది హాజరుకాగా 350మందికి కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి వైద్య శిబిరంలో 223కి ఉచిత అద్దాలను అందించి మిగతా 58మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 35మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. వచ్చినవారికి మజ్జిగ పలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్టనర్ దొరస్వామి ఈకార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాలు ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం అని చెప్పారు.

## నేటి నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

7వ పేజీ తరువాయి..

సంస్థ ప్రతిపాదనలకు సంబంధించిన సూచనలు అభ్యంతరాలు, అభిప్రాయాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వీకరిస్తారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని విద్యుత్ పంపిణీ సంస్థ ఛార్జీల ప్రతిపాదనలపై 63మంది ఏపీజెన్కో ప్రతిపాదనలపై 8మంది మొత్తంగా 71మంది అభిప్రాయాలను తెలియజేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం 17మంది మంగళవారం 23మంది బుధవారం 23మంది గురువారం 8మంది ఈకార్యక్రమంలో పాల్గొని అభిప్రాయాలను తెలియజేస్తారు. ఏపీఈఆర్సీ వద్ద ముందుగా పేర్లు నమోదు చేసుకోనివారు కూడా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలనుకునేవారు రాష్ట్రంలోని తమ సమీప విద్యుత్ పర్యవేక్షణ ఇంజనీర్ (ఎస్ఈ) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఈఈ) కార్యాలయాల్లో సంప్రదించి ఏపీఈఆర్సీ వారి అనుమతితో పాల్గొనవచ్చు, రోజు ఉదయం 10.30నిమిషాలకు మధ్యాహ్నం ఒంటిగంట వరకు తిరిగి రెండు గంటల నుంచి సాయంత్రం 4.30వరకూ జరగనున్న ఈ కార్యక్రమానికి ప్రజలు వెబ్ లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని (లైవ్ స్ట్రీమింగ్) వీక్షించే అవకాశాన్ని అధికారులు కల్పించారు.

## ఎంవివి పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన...

7వ పేజీ తరువాయి..

మద్దతు అందజేసి మరల వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార చైర్మన్ పేర్ల విజయచంద్ర ఎస్‌సి జోనల్ ఇంచార్జి అల్లంపల్లి రాజ బాబు, చొక్కర శేఖర్‌రావు, బొండా శ్రీను, కాశి, కమల్, సంగీత్‌రావు శ్రీకాంత్, రామకృష్ణ, సూరిబాబు, కళావతి, గ్రామ పెద్దలు, కన్వీనర్లు, అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## నేడు జెడ్డంగి పోలీస్‌స్టేషన్ సిఐడి పోలీసులు ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కార్యక్రమం

రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త

29 తేదీ సోమవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ,ఎస్టీ చట్టాలపై రాజమహేంద్రవరం సిఐడి ఇన్‌స్పెక్టర్ జి.వి.వి సత్యనారాయణ తెలిపారు. గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజనులు ఉదయం 9గంటలకు హాజరు కావాలని రాజవొమ్మంగి సిఐ స్వామినాయుడు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు తెలియజేస్తున్నారు.

## ఉత్తరాంధ్ర ఊసేత్తని జగన్ ...

7వ పేజీ తరువాయి..

దోచి వాటాలుగా పంచుకుంటారా అని దుయ్యబట్టారు. ఇటువంటి పనులుచేస్తే నీ మొఖం చూసి ఓట్లు ఎందుకు వేస్తారు నీ మొఖం చూసి ఓట్లు వేస్తారని నమ్మకం వున్నప్పుడు ఎమ్మెల్యేల స్థానాలను ఎందుకు మారుస్తున్నావు అని అన్నారు. సంక్షేమ పథకాల్లో కోత పెట్టావు ప్రజలకు ధైర్యంగా ఏమైన చెప్పు గలిగావా అని అన్నారు. ఉత్తరాంధ్ర నీటి ప్రాజెక్టులను గాలికి వదిలేశావు ఆదానీకి అక్రమంగా రైవాడలో రీసైకిల్ వాటర్ ప్లాంట్ ఇచ్చేసినట్లు తెలస్తోంది, రైతులకు విద్యుత్ బిల్లులు మరింత భారంగా చేశావు డిస్కమ్‌లకు 80వేల కోట్లు బాకీ వున్నావు. ముఖ్యమంత్రి క్యారెక్టర్‌ను ప్రజలు గుర్తించాలని అన్నారు. బోత్సాలో కుటుంబానాకి మూడు సీట్లు ఇచ్చావు అని పేర్కొన్నారు.

## జగన్‌రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధం

### -అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త



జగన్‌రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైందని ఇక మిగిలింది 74రోజులు మాత్రమేనని వైయస్సార్సీపీ దురాగతాలకు ప్రజాకోర్టులో శిక్ష పడే సమయం ఆసన్నమైందని ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్‌రెడ్డి వైఎస్‌ఆర్సీపీ నేతలు చెబుతుంటే మరోవైపు ప్రజల కూడా వారిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ వైసీపీ ప్రభుత్వ పై విరుచుకుపడ్డారు జగన్‌రెడ్డి అహంకారానికి వైసీపీ ఆరాచక పాలనకు స్వస్తి పలికిందుకు రైతులు యువత ప్రభుత్వ ఉద్యోగులు అంతా సిద్ధమయ్యారని వీరికి తోడు చెల్లమ్మ షర్మిల కూడా అంతాహ పుర రహస్యాలను బయటపెడుతున్నారు. ఇక జగన్‌రెడ్డి పోయేకాలం దగ్గర అయిందని అన్నారు. ఎన్నికల తర్వాత వైసీపీ జెండా కనుమరుగు అవుతుందని ఏపీ ను పూర్తిగా నాశనం చేసిన పార్టీ వైకాపా ఇలాంటి పార్టీ ప్రజలకు అవసరమం లేదని ఒక యుద్ధం మొదలైందిని అందుకు టీడీపీ సిద్ధమైందని ఈ కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టీడీపీ జనసేన గెలుస్తాయని గత ఐదు ఏళ్లలో జగన్‌రెడ్డి కనీసం ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని చేసిన శంకుస్థాపన కు రెండు మూడు శంకుస్థాపనలు చేసుకుంటూ పోతున్నాడని ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలో ఉంటే సాగునీటి ప్రాజెక్టులన్ని పూర్తి అయ్యేవని కొత్త పన్నులు వేసి ధరలు పెంచి ప్రజల రక్తాన్ని జలగల పీడిస్తున్నారని ఈ సైకో జగన్‌రెడ్డి టీడీపీ హయాంలో లేని అప్పులు కష్టాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయో ప్రజలు ఆలోచించాలని హితవు పలికారు. రాష్ట్రంలో వైసీపీ బాధితులే టీడీపీకి స్టార క్యాంపియనర్లు నష్టపోయిన రైతులు ఉద్యోగాలు రాని యువత, మహిళలు టీడీపీ స్టార క్యాంపినర్లే ఒకప్పుడు 200ఉన్న విద్యుత్ బిల్లులు ఇప్పుడు ఐదు రెట్లు పెరిగి వెయ్యికి చేరాయని మద్యం నిత్యవసర వస్తువుల ధరలు ఆర్టీసీ బస్సులు చార్జీలును పెంచితూ ప్రజలను దోచుకుంటుంది జగన్‌రెడ్డి అని టీడీపీ హయాంలో అందిరికి ఉచితంగా రొరికే ఇసుక ఇప్పుడు సామాన్యులకు అందనంత ధరకు చేరిపోయందిని వైకాపీ అసమర్ధత అంహకార పాలన వల్ల రాష్ట్రం ఎంతో నష్టపోయిందని 20ఏళ్ళు వెనుక పోయిందని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ కు నేరుగా డబ్బు చేరుతున్నందునే రాష్ట్రంలోని మద్యం దుకాణాల్లో ఆన్లైన్ చెల్లింపులు లేవని జగన్‌రెడ్డి భూ సర్వే చేసి ప్రజల భూములను లాక్కోవాలని చూస్తున్నారని వైకాపీ నాసిరకం మద్యం కారణంగా 35 లక్షల మందికి పైగా ప్రజలు అసుపత్రులు పాలు అవ్వగా దాదాపు 30వేల మంది మరణించారని ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్రంలో మద్యాన్ని నిషేధిస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి 25ఏళ్ల పాటు మద్యంపై వచ్చిన ఆదాయాన్ని తాకట్టు పెట్టి 36వేల కోట్లు అప్పు తీసుకున్న ఘనత ఈ జగన్‌రెడ్డికే దక్కుతుందని జగదీష్ అన్నారు. జగన్‌రెడ్డి సీట్లు అభ్యర్ధులకు సీట్లు ప్రకటిస్తుంటే అభ్యర్ధులు మాత్రం వైసీపీ ని వదిలిపోతున్నారని ఇప్పటికీ ఆరుగురు ఎమ్మెల్యేలు నలుగురు ఎంపీలు, వై ఈసీ పని వదిలిపోతున్నారని ఇప్పటికీ ఆరుగురు ఎమ్మెల్యే నలుగురు ఎంపీలు వైసీపీ ని వదిలిపెట్టి వెళ్లారని రానున్న ఎన్నికల్లో ఈ వైకాపా ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపి వేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.

## మహిళల అభ్యున్నతికి పాటు పడే మహిళా పక్షపాతి జగనన్న : ముత్తంశెట్టి

7వ పేజీ తరువాయి..

ఒకటని, ఈ మహిళా మార్ట్ ద్వారా మండలంలో ఉన్న ప్రజలు అందరికీ నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు అందించడం జరుగుతుందని నాణ్యమైన సరుకులు అందించడం వలన ప్రజలకు నాసిరకం సరుకులు కల్తీ సరుకులు నుంచి విముక్తి కలుగుతుంది అని దీని వలన ఆరోగ్యంగ జీవిస్తారు కనుక ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న పాలనలో మహిళలే మహరాణులు అని, మహాళా సమైఖ్యల ద్వారా జీవనోపాధులు ఏర్పాటు చేసి వివిధ ఆదాయ అభివృద్ధి కలాపాలు చేపట్టి ప్రతీ ఒక్క సభ్యురాలిని మహిలా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతీ వేదికలో చెప్పిన రీతికి అనుగుణంగా మహిళలకు వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా, సున్నా వడ్డీ ఇలా పలు పథకాలు ఇవ్వడంతో పాటు దానికి బ్యాంక్ లను అనుసందానం చేస్తూ స్త్రీ నిధి ఉన్నతి జగనన్న తోడు రుణాలు ద్వారా ఆర్థికత చేకుర్చు చేస్తూ మహిళలు ఉత్పత్తి చేసే వస్తువులను అంతర్జాతీయ మార్కెట్ లో అమ్ముకునే విధండగా ప్రభుత్వం వివిధ సంస్థలు ద్వారా ప్రోత్సహం అందిస్తుంది. విశాఖజిల్లా లోనే మొట్ట మొదటి మహిళా మార్ట్‌ను రోజులు క్రిందట ఆనందపురంలో ప్రారంభించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్రం మొత్తం ఇప్పుడు 4విడథ ఆసరా కార్యక్రమం ద్వారా రాష్ట్రం మొత్తం మీద 79లోల మంది మహిళలు అందరికీ ఇది ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మహిళలను ఆర్థికంగా కాకుండా రాజకీయాలు లో కూడా పదవులు అదరోహించేలా బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిని మహిళా రిజర్వేషన్ లను ఆంధ్రప్రదేశ్ లోనే దేశంలో అధిక శాంతం లో ప్రవేశపెట్టి పదవుల్లో మహిళలకు పెద్దపీట వేసిన గొప్ప నాయకుడు జగనన్న అని, ఈరోజు ప్రతి విషయంలో మహిళలు ముందు వరసలో ఉన్నారన్నా వారు రాజకీయ సామాజిక ఆర్థిక ఎదుగుతున్నారంటే దానికి కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధి కి నిదర్శనం అని ఒకప్పుడు మహిళలు అంటే ఇంట భయటా చాలా చిన్న చూపు ఉండి వీరి పరిది అనే విధానానికి స్వస్తి చెప్పి పాలిచ్చి పెంచే వీరు పాలించడగలరు అనే ఉన్నతి స్థాయికి ఎదిగారని ఏ రంగంలో చూసిన మహిళలతే మహారాణులు గా సమాజంలో కనపడుతున్నారని మీరంతా దీనికి మన రాష్ట్రంలో పునాది వేసింది వైసీపీ ప్రభుత్వం లో జగనన్న పాలనే కనుక మహిళలు బాగుంటేనే ఓ కుటుంబం బాగుటుందని కనుక మీ మహిళలు అంతా జగనన్న పక్షాన నిలిచి రాబోయే ఎన్నికల్లో భీమిలి లో ప్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని ఇక్కడ నేను గెలిస్తే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అవుతారని ఆయన ముఖ్యమంత్రి అయితే మీరంతా బాగుంటారని పిలుపునిచ్చారు. విశాఖ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు మాట్లాడుతూ దేశంలో మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం జగనన్నే అనినాటు నుంచి నేటి వరకు సమాజంలో మహిళలను వంటింటికి మాత్రమే పరిమితం చేస్తే జగనన్న మాత్రం మహిళలే ప్రగతికి పునాదులు అంటూ అన్ని విధాలుగా ఉన్నత స్థాయికి ఎదగేలా చేసారని మహిళలకు ప్రత్యేక గుర్తింపు గౌరవం లభిస్తుంది అంటే అది వైసీపీ ప్రభుత్వంలో జగనన్న పాలనలోనే అన్నారు. అంతరం ముత్తంశెట్టి చేతుల మీదుగా పద్మనాభం మండలంలో 4వ విడత ఆసరా 10కోట్ల 90లక్షలు రూపాయల చెక్కును మహిళా లబ్దిదారు అక్కాచెల్లెళ్ళుకు అందివ్వడం జరిగింది. 4వ విడత ఆసరా పథకం ద్వారా తమ ఖాతాల్లో లబ్ది జమ చేసినందుకు సంతోషంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్ర పటానికి మహిళాలు పాలాభిషేకం చేసి జైజగన్ జై అవంతి అంటూ మళ్ళీ మీరే రావాలి నినాదాలతో హోరెత్తించారు. ప్రభుత్వ అధికారులు పద్మనాభం మండలం వైసీపీ పార్టీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం యుటిఎఫ్ సభకు తరలివెళ్ళిన ఉపాధ్యాయులు

రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త




ఆదివారం రాజమహేంద్రవరంలో యుటిఎఫ్ రాష్ట్రశాఖ ఆద్వర్యంలో ఎస్‌కె.వి.టి కాలేజీ జరిగిన ఓట్ ఫర్ ఓపియస్ సభకు అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం నుండి 102 మంది ఉపాధ్యాయులు సభకు హాజరైనట్లు యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు దాసరి పైడిమల్లి, పొట్టబోయిన రమణ తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు పి.సుబ్బారావు, టి.లక్ష్మీప్రసన్న, గౌరవ అధ్యక్షులు మిరియాల సత్యవతి, కోశాధికారి కానెం శ్రీను, పత్రికా ప్రతినిధి గొల్లగాని శ్రీను, రాష్ట్ర కౌన్సిలర్లు బీరబోయిన వెంకటలక్ష్మి, మఠం ఉదయ్, జిల్లా కౌన్సిలర్లు టి.బొజ్జయ్య, మిరియాల రమేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో గావ్‌ఛలో అభియాన్ శిక్షణ తరగతులు

జగదాంబ, జనవరి 28, ప్రభాతవార్త



బిజెపి కార్యాయంలో బిజెపి విశాఖ పట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుఉ రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో పల్లెకు దాం (గావ్‌ఛలో అభియాన్) కార్యక్రానికి సంబంధించన శిక్షణ తరగతులు ర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధు లుగా జ్యసభ ఎంపి జివిఎల్ నరసింహారవు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు విచ్చేసారు. ఈ సందర్బగా పూడి తిఉపతిరావు మాట్లాడుతూ పల్లెకు దాం (గావ్‌ఛలో అభియాన్) క్యాక్రమం ద్వారా ప్రతికార్యకర్త ఒకరోజు మొత ం 24 గంటలపాటు ఒక గ్రామంలోపర్యటించి అద గ్రామంలో బసచేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయలని పిలుపు నిచ్చారు. ఎంపి జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూకేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అనేక పథకాల ద్వారా నిధులివ్వడం జరుగుతుంన్నారు. ఒక విధంగా చెప్పాలంటే నూరు 80 శాతం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చే నిధులతోనే నడుసు ఒదన్నారు. కానీ ప్రచారం లేని కారణంగా ప్రజలకు కేంద్రప్రభ్వుమే నిధులు ఇసు ఒదనితలియడం లేదన్నారు. ఈ విషయాలను ప్రతి కార్యకర్త గ్రామాల్లోని ప్రజలకు ఇంటింటికి వెళ్ళి తెలియచేయాలన్నారు.రానున్న ఎని ్నకలలో ప్రజల మన్ననలు పొందే విధంగా పొందే విధంగా కృషి చేయాలనీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి ఎం. నాగేంద్ర, బిజెపి రాష్ట్ర సోషల్‌మీడియా ఇన్‌చార్జి ఎ.కేశవకాంత్, బిజెపిశ్రీకాకుళం జిల్లాఇన్‌చార్జి ఎన్.విజయానందరెడ్డి, బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు బుద్దలక్ష్మనారాయణ, బిజెపి రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ్ జిసి నాయుడు, బిజెపి విశాఖ పార్లమెంట్ కన్వీనర్ ఎస్ఎ రామ్మోహన్, గావ్ ఛలో అభియాన్‌జిల్లా కన్వీనర్ చల్లమంజుల, దారు అనిల్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి జె.దామోదర యాదవ్, పొలిమేర శ్రీనివాస్,ఎన్‌విఎస్ దిలీప్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరిని వరించెన్?..అంతా టెన్షన్..టెన్షన్..!

### 'పాడేరు'నియోజకవర్గ టిడిపి,జనసేన కార్యకర్తల అంతర్మధనం



శ్రీ ఎంవివి ప్రసాద్ | శ్రీమతి గిడ్డిఈశ్వరి | శ్రీ కొట్టగుళ్ళి సుబ్బారావు | శ్రీకిల్లు రమేష్‌నాయుడు | శ్రీ వంపూరు గంగులయ్య

కొయ్యూరు, జనవరి28, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలకు ఇంకా పట్టుమని మూడునెలల సమయంలో కూడా లేనందున ఇక రేపోమాపో ఎన్నికల నోటిఫికేషన్ కూడావెలువడుతుందని ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఇంకా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలఅఓ ఎవరికి టికెట్ వరిస్తుందోనని కార్యకర్తలు టెన్షన్,టెన్షన్‌గా ఎదురుచూస్తున్నారు. అసలు టిడిపి,జనసేన పొత్తులోభాగంగా పాడేరు రెండుపార్టీల్లో ఎవరి ఖాతాలోనికి వెళ్తుందోనని ఒక చర్చసాగుతుండగా, మరోవైపు ఒకవేళ టిడిపికే నియోజకవర్గాన్ని కేటాయిస్తే కనుక ఆశావహుల్లో ఎవరిని టికెట్ వరిస్తుందోనని మరికొంత ఆసక్తికర చర్చసాగుతోంది. ప్రస్తుత టిడిపి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరితో పాటు కొత్తగా తెరపైకి కిల్లు రమేష్‌నాయుడు టికెట్‌రేసులోనికి వచ్చారు. వీరికితోడు తొలినుండి జిసిసిమాజీ ఛైర్మన్ ఎంవివిప్రసాద్ టికెట్ ప్రయత్నంలో ఉండగా, ఇటీవల అరకులో నిర్వహించిన 'రా..కదలిరా'సభ నుండి తెలుగుయువత నేత కొట్టగుళ్లిసుబ్బారావు టికెట్‌ను ఆశిస్తున్న వారి జాబితాలో చేరారు. ఇందులో మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి టికెట్ తనకేనని ధీమాగా ఉన్నప్పటికీ, పార్టీ నిర్ణయం ఎప్పుడెలా ఉంటుందోనని కొంత, అలాగే అసలు నియోజకవర్గం పొత్తులో టిడిపికే ఉంటుందా?అని కొంత అంతర్మధనం చెందుతున్నట్టు కనబడుతోంది. ఇక కొత్తగా తెరపైకి వచ్చిన కిల్లురమేష్‌నాయుడు, అలాగే తొలినుండి టికెట్ ఆశిస్తున్న జిసిసిమాజీ ఛైర్మన్ ఎంవివిప్రసాద్, తెలుగుయువత నేత కొట్టగుళ్లిసుబ్బారావు ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. అయితే టిడిపి అధిష్టానం కూడా నియోజకవర్గానికి సంభంధించి అంతర్గత సర్వే నిర్వహిస్తూ ఎవరు టికెట్‌కు అర్హులో నిర్ధారించే పనిలో పడ్డట్లు కనబడుతోంది. పార్టీఅధిష్టానం నిర్వహిస్తున్న ఐవిఆర్ సర్వేలో గిడ్డిఈశ్వరి, కిల్లురమేష్‌నాయుడు పేర్లుతోపాటు 'నోటా'ను మాత్రమే ప్రస్తావించడం మిగతా ఆశావహులైన ఎంవివిప్రసాద్, కొట్టగుళ్లిసుబ్బారావు అభిమానులను కొంత కలవరపాటుకు గుర్తిచేస్తుంది. కాగా పొత్తులో జనసేనకే పాడేరు కేటాయిస్తారని ఆ పార్టీకార్యకర్తలుతోపాటు ఆ పార్టీ ఇన్‌ఛార్జి, ఏకైక ఆశావహుడు వంపూరు గంగులయ్య ధీమాతో ఉన్నారు. ఇదిలా ఉండగా పాడేరుటికెట్ టిడిపి,జనసేనలలో ఏపార్టీకి కేటాయించబడుతుందోనని, అందులో అభ్యర్ధి ఎవరై ఉంటారోనని? అధికార వైసిపి నాయకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే జనసేనకే పాడేరు కేటాయిస్తే పాడేరులో తమ గెలుపు మరింత సునాయాసమవుతుందని కూడా వైసిపి కార్యకర్తలు,నేతలు అంచనాలువేస్తూ బహిరంగంగానే అభిప్రాయపడుతుండటం గమనార్హం. మరి పాడేరుటికెట్ పొత్తులో టిడిపి,జనసేనలలో ఎవరికి దక్కుతుందో? ఎఆశావహుల్లో టికెట్ ఎవరిని వరిస్తుందో? తెలియాలంటే మరికొన్నిరోజులు ఎదురుచూడక తప్పదు.

## కూలేందుకు సిద్ధం..సిబ్బంది భయం,భయం..!

### పూర్తి శిధిలావస్థలో కొయ్యూరు జిసిసికార్యాలయం

కొయ్యూరు, జనవరి28, ప్రభాతవార్త



రేపో,మాపో కూలేందుకు సిద్ధంగా ఉన్న శిధిలావస్థలోఉన్న కొయ్యూరు జిసిసి కార్యాలయంలో విధులు నిర్వహించడానికి సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం మండలంలోని చీడిపాలెం పంచాయితీ, శింగవరంలో తహశీల్దార్ కార్యాలయంలో దగ్గరలో జిపిసిఎంసొసైటీ (జిసిసి) కార్యాలయ భవనం నిర్మించారు. మండలంలోని అన్ని డిఆర్‌డిపోలకు చెందిన కార్యకలాపాలు ఈ కార్యాలయం వేదికగా నిర్వహిస్తూ ఉంటారు. రోజూ ఎంతోకొంతమంది సేల్సుమేన్‌లు కార్యాలయానికి రాకతప్పదు. నిత్యం అధికారులు, ఉద్యోగులుతో కిటకిటలాడే కార్యాలయం పూర్తి శిధిలావస్థకు చేరుకుని, ఎప్పుడు కూలిపోతుందో? తెలియని పరిస్థితిలో ఉన్నప్పటికీ పట్టించుకునే అధికారి కరువయ్యారు. కార్యాలయ మరమ్మతుల నిమిత్తం నిధులు విడుదల చేయాలని కార్యాలయసిబ్బంది పలుమార్లు పలువురు ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను కోరినప్పటికీ ఫలితం లేకపోయింది. ఇంతవరకు పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇప్పటికైనా సంభంధిత ఇంజనీరింగుశాఖ ఉన్నతాధికారులు స్పందించి, జిసిసి కార్యాలయ భవన మరమ్మతుల నిమిత్తం నిధులు విడుదల చేయాలని కార్యాలయసిబ్బంది కోరుతున్నారు.

## బిపిఎంఎస్‌కు మద్దతివ్వండి...జెసిఎం నాయకులు సాగర్..


### ఈ నెల 30న నేవల్‌డాక్ యార్డు వెరిఫికేషన్ ఎన్నికలు ..

విశాఖపట్టణం, జనవరి 28, ప్రభాతవార్త

నేవల్‌డాక్‌యార్డు వెరిఫికేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే గుర్తింపు పొందిన ఐఎన్‌సిఇయు, ఎన్‌సియు యూనియన్‌లు ఉండగా మరో రెండు యూనియన్లు గుర్తింపు కోసం పోటీ పడుతున్నాయి. వీటిలో ఐఎన్‌సి మజ్దూర్ సంఘ్ (బిపిఎంఎస్) కూడా ఈ ఎన్నికల బరిలో నిలిచినట్టు యూనియన్ నాయకులు సాగర్ తెలిపారు. కార్మికులకు ఓటి ఆన్ హెచ్‌ఆర్‌ఏ కోసం ఇప్పటికే రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నర్సింహరావు ద్వారా పార్లమెంట్‌లో ఈ సమస్యను ప్రస్తావిస్తున్నట్టు ఆయన తెలిపారు. పదవీ విరమణ పొందిన అనేక మందికి పూర్తి పెన్సన్ వచ్చేలా బిపిఎంఎస్ చేసిన కృషి ఫలించినట్టు ఆయన తెలిపారు. శని, ఆదివారాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో జెసిఎం నాయకులు సాగర్ పాల్గొని మాట్లాడారు. నేవల్‌డాక్‌యార్డులో ఉన్న రెండు యూనియన్లు నిరర్ధకంగా మారినట్టు తెలిపారు. కార్మికులకు ఉపయోగపడే పని చేయడంలో ఈ రెండు యూనియన్లు విఫలమవుతున్నట్టు ఆయన తెలిపారు. డాక్‌యార్డులో మూడో ప్రత్యాయంగా బిపిఎంఎస్ రావడం ద్వారా డాక్‌యార్డులో అనేక సమస్యలకు ఫుల్‌స్టాప్ పడుతుందన్నారు. ఐఎన్‌సిఇయు, ఎన్‌సియు రెండు యూనియన్లు కలసి బిపిఎంఎస్‌పై దాడి చేయడాన్ని బిపిఎంఎస్ ఖండిస్తుందన్నారు. నేవల్‌డాక్‌యార్డులో మూడో ప్రత్యాయంగా బిపిఎంఎస్ వస్తే కార్మికులు సమస్యలు పరిష్కార దిశగా పనిచేస్తామన్నారు. మూడో ప్రత్యాయంగా బిపిఎంఎస్ రావడం కార్మికులకు నష్టం అంటూ ఈ రెండు యూనియన్లు కార్మికులకు తప్పుదోవ పట్టిస్తుందన్నారు. ఐఎన్‌సి మజ్దూర్ సంఘ్ బలమైన శక్తిగా ఎదిగించాల్సిన బాద్యత ప్రతి కార్మికునిపై ఉందన్నారు. ఎన్నో సమస్యలు పరిష్కారం కాకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని, వాటిపై పోరాడే పటిమ ఈ రెండు యూనియన్‌లకు లేకుండా పోయిందన్నారు. ఆయా యూనియన్‌లలో పటిష్టమైన నాయకత్వం లేదని, నాయకత్వలోపంతో ఉన్న యూనియన్‌లను ఎన్నుకునే కంటే పటిష్టమైన నాయకత్వంతో పాటు కేంద్ర ఫెడరేషన్‌లతో తత్‌సంబందాలు నెరపుతున్న బిపిఎంఎస్‌తోనే కార్మికులకు మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఎనిమిదో వేతన సంఘాన్ని వేయాలన్న డిమాండ్ కూడా బిపిఎంఎస్ ఇప్పటకే కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన తెలిపారు. నేవల్ యాజమాన్యంతో చర్చించే సత్తాఉన్న బిపిఎంఎస్ ట్రేడ్‌యూనియన్‌కు కార్మికులు బలవర్ధకమైన మద్దతును అందించి బావితరాలకు మంచి నాయకత్వం అందించాలని బిపిఎంఎస్ నాయకులు కోరుతున్నారు.

## జగన్‌రెడ్డి అహంకారానికి, వైఎస్సార్సిపి అరాచక పాలనకు స్వస్తి

### టిడిపి భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోరాడ రాజుబాబు



సింహాచలం జనవరి 28 ప్రభాతవార్త

జగన్‌రెడ్డి పాలనకు రాష్ట్రంలో కౌంట్‌డౌన్ మొదలైంది, ఇక మిగిలింది 74 రోజులు మాత్రమేనని వస్తే దురా గతాలకు ప్రజాకోర్టులో పడే సమయం అసన్నమైందని భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోరాడ రాజుబాబు వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఎన్నికల కు తాము సిద్ధంగా ఉన్నాము అని జగన్‌మోహన్‌రెడ్డి చెబుతుంటే మరోవైపు ప్రజలు కూడా తమను ఓడించేం దుకు సిద్ధంగా ఉన్నారని జగన్‌రెడ్డి అహంకారానికి, వైసిపి అరాచకపాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు అంతా సిద్ధమయ్యారన్నారు. వీరికి తోడు చెల్లమ్మ షర్మిల కూడా అంత:పుర రహస్యాలను బయటపెడుతుందని ఇక జగన్‌మోహన్‌రెడ్డికి పోయేకాలం దగ్గర అయిందని అన్నారు.టిడిపి హయంలో ఇసుక ఉచితంగా ఇస్తే ఈ ప్రభుత్వంలో సామన్యులకు అందనంత ధరకి, చేరిపోయిందని,, వైసిపి పాలన రాష్ట్రం 20 సంవత్సరాలు వెనుక వెళ్ళిపోయిందని, ఒకప్పుడు 200 ఉన్న విద్యుత్ బిల్లులు ఇప్పుడు 5 రెట్లు పెరిగాయని, వైకాపా నాసిరకం మద్యం వలన 30000 మంది మరణించగా, 35 లక్షలుపైగా అస్పత్రులు పాలయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో 98వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం, వార్డు అధ్యక్షులు పంచదార్ల.శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు సిరిపురపు.సురేష్, ధర్మ, రాజు, గోపాల్ పాల్గోన్నారు.

## జగనన్న పిలుపుతో విజయమే లక్ష్యంగా పనిచేయండి: మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు



అరకులోయ, జనవరి 28, ప్రభాతవార్త

రాష్ట్రంలో రానున్న రోజుల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త విజయమే లక్ష్యంగా పనిచేయాలని వైసిపి అరకులోయ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి ఆశావాహి, మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంకు కార్యకర్తలు సిద్ధం కావాలని, సీఎం పిలుపుతో ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలన్నారు. భీమిలి సంగివలస వద్ద జరిగిన బహిరంగ సభకు అశేష జనం తరలివచ్చారని, ప్రజలంతా వైసిపి వైపే ఉన్నారని ఆయన చెప్పారు. వైసిపి హాయంలో అమలైన సంక్షేమ పథకాలు కొనసాగాలన్న, కొత్త పథకాలు రావాలన్నా జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. ఏజెన్సీలో నాటి నుండి నేటి వరకు గిరిజనులు వైసీపీకి మద్దతు తెలిపారని, గిరి సంక్షేమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద పీఠ వేశారని తెలిపారు. రానున్నది ప్రజా సంక్షేమ పాలనని, ప్రజలందరూ వైసిపికి తమ ఓటుతో మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో తాగునీరు, రహదారులు, వంతెనలు, సెల్ టవర్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన ఈ సందర్భంగా తెలియపరిచారు. ప్రజలందరూ టిడిపి చెప్పే మాయ మాటలను నమ్మే స్థితిలో లేరని, సంక్షేమానికి మద్దతు నిస్తారన్న నమ్మకం ఉందని అన్నారు. అరకులోయ నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగరడం ఖాయమని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు గ్రూప్-2 స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ

### గిరిజాగృతి అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేత

అరకులోయ, జనవరి 28, ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రం లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల లో ఆదివారం అరకులోయ, డుంబ్రిగూడ, అనంతగిరి మండలాలకు చెందిన గిరిజన పేద విద్యార్థులకు గిరి జాగృతి అసోసియేషన్ గ్రూప్ 2 స్టడీ మెటీరియల్‌లను ఉచితంగా అందజేసింది. దీనిలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్బి దయానిధ చేతుల మీదుగా గిరిజాగృతి అసోసియేషన్ సభ్యులు సుమారు 300 మంది పేద విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజాగృతి అసోసియేషన్ అధ్యక్షుడు మోరి సింహాచలం మాట్లాడుతూ గిరిజన పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవాలన్న ఉద్దేశంతో గ్రూప్ 2 స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేయడం జరిగిందని అన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిజాగృతి అసోసియేషన్ పేద విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఎటువంటి కష్టం వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యార్థులు ఉచిత స్టడీ మెటీరియల్ సద్వినియోగపరచుకొని, తమ లక్ష్యాలను చేరుకోవాలని దిశా నిర్దేశం చేశారు, బహుజన్ టీచర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరరావు మాట్లాడు తూ గిరిజన పేద విద్యార్థులు కష్టపడి చదవాలని, అంబేద్కర్ స్ఫూర్తి ఆశయ సాధనాలను దృష్టిలో పెట్టు కొని, పట్టుదల కృషితో ముందుకెళ్లాలన్నారు. యువత పట్టుదలతో, కృషితో చదివితే సాధించలేనిది ఏదీ లేదని, గిరి అసోసియేషన్ ఉచిత స్టడీ మెటీరియల్ చదువుకొని ఎందరో గిరిజన పేద విద్యార్థులు గతంలో ముందుకు వెళ్లారని, క్రమశిక్షణతో చదువును అభ్యసించాలని, ప్రయత్నిస్తే లక్ష్యాన్ని తప్పకుండా చేదించి గమ్యాన్ని చేరవచ్చని ఆయన అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఏహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దయానిధి మాట్లాడుతూ గిరి జాగృతి అసోసియేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ఎంతోమంది పేద విద్యార్థులకు మేలు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన పేద విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం గొప్ప విషయమని, అందులో తాను పాలుపంచుకోవటం ఎంతో ఆనందంను కలిగించిందని తెలిపారు. గిరి జాగృతి అసోసియేషన్ చేపట్టే ఇటువంటి మంచి కార్యక్రమాలకు తాను కూడా ముందుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరి జాగృతి అసోసియేషన్ సభ్యులు, భీమిడి దమ్ము నాయుడు, ఆనంద్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆ రహదారికి మరమ్మతులు చేపట్టండి : గ్రామస్తులు డిమాండ్

నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



గ్రామానికి సక్రమమైన రహదారి మార్గం లేక మరమ్మత్తులు గురైన రహదారిని నిర్మించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు తక్షణమే స్పందించి కూలిపోయిన కల్వర్టు పనులను చేపట్టి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని టిడిపి నాయకులు సర్పంచ్ పెదపూడి శంకర్రావు కోరారు. మండలంలోని అమలాపురం నుండి వేంపాడు వెళ్లే రహదారిలో కల్వర్ట్ 3నెలల క్రితం భారీ వర్షాలకు కూలిపోయిందని అప్పటినుంచి ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కల్వర్టు సక్రమంగా లేకపోవడం వలన వర్షం పడితే రహదారి మునిగిపోయి మార్గం లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఇంత వరకు అధికారులు గాని ప్రభుత్వం కానీ ఎవరు పట్టించుకోలేదని వెంటనే ఈ కల్వర్ట్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామ శాఖ టీడీపీ అధ్యక్షులు గోవిందరావు టీడీపీ నాయకులు అప్పలరాజు, సత్తిబాబు, రాజు, కాసులు కల్వర్టును పరిశీలించి డిమాండ్ చేశారు.

## తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్

### ఏ.పి.ఈ.ఆర్.సి. ప్రజాభిప్రాయ సేకరణ

నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

విద్యుత్ చార్జీల (టారిప్)పై ఈ నెల 29వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏ.పి.ఈ.ఆర్.సి) వారు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం సర్కిల్ పర్యవేక్షక ఇంజనీరు ఎల్ మహేంద్రనాద్ పేర్కొన్నారు. ఏ.పి.ఈ.ఆర్.సి. చైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి, సభ్యులు ఠాకూర్ రాంసింగ్ (మెంబర్ టెక్నికల్), పి.వి.ఆర్.రెడ్డి (మెంబర్ ఫైనాన్సు) పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ సంస్థలు ఏ.పి.ఈ.ఆర్.సి.కి సమర్పించిన 2024-25 ఆర్థిక సంవత్సరానికి అమలు చేయనున్న వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఎఆర్ఆర్), బహుళ వార్షిక కాల వ్యవధి 2024 నుంచి 2029 నియంత్రణ కాలానికి సంబంధించి నెట్వర్క్ ఆదాయ అవసరాల నివేదికలపై విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జనవరి 29, 30, 31, ఫిబ్రవరి 1వ తేదీల్లో ఉదయం 10.30గంటల నుంచి 1.00 గంట వరకు, 2గం.ల నుంచి సాయంత్రం 4.30గం.ల వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సీ అధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ, ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఏ.పి.ఈ.ఆర్.సి. ప్రతి రోజు ఏపీట్రాన్స్‌కో, ఏపీజెన్కో, మూడు విద్యుత్ పంపిణీ సంస్థల టారిఫ్ ఫైలింగ్‌కు సంబంధించిన అభిప్రాయాలను విశాఖ నుంచే స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిప్రాయాలు చెప్పదలుచుకున్నవారు విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం ఎస్ఈ ఆఫీస్ జోన్-1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఆఫీస్ అడ్రస్-గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా, విద్యుత్ శాఖ భవన్, విశాఖపట్నం నందు జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఆఫీస్ అడ్రస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏపీఈపీడీసీఎల్, రామమూర్తి పంతులు పేట, కంచరపాలెం, విశాఖపట్నం డివిజన్ కార్యాలయం నందు జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఆఫీస్ అడ్రస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏపీఈపీడిసిఎల్, 33/11 కె.వి.మధురవాడ సబ్ స్టేషన్ దగ్గర, విశాఖపట్నం డివిజన్ కార్యాలయం నందు అనకాపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఆఫీస్ అడ్రస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏపీఈపీడీసీఎల్, నిదానం దొడ్డి, గవరపాలెం, ఏపీఈపీడీసీఎల్, అనకాపల్లి డివిజన్ కార్యాలయం నందు కశింకోట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఆఫీస్ అడ్రస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏపీఈపీడీసీఎల్, ఎన్.హెచ్ 16, బి.పి.సి.ఎల్. పెట్రోల్ బంక్ ఎదురుగా, కశింకోట డివిజన్ కార్యాలయం నందు నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఆఫీస్ అడ్రస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏపీఈపీడీసీఎల్, ఆర్.సి.ఎం హైస్కూల్ ఎదురుగా, పెద బొడ్డేపల్లి, నర్సీపట్నం డివిజన్ కార్యాలయం నందు పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఆఫీస్ అడ్రస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏపీఈపీడీసీఎల్, కొత్త పాడేరు, పాడేరు డివిజన్ కార్యాలయం నందు పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు అభిప్రాయాలను తెలియచేసేందుకు ఏ.పి.ఈ.ఆర్.సి.వద్ద ముందుగానే పేర్లు నమోదు చేసుకున్నవారి అభిప్రాయాలు తెలిపిన తరువాత, పేర్లు నమోదు చేసుకోనివారు కూడా విద్యుత్ నియంత్రణ మండలి వారి అనుమతితో అభిప్రాయాలు తెలియ చేయవచ్చన్నారు. బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తారని పర్యవేక్షక ఇంజనీరు ఎల్.మహేంద్రనాద్ తెలిపారు. క్రింది ప్రత్యక్ష ప్రసార లింక్ ద్వారా కూడా పాల్గొనవచ్చని హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఏపిఈఇస్ట్రన్‌పావర్.కమ్, /ఏపిఈఆర్సీపబ్లిక్‌హియరింగ్ ఈ విషయాన్ని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక సబ్‌స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ ఆదివారం తెలిపారు.



మండలంలోని రాజయ్య పేటలో జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా పలు కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేస్తున్న ఎండిఓ వి.శ్రీనివాసరావు, జెడ్పిటిసి గోసల కాసులమ్మ, సర్పంచ్ పిక్కి అప్పలనర్స, ఎంపిటిసి పిక్కి సత్తయ్య, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ తదితరులు ఉన్న దృశ్యం...( నక్కపల్లి, ప్రభాతవార్త)

## ఆలయ నిర్మాణానికి సహకరించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు....



నక్కపల్లి,జనవరి 28, ప్రభాతవార్త

మండల కేంద్రమైన నక్కపల్లి పట్టణంలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న చేనేత కాలనీలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతున్న శ్రీ విఘ్నేశ్వర ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా ధ్వజ స్తంభానికి గాను కొంత ఇత్తడి తొలగించేందుకు ఆర్యవైశ్య సంఘం స్థానిక నాయకులు కొత్త గణేష్ కుటుంబం రూ.10116 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. నిర్మాణం కోసం ముందుకొచ్చిన ఆలయ కమిటీ సభ్యులు బద్రి మామిడి వరహాల బాబు, మహేష్, త్రిమూర్తులు, వెంకటరమణ, రాజబాబు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్మాణ నాణ్యతపై అనిత ఆగ్రహం

నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, ఎస్ రాయవరం మండలం లోని మత్స్యకారగ్రామమైన రేవుపోలవరంలో నూతనంగా నిర్మితమవుతున్న పాఠశాల నిర్మాణ నాణ్యతపై టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. శనావారం సాయంత్రం ఆమె రేవుపోలవరంలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించిన ఆమె పాఠశాల నిర్మాణానికి వాడుతున్న సముద్రపు ఇసుకను పరిశీలించి ఇటువంటి ఇసుకతో నిర్మాణం చేస్తే భవనం పటిష్టత ఏవిధంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో కొండచరియల్లో పాఠశాల నిర్మించి, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. విద్యార్థులకు అందుబాటులో లేకుండా పాఠశాల నిర్మిస్తే ఎలా రాగలరని ఆమె ప్రశ్నించారు. నాణ్యత లేని మెటీరియల్ తో స్కూల్ బిల్డింగ్ నిర్మించి, దోచుకుంటున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నెహ్రూ యువ కేంద్రం జిల్లా సలహా మండలి సభ్యులుగా పాంగి మత్స్య కొండబాబు నియామకం

పాడేరు,జనవరి28,ప్రభాతవార్త



నెహ్రూ యువ కేంద్రం(ఎన్.వై.కే )జిల్లా సలహా మండలి సభ్యులుగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు నియమితులయ్యారు, ఆదివారం నెహ్రూ యువ కేంద్రం కేంద్ర డైరెక్టర్ జనరల్ నితీష్ కుమార్ మిశ్రా అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పాంగి మత్స్య కొండబాబునీ పలువురు బీజేపీ బీజేవైఎం నాయకులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం పాంగి మత్స్య కొండబాబు మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్‌కి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరికి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణకి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్, చైర్మన్‌గా వుండే ఈ జిల్లా సలహా మండలి కమిటీలో తనకు బాధ్యత రావటం సంతోషంగా ఉందన్నారు, విద్య, సంస్కృతి పరిరక్షణ, సామజిక సేవా కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చెయ్యటం ఈ కమిటీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పట్టణ మరియు గ్రామాల్లో ఉన్న క్రీడా కారులను ప్రోత్సహిస్తూ యువజన సంఘాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. వీరికి బీజేపీ రాష్ట్ర నాయకులు కురుస ఉమా మహేశ్వర రావు, కురుస పార్వతమ్మ, మఠం శాంత కుమారి, బీజేపీ జిల్లా నాయకులు పాంగి రాజారావు, సల్ల రామకృష్ణ,కూడ కృష్ణ రావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ సెమిస్టర్ -1 కౌన్సిలింగ్ తరగతులు ప్రారంభం

పాడేరు, జనవరి28, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ స్టడీ సెంటర్ అధ్యాయన కేంద్రం-128 ద్వారా 2023 ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు పొందిన బిఏ విద్యార్థులకు డిగ్రీ సెమిస్టర్-1 కౌన్సిలింగ్ తరగతులు ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 4న, 11న, 25, అలాగే మార్చి 3న తరగతులు నిర్వహించనున్నామనీ ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.వనుము చిట్టి అబ్బాయి కోరారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ట్యూషన్ ఫీజులు, సెమిస్టర్ 3,5 పరీక్ష ఫీజులు ఈనెల 31వ తేదీ వరకూ గడువు పొడిగించారు. అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ ఎ.మురళీధరరావు తెలిపారు. ట్యూషన్ ఫీజులు, పరిక్ష ఫీజులు ఆన్లైన్ ద్వారా కట్టాలన్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం అడిషన్న బి.ఎ, బి.కాం, బి.ఎస్సీ గ్రూప్‌లలో చేరేందుకు ఈనెల 31లోగా గడువు ఉందన్నారు. వెబ్ సైట్ ద్వారా అప్లికేషన్ డౌన్‌లో చేసుకొని అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. ఇంటర్, ఐటి ఐ,డిప్లొమా, పాలిటెక్నిక్, ఓపెన్ ఇంటర్ విద్యార్హత కలిగి ఉండాలన్నారు. ఇతర వివరాలకు 9490458695, 7382929728 లేదా 9494372020 సెల్ నంబర్లను విద్యార్థులు సంప్రదించాలని ప్రిన్సిపాల్ డా.చిట్టి అబ్బాయి సూచించారు.

## ప్రజా కోర్టులో వైసీపీకి శిక్ష తప్పదు

### అరకు పార్లమెంట్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, జనవరి28, ప్రభాతవార్త



ప్రజా కోర్టులో వైసీపీకి శిక్ష తప్పదు ప్రజలకు వైసీపీ ప్రభుత్వనికి యుద్ధం మొదలైందని అరకు పార్లమెంట్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి కిడారి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా కోర్టులో వైసీపీకి శిక్ష తప్పదు ప్రజలకు వైసీపీ ప్రభుత్వానికి యుద్ధం మొదలైందని వైసీపీ ప్రభుత్వ అరాచకా పాలనకు స్వస్తి పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మోసపురిత జగన్ రెడ్డి ప్రజలకు మోసం చేయడానికి మళ్ళీ ప్రజలోకి వస్తున్నారని సంక్షేమ పథకాలన్ని కూడా నిరుపేద ప్రజలకు అందకుండా చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడిగా రాష్టంలో రాబోయే ఎన్నికలో వైసీపీ ప్రభుత్వనికి ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి ప్రభుత్వన్ని ఏర్పాటు చేసి రామరాజ్యం రావాలని ప్రజలు కోరుకుంటూన్నారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, పెదబయలు మహిళ అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ, టీడీపి నాయకులు జంపరంగి తిరుపతి, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 30న పాడేరులో సర్పంచుల నిరసన దీక్ష



పాడేరు, జనవరి 28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మణికంఠ లాడ్జి సమీపంలో ఈ నెల 30న (మంగళవారం) సర్పంచుల సంఘం అధ్వర్యంలో సర్పంచుల నిరసన దీక్ష కార్యక్రమం పాడేరు నియోజకవర్గం సర్పంచుల సంఘం అధ్యక్షులు కొట్టగుళ్ళి ఉషారాణి అధ్యక్షతన జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు బొర్రా నాగరాజు, టీడీపీ సీనియర్ నాయకులు కొట్టగుళ్ళి సుబ్బారావు హాజరుకానున్నారు. జిల్లాలోని ఉన్న సర్పంచుల విధులు, నిధులు బాధ్యతలు గూర్చి రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాడేరు నియోజక వర్గం సర్పంచుల సంఘం అధ్యక్షులు కొట్టగుళ్ళి ఉషారాణి కోరారు. సర్పంచుల నిరసన దీక్షలో ఏజెన్సీలో ఉన్న సర్పంచులు విడిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుకు నియోజకవర్గం సర్పంచుల సంఘం అధ్యక్షులు, కొంతిలి సర్పంచ్ అర్.రమేష్ పాల్గొన్నారు.

## 1997-98 పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా సమ్మేళనం

గాజువాక, జనవరి28, ప్రభాతవార్త



గాజువాక పెదగంట్యాడ నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997 - 98లో పదో తరగతి చది విన పూర్వ విద్యార్థులు ఆదివారం యారడ అగ్రిగోల్డ్ పార్కులో 25సం.లు పూర్తయిన సంబంధం సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా సమ్మేళనం అయ్యారు. తొలుత వారితో కలిసి చదువుకుని మృతి చెందిన విద్యార్థుల ఆత్మలకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా విద్యార్థులకు తమవంతు సహ కారం అందించాలని పూర్వ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటలు పాటలు వినోద కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. పాఠశాలలో ఆనాటి మధుర స్మృతులను నెమరవెసుకొని ఉల్లాసంగా గడిపారు. పితాని నాగరాజు, ఈశ్వరరావు, మహమ్మద్ వల్లి, గోవింద్, బోగేష్, వెంకటేష్, సత్యనారాయణ, గోందేశి అరుణ, వెంకటలక్ష్మి, ద్రౌపతి, పుష్ప, రేణుక, అప్పలరాజు, మద్దిరాజు, వీరాస్వామి, రామిరెడ్డి, తులసిరామ్, ఉమా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మారికవలస తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జనవరి 28, ప్రభాతవార్త

29న సోమవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గంటల వరకు మారికవలస సబ్ స్టేషన్ నందు గల 11కేవి ఇండస్ట్రియల్ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం మారికవలస జం, మారికవలస గ్రామం, బిస్లరీ వాటర్ కంపెనీ, బోరవానిపాలెం, మారికవల్స జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ, డంపింగ్ యార్డ్, బోరవానిపాలెం, డ్రైవర్స్ కాలనీ, జెకె లేఅవుట్, టోయోటా షోరూమ్, కొత్త పరదేశిపాలెం, పాత పరదేశిపాలెం, తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## ఫిబ్రవరి నుంచి ఉపమాకలో బచ్చల మల్లి సినిమా షూటింగ్ : సినీ దర్శకుడు బి.సుబ్బు





నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

హాస్య మూవీస్ బ్యానర్‌పై అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న బచ్చలమల్లి సినిమా షూటింగ్2వ షెడ్యూల్ నక్కపల్లి మండలం ఉపమాక, నక్కపల్లి పరిసర గ్రామాలలో జరుగుతుందని డైరెక్టర్ బి.సుబ్బు స్థానిక విలేకరులకు తెలిపారు. ఉపమాక పరిసర గ్రామాలలో చిత్రం టెక్నికల్ బృందంతో కలిసి శనివారం ఆయన పర్యటించారు. కొన్ని ఆధ్యాత్మిక, యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు నక్కపల్లి నూకాలమ్మ ఆలయం, ఉపమాక ఆలయ పరిసరాలు అనువుగా వున్నట్టు చిత్ర యూనిట్ గుర్తించింది. ఫిబ్రవరి నెల మూడోవారం నుంచి ఈ ప్రాంతంలో సినిమా రెండవ షెడ్యూల్ షూటింగ్ జరుగుతుందని డైరెక్టర్ సుబ్బు చెప్పారు. తమ పూర్వీకుల స్వగ్రామమైన ఉపమాకలో సినిమా షూటింగ్ చేయాలనుకుంటున్నానని చెప్పారు. ఈ చిత్రానికి రాజేష్ దండా నిర్మాతగా, రిచర్డ్ నాథన్ కెమెరా మెన్‌గా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది దసరాకు బచ్చల మల్లి సినిమాను విడుదల చేస్తామని దర్శకుడు సుబ్బు చెప్పారు.

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం....

నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



నక్కపల్లిలో జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివదత్ బోడపాటి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించి కార్యాలయం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా శివదత్తు జనసేన పార్టీ నుంచి వివిధ కమిటీలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ సభ్యులతోపాటు నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులను ఘనంగా సత్కరించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జనసైనికులందరికీ శివదత్తు సైనికుల రానున్న రోజుల్లో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, పల్లె దుర్గారావు, ఉమ్మిడి సంజీవరావు, పాము గణేష్, బాబూరావు మాస్టర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవవరపు రఘు, పక్కుర్తి కృష్ణ, ఆచంట దొర, యుగదాసు నానాజీ, వెలగా సుధాకర్, పప్పల శివ, సింగపురి శ్రీను, వెలమకాయల శ్రీను, మాకినీడి చిట్టిబాబు, పిక్కి స్వామి, గబ్బర్‌సింగ్, చంద్రరావు, గోవిందు, మహేష్, జగన్నాధరావు, పులి సత్తిబాబు, మత్తి కార్తీక్, గణేష్, రాజు బంగారి,రాము, నాగరాజు, చిన్నా, సాయి, తులసి, సూరిబాబు, యేసు, రాము తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం-ధ్యానంతో ఏకాగ్రత

### పెదబోదుగల్లం హైస్కూలులో చిన్నారులకు యోగాతరగతులు



నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

స్థానిక మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో ఆదివారం ఉదయం విద్యార్థులకు యోగా, ప్రాణాయామంపై శిక్షణ ఇచ్చారు. ప్రముఖ యోగా టీచరు డి.రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తరగతులలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు పాల్గొని చిన్నారులకు యోగాపై అవగా హన కల్పించారు. అనంతరం యోగా టీచరు రాంబాబు అనే ఆసనాలను వేయించారు. ఆదివారం సెలవు దినంకావడంతో క్రీడా ప్రాంగణమంతా యోగాసనాలతో కళకళలాడింది. చక్కటి ఆరోగ్యం, చురుకుదనానికియోగా ఎంతో అవసరమని, ధ్యానంవలన ఏకాగ్రత పెరుగుతుందన్నారు. యోగా అభ్యసన సమయంలో తీసుకోవలసిన ఆహారపుటలవాట్లపై మాట్లాడుతూ పోషక విలువలుతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. లేలేత సూర్యకిరణాలు శరీరంపై పడుతున్నవేళ సూర్యనమస్కారాలను చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచి జరుగుతుందన్నారు. ఆదివారం పాఠశాల ఆవరణలో పెద్దఎత్తున చేపట్టిన సూర్యనమస్కారాలు ఉత్సాహంగా సాగాయి.దైనందిన జీవితంలో ప్రతీ విద్యార్థికీ యోగా ఒక సాధన కావాలన్నారు. కనీసం ఒక గంట యోగాభ్యసనం అవసరమని అన్నారు. శ్వాసమీద ధ్యాస, భస్త్రిక ప్రాణాయామం చేయడంవలన ఊరితిత్తుల సమస్యల దూరమవుతాయన్నారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యోగా తరగతులు

నక్కపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



స్థానిక మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో ప్రముఖ యోగా టీచర్ దవరశింగి రాంబాబు ఆధ్వర్యంలో యోగా తరగతులను నిర్వహించారు. పాఠశాల హెచ్.ఎమ్. చోడిశెట్టి సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ తరగతులను నేటినుండి పదిరోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. యోగా టీచర్ రాంబాబు, తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు విద్యార్థుల మానసిక స్థాయికి అనుగుణంగా వివిధ ఆసనాలను సులభమైన పద్ధతిలో నేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంనుండే పిల్లలు యోగాసనాలను నేర్చుకోవడంవలన చక్కటి ఆరోగ్యం కలుగుతుందన్నారు. తాడాసనం, గోముఖాసనం, పవనముక్తాసనం, భుజంగాసనంలతోపాటు ప్రాణాయామంపై శిక్షణ నిచ్చారు. పిల్లల నుండి మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.ఫల్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పోలింగ్ స్టేషన్లో ఏజెంట్లు ఏర్పాటు....



నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో అన్ని పోలింగ్ స్టేషన్లో ముందస్తుగా ఏజెంట్లను ఏర్పాటు చేస్తున్నామని అందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. పాయకరావుపేట నియోజక వర్గం పరిధిలో ఉన్న 292 పోలింగ్ బూతుల్లో ఇప్పటినుంచి ఏజెంట్లు గా ఓటరు జాబితా ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని ఎవరైతే ఎంపిక అవుతారో ఆయా ఏజెంట్లు నూతన ఓటరు చేర్పింపు కార్యక్రమంలో కూడా పనిచేయాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు పిసిసి అధ్యక్షులు షర్మిలమ్మ నిర్ణయాల మేరకు ముందడుగు వేయాలని కోరారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు ప్రగడ చక్ర రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే.బుజ్జి ఉన్నారు.

## మెళకువలు పాటించండి... ప్రమాదాల బారిన పడకండి: ఏఈ కృష్ణ

### అట్టహాసంగా విద్యుత్ కార్మికుల దినోత్సవం....

నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలకువలు పాటిస్తూ పని చేస్తే ఎటువంటి ప్రమాదాలకు గురికామని స్థానిక సబ్‌స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ కోరారు. విద్యుత్ కార్మికుల దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని నక్కపల్లి శ్రీ నుకాంబికా ప్రైవేట్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు సంఘ నాయకులు సారధ్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా విద్యుత్ కార్మికులు పట్టణంలోని ర్యాలీ నిర్వహించి స్థానిక 50 పడకల ఆసుపత్రిలో 300 మంది ఓపిలో రోట్లు పళ్ళు పంపిణీ ఇదే కాకుండా నక్కపల్లి కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు.



నక్కపల్లి మండలంలో ప్రమాదాల రీత్యా మృతి చెందిన సభ్యులకు నివాళులర్పించారు. అనంతరం సుబ్బిరామి రెడ్డి కళ్యాణ మండపం లో థామస్ ఆల్వా ఎడిషన్ చిత్ర పటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఏఈ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఎలక్ట్రికల్ సిబ్బందితో ప్రతి ఒక్కరు విద్యుత్తుకు సంబంధించి ఎటువంటి పనులు చేసిన ముందస్తు సమాచారం అందజేసి పనిచేస్తే మంచిదని అన్నారు. విద్యుత్‌ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి దాని ఆదా ఏ విధంగా చేయాలి అనేది వినియోగదారులకు తెలియజేయవలసిన అవసరం అందరి పైన ఉందని అన్నారు. ప్రమాదకరమైన వృత్తిని, ఈ వృత్తిలో మెలకువలు పాటిస్తే ప్రమాదాల బారిన పడకుండా ఉపయోగ ఉంటుందని, మన కుటుంబాలు మనపై ఆధారపడి ఉంటాయని దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారిని వై.లక్ష్మి నారాయణ (ఎడీఈ) మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు ఎప్పుడు అండగా ఉంటామని చెప్పారు. షాప్, బోర్‌వెల్స్, నిర్వహణ కమిటీ అధ్యక్షులు పొన్నాడ ప్రభాకర్, కార్యదర్శి కొల్నాటి సాయి, నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో ఈగల శ్రీను, తుమ్మల శ్యామ్ కిషోర్, మిరియాల అప్పారావు యూనియన్ సభ్యులు ఉన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

# విజయనగరానికి పూర్వవైభవం

## చిరకాల స్వప్నం సాకారానికి మార్గం -విజయనగరంలో ఐదు సంవత్సరాలలో 70వేల ఉద్యోగాలు కల్పించవచ్చు : గేదెల శ్రీనుబాబు

## విజన్ ఆవిష్కరించిన పల్సస్ సీఈవో డా.గేదెల శ్రీనుబాబు



విజయనగరం, జనవరి 28, ప్రభాతవార్త.

విజయనగరం జిల్లాకి పూర్వవైభవం తీసుకురావడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని పల్సస్ సీఈవో డా.గేదెల శ్రీనుబాబు భరోసా ఇచ్చారు. విజయనగరం జిల్లా కేంద్రంలో 10 వేల మంది రైతులతో నిర్వహించిన సదస్సుకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మజ్జి అప్పారావు, రొంగాలి రామారావు, రౌతు గోపి, లంక గాంధీ, అనేపు రామకృష్ణ, మామిడి శ్రీకాంత్, కొండాల గణేష్, లోలుగు రాజశేఖర్ సూరంగి మోహనరావు, శానపు జోగినాయుడు, గంట్యాడ మోహనకుమార్, సేపన శ్రీను, తదితరులు హాజరు అయ్యారు. సదస్సుకి ముందు విజయనగరం లో జక్షన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఎడ్లు బండ్ల పై భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆదర్శ రైతులను, రైతు సంబంధించిన అధికారులు చిరు సన్మానం చేశారు. ఒకప్పుడు గంగలా పారే నదులు.. పచ్చని పంట పొలాలతో ఆంధ్రప్రదేశ్ కే మణిహారంగా నిలిచేది. విజయనగరం కాలప్రవాహంలో విజయనగరం తన ప్రాభవం కోల్పోయింది. సహజవనరుల నిరుపయోగం కావడంతో ప్రజలు వలస బాట పట్టారు.

### స్థానిక స్వరం గేదెల శ్రీనుబాబు...

ఉత్తరాంధ్ర ఉనికిని చాటింది పల్సస్ సీఈవో గేదెల శ్రీనుబాబు. వెనుకబాటు తనానికి కారణం ఎవరంటూ నిలదీశారు. ప్రజల మనోభావాలను ప్రతిధ్వనించే స్థానిక గొంతు గేదెల శ్రీనుబాబు. ఉత్తరాంధ్ర పై పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. సమృద్ధిగా ఉన్న సహజ వనరులు, మానవ వనరులను ఉపయోగించుకుంటే విజయపథంలో పయనించాల్సిన విజయనగరం ఇలా విషాదాల నగరంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. నదులు ఎలా కనుమరుగయ్యాయని నిలదీస్తున్నారు. అందు బాటులో ఉన్న భూమిలో 50శాతం సాగుకు దూరం అవ్వడానికి కారణాలేంటి అడుగుతున్నారు.

### వ్యవసాయ విప్లవానికి పిలుపు...

వ్యవసాయానికి శాస్త్ర సాంకేతికతను అనుసంధానించడం ద్వారా పెనుమార్పులకు నాంది పలికే ఉద్యమం ఆరంభించారు. వ్యవసాయ విప్లవానికి శ్రీకారం చుట్టారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు, డిజిటలైజేషన్, రైతులకు సంబంధిత శిక్షణ ఇవ్వాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. రెండు రెట్లు అధికంగా రైతులకు ఆదాయాన్ని పెంచడం, గ్రామీణ యువత, పోస్ట్ గ్రాడ్యుయేట్‌లకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా తన విజన్ అమలుకు కృషి చేస్తున్నారు.

### పాలకుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం

30 సంవత్సరాలుగా విజయనగరం తీరని అన్యాయానికి గురైంది. పాలకులు విజయనగరం గొప్ప సంస్కృతి, వారసత్వం, సహజ వనరులను విస్మరించారు. తత్ఫలితంగా పది లక్షల మంది వలసలకు దారితీసింది. ప్రజల సంక్షేమం కంటే తమ కుటుంబ సంక్షేమంపై ఎక్కువ ఆసక్తి ఉన్న స్థానిక రాజకీయ నేతలే వలసలకి కారణం అని శ్రీనుబాబు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

### వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలి...

వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధితో స్థానికులకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉంది. రైతులకుపండించే పంటలకు మద్దతు ధరలను అందించాలి. వ్యవసాయరంగంలో ఈ ప్రయత్నాలు సఫలం అయితే జిల్లా పూర్వవైభవానికి మార్గం ఏర్పడుతుంది. విజయనగరం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన రైతులు సంప్రదాయ పంటలైన వరి, చెరకు వంటి సాధారణ పంటలపై ఆధారపడే స్థితిని విడిచిపెట్టి.. వాణిజ్య పంటలు, పప్పు దినుసులు, తృణధాన్యాలు సాగు అవలంభించాలి.

### విజయనగరం సానబెట్టాల్సిన వజ్రం..

వజ్రం సానబెట్టకపోతే ఒక రాయి ముక్కలానే ఉంటుంది. సానబడితే కోట్ల విలువైన వజ్రం అవుతుంది. విజయనగరం కూడా అపారమైన వనరులున్నాయి. వీటిని వినియోగంలోకి తెస్తే అంతులేని సంపద సృష్టించొచ్చు. ఉత్తరాంధ్రలో కీలకమైన విజయనగరం జిల్లాలో 30 రెవెన్యూ మండలాలు, 10 పట్టణాలు, 1000 గ్రామాలున్నాయి. చరిత్రగల విజయనగరం, సంస్కృతి, కళల నిలయమైన విజయనగరం పూర్తిగా పాలకుల నిర్లక్ష్యానికి గురై గత కీర్తిని కోల్పోయింది.

### జిల్లా సాంస్కృతిక ప్రముఖులు...

రాజా సాహెబ్ డా.పి.వి.జి. రాజు, గురజాడ, ఆదిభట్ల నారాయణ దాస్, కోడి రామమూర్తి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, మహారాజా కళాశాల వంటి సంస్థలు విజయనగరం కీర్తిని ఇనుమడింపజేశారు.

### అక్షరాస్యత గణాంకాలు...

1879లో ఏర్పాటైన మహారాజా కళాశాల విద్య కుసుమాలు వ్యాపింపజేసింది. 2021 లెక్కల ప్రకారం 53.89% అక్షరాస్యత రేటు ఉంది. జనాభాలో 68.15% పురుషులు, 49.87% స్త్రీలు ఉన్నారు.

### సవాళ్లు ఎదుర్కొంటున్న ఆక్వా రంగం...

విజయనగరంలో ఆక్వాకల్చర్ రంగం సవాళ్లను ఎదుర్కొంది. నాగావళి, గోస్తని, సువర్ణముఖి, చంపావతి, వేగావతి, గోముఖి వంటి నదులున్న జిల్లాలో అతి తక్కువ ఆక్వాకల్చర్ సాగవుతోంది. పూసపాటిరేగ మండలంలో అక్కడక్కడా ఆక్వా రంగం ఉనికి ఉంది.

### వ్యవసాయం, విజయనగరం జీవనాడి...

విజయనగరం జిల్లావాసుల ప్రధాన జీవనాధారం వ్యవసాయం. 68.4% మంది కార్మికులు వ్యవసాయంలో నిమగ్నమై ఉన్నారు. వర్షాధార వ్యవసాయం, అస్థిర వర్షపాతంపై ఆధారపడింది. నీటిపారుదల సౌకర్యాలు తక్కువగా ఉన్నాయి.

### పశు సంపద...

పశువు సంపద సమృద్ధిగా ఉన్నప్పటికీ భవిష్యత్తు ప్రశ్నార్థకమే. 2023లో జరిగిన జనాభా గణన ప్రకారం పశువులు, గేదెలు, గొర్రెలతో సహా 23.70 లక్షల పశువులు ఉన్నాయి.

### అటవీ సంపద ...

అటవీ ప్రాంతం, భౌగోళిక విస్తీర్ణంలో 17.8%, సముద్ర వనరులు, ఖనిజ సంపద, తీరప్రాంతం 28 కిలోమీటర్ల పొడవునా పూసపాటిరేగ, భోగాపురం వంటి గ్రామాల్లో 6,993 మంది మత్స్యకారులు ఉన్నారు. ఉప్పు సాగు భూములున్నాయి.

### గనులు...

అధిక-నాణ్యత గల మాంగనీస్, సున్నపురాయి, క్వార్ట్జ్ వంటి ఖనిజాలను కూడా కలిగి ఉంది.

### పర్యాటకం..

విజయనగరం పునరుజ్జీవనానికి కీలకమైన టూరిజం. కోటలు, రాజభవనాలు, దేవాలయాలు, విజయనగరం కోట, మోతీ మహల్, అలకనంద ప్యాలెస్, తోటపల్లి బ్యారేజీ వంటివి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

### నీటిపారుదల ప్రాజెక్టులు...

ప్రధాన, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులు విజయనగరం వ్యవసాయ పరివర్తనకు వెన్నెముక. 70,770 ఎకరాల ఆయకట్టుకి నీరందించే తోటపల్లి బ్యారేజీ ప్రధానమైంది. పెండింగ్‌లో ఉన్న సాగునీటిప్రాజెక్టలు పూర్తిచేస్తే లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి.

### వ్యవసాయ భూమి వినియోగం- పంటలు....

జిల్లాలో 69.13% భూమి వ్యవసాయం అనుకూలమైంది. ఇందులో 21.51% భూమిలో ఏడాదికి రెండు పంటలు పండుతాయి. ఎక్కువ వర్షాధారమే.

### విజయనగరం పూర్వ వైభవం కోసం రోడ్ మ్యాప్...

విజయనగరం సాధికారత కోసం, పూర్వ వైభవం కోసం గేదెల శ్రీనుబాబు ఒక రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు. ఇది కలకాదని, సాకారమయ్యే ఒక ఆశయమని ఆయన అంటారు. విజయనగరం జిల్లాకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు అవసరమైన అన్ని వనరులున్నాయని, చేయాల్సిన కృషి మాత్రమే మిగిలి ఉందన్నారు. వ్యవసాయ నైపుణ్యాన్ని ఉపయోగించడం ద్వారా, దాని రైతులకు అవగాహన కల్పించడం ద్వారా, స్థానికంగా వ్యవసాయాధారిత, అనుబంధ పరిశ్రమలను స్థాపించడం ద్వారా విజయనగరం సాధికారిత సాధ్యం అవుతుందన్నారు.

### విజయనగరం విశేషాలు-గణాంకాలు-వనరులు

విజయనగరం జిల్లాకు జిల్లా కేంద్రం విజయనగరంగా ఉంటూ అసెంబ్లీ నియోజకవర్గాలు రాజాం బొబ్బిలి చీపురుపల్లి నెల్లిమర్ల విజయనగరం శృంగవరపుకోట గజపతినగరంగా ఉన్నాయి. బొబ్బిలి చీపురుపల్లి విజయనగరం మూడు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి మరియు 27 మండలాలు ఉన్నాయి బొబ్బిలి డివిజన్లో బొబ్బిలి, రామభద్రపురం, బాడంగి, తెర్లాం, గజపతినగరం, దత్తరాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాలు ఉన్నాయి.చీపురుపల్లి డివిజన్లో చీపురుపల్లి, గరివిడి, గుర్ల, నెల్లిమర్ల, మెరక ముడిదాం, వంగర, రేగిడి అందాలవలస, సంతకవిటి, రాజాం మండలాలు ఉన్నాయి. విజయనగరం రెవెన్యూ డివిజన్లో మండలాలు విజయనగరం, గంట్యాడ, పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ, శృంగవరపుకోట, జామి, వేపాడ, లక్కవరపుకోట, కొత్తవలస ఉన్నాయి. 4,122 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విజయనగరం ఉంటుంది దాదాపు 20 లక్షల మంది జనాభా ఉన్నారు. విజయనగరం జిల్లాలో ప్రధానంగా 40కి పైగా పెద్ద పరిశ్రమలు, స్టీల్, ఫెర్రో, మిశ్రమాలు ఫార్మా, చెరుకు రసాయన జీడిపప్పు ప్రాసెసింగ్ మొదలైనవి ఉన్నాయి. వీటి ద్వారా దాదాపుగా ఒక 30 వేల మందికి ఉపాధి కల్పించడం జరుగుతుంది అలాగే 4 వేలకు పైగా చిన్న పరిశ్రమలు ఉన్నాయి. ఈ చిన్న పరిశ్రమల ద్వారా ఇంకొక 40 వేల మందికి ఉపాధి దొరుకుతుంది. ఇవే కాకుండా వ్యవసాయ ఆధారిత సేంద్రీయ కూరగాయలు పరిశ్రమలు స్థాపన, సుస్థిర ఆర్థిక వ్యవసాయ కారిడార్లు నిర్మించడం ద్వారా వచ్చే ఐదు సంవత్సరాలలో ఒక 50,000 మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పడిన విజయనగరం జిల్లాలో సాగుకు అనువైన భూములు దాదాపు నాలుగు లక్షల హెక్టార్లు ఉంటే సాగు విస్తరణం కేవలం మూడు లక్షల హెక్టార్లు ఇందులో దాదాపు 1.75 లక్షల హెక్టార్లు వర్షాధారం 1.25 లక్షల హెక్టార్లకు జలాశయాలు చెలువులు కాలువలు ద్వారా సాగునీరు లభిస్తుంది. 1990 నాటికి విజయనగరంలో 4.5 లక్షల మంది రైతులు, 4 లక్షల మంది రైతు కూలీలు ఉంటే 2020 నాటికి దాదాపుగా 3 లక్షల మంది రైతులు 3.5 లక్షల రైతుకూలీలు ఉన్నారు అంటే దాదాపుగా ఒక లక్ష మంది రైతుల కుటుంబాలు విజయనగరం నుంచి అంతరించిపోయాయి అలాగే ఒక లక్ష రైతు కూలీల కుటుంబాలు విజయనగరం నుంచి అంతరించిపోయాయి. 1990 కన్నా ముందు విజయనగరంలో 11 నియోజకవర్గాలు ఉంటే 1996 తర్వాత 9 నియోజకవర్గానే ఉన్నాయి అంటే రెండు ఎమ్మెల్యే నియోజకవర్గాలు అంతరించిపోయాయి అదే విధంగా శ్రీకాకుళంలో 12 ఎమ్మెల్యే నియోజకవర్గాలు ఉంటే ఇప్పుడు కేవలం 10 నియోజకవర్గాలు ఉన్నాయి అంటే రెండు జిల్లాల్లో గత 20 సం.లో 4 ఎమ్మెల్యే నియోజకవర్గాలు అంతరించిపోయాయి 30 లక్షల మంది వలస పోయారు. విజయనగరం జిల్లాలో వ్యవసాయమే ప్రధాన వృత్తి దాదాపు 70 శాతం మంది ఇక్కడ వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు సాగు విస్తీర్ణంలో 60 శాతం మీద ఆహార పంటలు వరి సజ్జ రాగులు, 40% మీద వాణిజ్య పంటలు చెరుకు వేరుశనగ గోగునారా పండిస్తున్నారు. ఈ వాణిజ్య పంటలను మరికొంచెం పెంచి ఉద్యాన పంటలైన మామిడి జీడి వంటివి కూడా మరి కొంచెం ప్రోత్సహించి, సేంద్రీయ కూరగాయలను కూడా పండించి ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ సెంటర్స్ ఏర్పాటుచేసి డిజిటలైజేషన్ ద్వారా మార్కెటింగ్ చేసి అమ్మగలిగితే ఈ రంగంలో దాదాపు 50 వేల మందికి ఉపాధి కల్పించవచ్చు.

## కలియుగ భీముడు కోడి రామమూర్తి

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



విజయనగరం, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి

బల ప్రదర్శన ద్వారా విజయనగర కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన మహోన్నత వ్యక్తి కోడి రామమూర్తి అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కొనియాడారు. కోడి రామమూర్తి ఆరాధానోత్సవాల్లో భాగంగా కోడి రామమూర్తి జంక్షన్‌లో ఆయన నిలువెత్తు విగ్రహాన్ని కోలగట్ల ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడి రామమూర్తి విశిష్టతలను వివరించారు. ప్రపంచంలోనే అత్యంత బలశాలిగా, కలియుగ భీముడిగా పేరొందిన కోడి రామమూర్తి వ్యాయామ ప్రక్రియలు భావి తరాలకు ఆదర్శంగా నిలవాలని కోలగట్ల ఆకాంక్షించారు. ప్రస్తుతం ఆధునిక పరికరాలతో ఎన్నో ప్రైవేటు వ్యాయామశాలలు నెలకొల్పినప్పటికీ అతి ప్రాచీనమైన కోడి రామమూర్తి వ్యాయామశాలకు ఇప్పటికీ ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇక్కడ తర్ఫీదు పొందిన ఎంతో మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు గెలుచుకున్నారని కోలగట్ల ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో అప్పసాని అప్పన్నదొర ఈ వ్యాయామశాలను అభివృద్ధి చేశారని, ఆ తర్వాత కాలంలో మరమ్మతులకు గురైన ఈ వ్యాయామశాలను పదహారు లక్షల రూపాయలతో మరమ్మతులు చేయించామన్నారు. 28 లక్షల రూపాయలతో ఇండోర్ స్టేడియాన్ని అభివృద్ధి చేశామని, ప్రకాశం పార్కు శిధిలావస్థకు చేరుకోవడంతో కోటి రూపాయలు వెచ్చించి రాష్ట్రంలోనే తొలి మహిళా పార్కుగా తీర్చిదిద్దామన్నారు. నెహ్రూ పార్కును చిల్డ్రన్స్ పార్కుగా చేయబోతున్నామన్నారు. నగరంలోని ప్రధాన జంక్షన్లలో ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న క్రమంలోనే ఇప్పుడు కోడి రామమూర్తి విగ్రహం కూడా ఏర్పాటు చేశామని కోలగట్ల పేర్కొన్నారు. విజయనగరం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయా యాదవ్‌లతో పాటు పలువురు పుర ప్రముఖులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగన్‌ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధం..!.

### జనసేన నాయకుడు గురాన అయ్యలు



విజయనగరం, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నికలకు సిద్ధం అని జగన్ చెప్పడం కాదని, ఆయన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉనా న్నరని జనసేన నాయకుడు గురాన అయ్యలు ఆక్షేపించారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఉన్నవి లేనట్టు, లేనివి ఉన్నట్టు తడబడకుండా అబద్ధాలు చెప్పడంలో దిట్ట అని ఎద్దేవా చేశారు. జగన్‌ని ఓడించేందుకు ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ప్రజలు నిరీక్షిస్తున్నారని అయ్యలు జోస్యం చెప్పారు. సీఎంగా జగన్ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేశారని, ఆయన పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. బటన్లు నొక్కుతున్నానంటూ జగన్ కోట్లాది రూపాయలు దోచేస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేరన్న ధీమాను అయ్యలు ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. వైఎస్ సతీమణి విజయమ్మకు రక్షణ కల్పించాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్ రాష్ట్ర యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని విమర్శించారు. మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు, పోలవరం నిర్మాణం లాంటి హామీలేవీ జగన్ నెరవేర్చలేదని దుయ్యబడుతూ అసలు ఆయన చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికే పదవులన్నీ కట్టబెట్టి బీసీలతో పాటు ఇతర సామాజిక వర్గాల నాయకులకు జగన్ అన్యాయం చేశారని ఆరోపించారు. జగన్‌కి నిజంగా బీసీల మీద అంత ప్రేమే ఉంటే విజయనగరంలో ఎమ్మెల్సీ పదవి బీసీలకు ఎందుకు ఇవ్వలేదని అయ్యలు ప్రశ్నించారు. అలాగే, విజయనగరం శాసనసభా నియోజకవర్గ అభ్యర్థిగా బీసీని ప్రకటించే దమ్ముందా అని నిలదీశారు. గుంకలాం ఇళ్ళలో భారీ స్కామ్ జరిగిందని ఆరోపించారు. టీడీపీ-జనసేన పొత్తులో భాగంగా జిల్లాలో ఇంకెక్కడా సీట్లను ప్రకటించడం లేదని, పొత్తు ధర్మాన్ని పాటిస్తూ సంయమనం పాటించాలని ఆయన ఈ సందర్భంగా జన సైనికులకు సూచించారు.

## జగన్‌ని ఓడించేందుకు సిద్ధం..!.

### కిమిడి నాగార్జున, అదితి గజపతి



విజయనగరం, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి

రానున్న ఎన్నికల్లో ఓటమిని జగన్ ముందే అంగీకరించి నట్లయిందని తెలుగుదేశం పార్టీ విజయ నగరం పార్ల మెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం శాసనసభా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అదితి గజపతి రాజు ఆక్షేపించారు. శని వారం భీమిలి సమీపంలో జరిగిన సిద్ధం సభలో సీఎం జగన్ తెలుగుదేశం, జనసేన పార్టీలతో పాటు ఆ పార్టీల నాయకులపై చేసిన వ్యాఖ్యలపై నాగార్జున, అదితి తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్ధం సభలో జగన్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన జగన్ రాష్ట్రానికి ఏం మేలు చేస్తారని, ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. నాలుగేళ్ళ ఎనిమిది నెలల కాలంలో దోచుకోవడం, దాచుకోవడం తప్పించి జగన్ సాధించింది శోధించింది ఏమీ లేదని అపహాస్యం చేశారు.అభివృద్ధినీ, సంక్షేమాన్నీ పూర్తిగా గాలికొదిలేసి, విస్మరించేసి కేవలం దొరికిందల్లా దోచుకుని వెనకేసుకున్నారని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ అని యువతకి హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక జగన్ ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. జగన్ పాలనలో కేవలం ప్రచారం, ఆర్భాటం తప్పించి రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఒనగూరేది కూడా ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు సిద్ధం అంటూ బీరాలు పలుకుతున్న జగన్ ఎన్నికలకు ముందే ఓటమికి సిద్ధమయ్యారని అపహాస్యం చేశారు. జగన్ పాలనలో అన్ని వ్యవస్థలూ నిర్వీర్యం అయిపోయాయని, మహిళలపై అత్యాచారాలు, దాడులు, వేధింపులు విపరీతంగా పెరిగిపోయాయని ఆరోపించారు. నేరాల్లో ఏపీ టాప్ ఫైవ్‌లో ఉండడమే ఇందుకు నిదర్శమని పేర్కొన్నారు. దుర్భరంగా తయారైన రాష్ట్రం బాగుపడాలంటే టీడీపీ-జనసేన కూటమిని బలపర్చి గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు కంది మురళీ నాయుడు, కర్రోతు నరసింగరావు, ప్రసాదుల ప్రసాద్, కోంద్రు శ్రీను తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## టీడీపీతోనే బీసీల అభివృద్ధి!



బలిజిపేట, జనవరి 28 ప్రభాతవార్త

టీడీపీతోనే బీసీల అభివృద్ధి తప్పక జరుగుతుందని పార్వతీపురం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర అన్నారు. మండల కేంద్రంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షుడు పెంకి వేణుగోపాల్ నాయుడు ఆధ్వ ర్యంలో జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ నియోజవకర్గ ఇన్‌చార్జి విజయచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీసీలకు టీడీపీ చేసినటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు పోస్టర్లు ఆయన చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామా రావు బీసీలు మారుపేరు అని అన్నారు. బీసీల అభివృద్ధి ప్రదాన ధ్యేయంఅ చంద్రబాబునాయుడు చాలా మంది బీసీ కులస్తులను రాజ్యసభ శాషన స్థానాలను పంపించిన ఏకైక నాయకుడని తెలియజేశారు. టీడీపీ సీనియర్ నాయకులు ఎం.అప్పారావు, పి.రామారావు, అరుకు పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు బి.రవి కుమార్, ఎస్.రామారావుపాస్టర్ ఇన్‌చార్జి ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మోసగాడు వేషగాడు మాటలు నమ్మొద్దు : డిప్యూటీ సీఎం రాజన్నదొర



పాచిపెంట, జనవరి 28 ప్రభాతవార్త :

చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మోసగాడు, వేషగాడు కలిసి బూటకపు మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని డిప్యూటీ సీఎం గిరిజనశాఖ మంత్రి పీడిక రాజన్నదొర ప్రజలకు హితవు పలికారు. మండల కేంద్రమైన పాచిపెంట జూనియర్ కళాశాలలో ఆదివాం ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం చెప్పినవన్నీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేసిన విషయం ప్రజలు తెలుసుకుని మంచి చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఆదరించి తమ అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుపై వేయాలని ఆయన వమిళలను కోరారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు అనేక సంక్షేమ పథకాలు బ్యాంకుల ద్వారా పిల్లలకు ప్రజలకు అందజేశారో ఒకసారి తమ ఇంట్లో చదువుకున్న బిడ్డలతో తమ అకౌంట్లో ఎంతెంత ప్రతియేటా మొత్తం వేశారో చూసుకుని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎంతవరకు ప్రజలకు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేశారో అనేదిఒకసారి గమనించినట్లయితే ఎవరు అభివృద్ధి చేశారో వారికి అలాగే రాష్ట్రంలో ఆదరించి మీ అమూల్య ఓటుహక్కును ఫ్యాన్ గుర్తుకు వేయాలన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం రాజన్న కోసం గ్రూప్ సభ్యులు బ్రహ్మరథం పట్టి పాటలు డ్యాన్స్‌లు నృత్యంతో ఘనస్వాగతం పలికారు. ఈ ఆకర్యక్రమం మండల పరిషత్ అధికారి లక్ష్మీకాంత్ వైఎస్సార్ క్రాంతి పథకం ఏపిఎం ఆధ్వర్యంలో జరిగింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం ఏపిఎం జయకుమార్ ఆధ్వర్యంలో గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి బి.ప్రమీల జిల్లా వైస్ చైర్మన్ కె.సింహచలం, వైఎస్సార్ పార్టీ నాయకులు జి.ముత్యాలనాయుడు, జిల్లా వైఎస్సార్ పార్టీ నాయకులు దోల బాబ్జి, రాజమండ్రి ఎంపిపి ప్రతినిధి వీరంనాయుడు, మండల వైస్ ఎంపిపిలు రవీంద్ర, నారాయణమ్మలు పాచిపెంట ఎంపిటిసి సభ్యుడు ఏడుకొండలు, కొటికిపెంట సర్పంచ్ ఐ.అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ మోసూరు జి.రాము తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్యనాయుడు, చిరంజీవిలకు పద్మవిభూషణ్ పట్ల హర్షం



రామభద్రపురం, జనవరి 28 ప్రభాతవార్త

రామభద్రపురం భారతదేశం మాజీ రాష్ట్రపత్తి, మచ్చలేని రాజకీయ దురందరుడు, స్వర్ణభారతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ముప్పవరపు వెంకయ్యనాయుడుకు, మాజీ కేంద్రమంత్రి, బ్లడ్ బ్యాంకు స్థాపించి ఎంతో మందికి ప్రాణదానం చేసిన ఎన్నో సామాజిక హిత కార్యక్రమాలు చేస్తున్న సినీ నటుడు కొణిదల చిరంజీవిలకు పద్మవిభూషణ్ పురస్కారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో గర్వకారణమని ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం పౌండేషన్ ఏపి అధ్యఓఉడు మమ్ముల తిరుపతిరావు తన అభినందనలు తెలిపారు. రాజకీయ రంగం నుంచి సామాజిక సేవా రంగంలోకి వచ్చి తెలుగు భాష అభ్యున్నతికి కృషి చేసింది ఒకరైతే, స్వయంకృషితో తెలుగు సినిమా రంగాన్ని అభివృద్ధి చేయాలనే తపనతో సామాజిక సేవా కార్యక్రమాలు ద్వారా రాజకీయాల్లో రాణించింది మరొకరిని వీరిద్దరికి పద్మవిభూషణ్ పురస్కారం ఇవ్వడం చాలా హర్షణీయమని కొనియాడారు.

## కో ఒలింపియాడ్ ఐఐటి కోర్స్‌లు ప్రారంభం

బొబ్బిలి, జనవరి 28 ప్రభాతవార్త

స్థానిక గ్లోబల్ వ్యూ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి వేర్వేరు విద్యా సంస్థలలో 15 సంవత్సరాలుగా ఐఐటి బోదించిన అనుభవం కలిగిన నిష్ణాతులైన ఉపాధ్యాయులచే కో ఒలింపియాడ్ ఐఐటి అడ్వాన్ కోర్స్‌లను సెక్షన్‌కి 20 మంది విద్యార్థులతో కో సూపర్ 20 బ్యాచ్‌ను ప్రారంభిస్తున్నారని ఆ స్కూల్ యాజమాన్యం తెలిపారు. ఎక్కడో సుదార ప్రాంతాలకు వెళ్ళి వారు చాలా ఇబ్బందులు పడుతున్న తరుణంలో మన అందరికీ అందుబాటులో తేవడం ఆనందదాయకమన్నారు.

## సచివాలయ కార్యదర్శులకు పని భారాన్ని తగ్గించాలి



గరుగుబిల్లి, జనవరి 28 ప్రభాతవార్త

గ్రామ సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ కార్యదర్శులకు పని భారాన్ని తగ్గించానలి కోరుతూ వారు స్థానిక ఎంపిడిఒ జి.పైడితల్లికి వినతి పత్రం అందించారు. పంచాయతీ కార్యదర్శులను డిడిఓలుగా నియమించారు. దీంతో తమపై పని వత్తిడి పెరిగిందన్నారు. పలు సైకిల్ సిబ్బంది ఉన్నతాధికారులు సిఫార్సులతో సర్వేలో పాల్గొనడం లేదని ఆరోపించారు. సర్వేలకు గైర్హాజరవుతున్నారని, పూర్తిస్థాయలో సహకరించటం లేదని దీంతో తమపై పని బారం పడుతుందన్నారు. దీనిపై ఎంపిడిఒ స్పందిస్తూ సంబంధించి సమాచారాన్ని ఆయా శాఖాధికారులకు నివేదిస్తానన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు సిహెచ్‌వి కూర్మినాయుడు, తిరుపతి బాస్కరరావు, అప్పారావు, బార్గవ నాయుడు, లలిత, జగదీశ్వరరావు, ప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నన్ను గెలిపిస్తే రాష్ట్రానికి రోల్ మోడల్‌గా అభివృద్ధి చేస్తా: కిమిడి



గుర్ల, జనవరి 28 ప్రభాతవార్త

రానున్న ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే చీపురుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రాష్టానికి రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామని టీడీపీ విజయనగరం పార్లమెంటు అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. గుర్ల మండలం గెరిడ గ్రామంలో టీడీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి శివప్రసాద్ ఆధ్వర్యంలో జయహో బీసీ బహిరంగ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుత పరిస్థితుల్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పరిపాలన రాష్టానికి ఎంతో అవసరన్నారు. కాబట్టి చంద్రబాబు సీఎంగా తెలుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం బీసీలను చిన్న చూపు చూపిందన్నారు. బీసీలకు, ఇవ్వాల్సిన ఆదరణ, జలసిరిబోర్లు, బీసీ కార్పొరేషన్ రుణాలు లాంటి పథకాలు కొనసాగించాలేదన్నారు. ముందుగా మధుర గ్రామమం బడారి పేట గ్రామంలో సుమారు 20 కుటుంబాలు వైసిపి పార్టీ వీడి తెదేపా పార్టీలో చేరడంతో కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు, దుమ్ము అశోక్‌కుమార్, అల్లు విజయకుమార్, క ర్రోతు నర్సింగరావు, ముద్దాడ చంద్రశేఖర్, పొగిరి పైడిరాజు, గురజాపు రాము, తదతరులు పాల్గొన్నారు.

## కిచ్చాడలో ఏనుగులు భయాందోళనలో ప్రజలు



కురుపాం, జనవరి 28 ప్రభాతవార్త

మండలంలోని కిచ్చాడ గ్రామంలో నేగులు తిష్ట వేయడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గత రెండు రోజులుగా ఆ గ్రామంలో ఉండటంతో పంటలు నాశనం చేస్తున్నాయి. గత కొన్నాళ్ళుగా కొమరాడ మండలం మాదలంగి దలైపేట సమీప పాలల్లో ఉండేవి. నాగావళి తీరం కావడంతో ఆ ప్రాంతంలో ఏనుగులు కొద్ది నెలలుగా తిష్ట వేసి చుట్టుపక్కల గ్రామాల్లోనే తిరుగుతున్నాయి. దీంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వెంటనే ఫారెస్టు అధికారులు చర్యలు తీసుకుని వాటిని తొలగించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పని చేయండి

### గెలిస్తే ఐదు సంవత్సరాలు మిమ్మల్ని కాపాడుకుంటా -టీడీపీలో పలువురు చేరిక-టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన

ఆమదాలవలస, జనవరి 28 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలందరూ సైనికుల్లా పని చేసి టీడీపీని గెలిపిస్తే ఆ తర్వాత ఐదు సంవత్సరాలు మిమ్మలను కాపాడుకుంటానని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. ఆదివారం 2వ వార్డు కృష్ణాపురంలో వైకాపా నుంచి 10 కుటుంబాలు టీడీపీలోకి వచ్చారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి ఎన్నో చేశామని చెప్పుకోవడం తప్పా రాష్ట్రానికి జగన్ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. వైకాపా ప్రభుత్వం అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని రానున్న ఎన్నికల్లో ఆ ప్రభుత్వానికి గద్దె దింపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మూడు రాజధానులు కడతానని చెపి కనీసం ఒక్క రాజధాని కూడా కట్టలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే మన నాయకుడు ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలతో పాటు పరిశ్రమలు, ఐటి కంపెనీలు, రాష్ట్రానికి వచ్చి అభివృద్ధి బాటలో నడిపించిన ఘనత చంద్రబాబు తీసుకుంటారని అన్నారు. అనంతరం పార్టీ కండువా కప్పి టీడీపీలోకి రవికుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కూన భానోజీరావు, కూన అప్పలనాయుడు, కూన వెంకటరాజ్యలక్ష్మి, కూన ధనలక్ష్మి, తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, సనపల సూర్యనారాయణ, పేడాడ రమణమూర్తి, పేడాడ రాజు, పేడాడ అప్పలనాయుడు, కూన రాములునాయుడు, డాక్టర్ అంపోలు షన్ముఖరావు, పైడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభం పడి ఆటో బోల్తా

### తప్పిన పెను ప్రమాదం

బూర్జ, జనవరి 28 ప్రభాతవార్త



బూర్జ మండలంలోని డొంకలపర్త జంక్షన్ సమీపంలో ఎస్‌విడి కల్యాణ మండపం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తా పడి నుజ్జునుజ్జు అయ్యింది. స్థానికుల కథనం మేరకు పాలకొండ నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న లారీ డొంకలపర్త జంక్షన్ వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. అదే సమయంలో వీరఘట్టం మండలం కెల్ల నుంచి ఆటోలో శ్రీకాకుళం మార్కెట్‌కి అరటి గెలలు తీసుకుని వెళ్తుండగా ఆటోపై ఆ విద్యుత్‌స్తంభం పడింది. దీంతో ఆటో బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో ఆటోలో ఉన్న ఇద్దరు రైతులు, డ్రైవర్ ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికలకు సిద్ధం సభ సక్సెస్‌తో రాష్ట్రంలో వచ్చేది జగనన్న ప్రభుత్వమే : చింతాడ



కొత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త

విశాఖ జిల్లా భీమిలిలో శనివారం జరిగిన ఎన్నికలకు సిద్ధం సభ సక్సెస్‌తో ఇక రాష్ట్రంలో వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని తేటతెల్లమైందని కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ అన్నారు. మండలంలోని గులివిందలపేట గ్రామంలో కొత్తూరు పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ తన ఇంటి వద్ద పలువురు వైసీపీ కార్యకర్తలతో సమావేశం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలిలో నిర్వహించిన ఎన్నికలకు సిద్ధం సభకు అంచనాకు మించి కార్యకర్తలు తరలి వచ్చారని, ప్రతి కార్యకర్తల్లోను ఉల్లాసం, ఉత్తేజం చూస్తుంటే మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే వచ్చి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు. సభ సక్సెస్‌తో ప్రతిపక్ష నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. సభకు తరలి వచ్చిన నేతలు, కార్యకర్తలు, వైసీపీ అభిమానుల తీరును చూస్తే వైసీపీ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడును తలపించారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కూడా కష్టపడి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అత్యధిక మెజార్టీతో గెలావాలన్న లక్ష్యంతో శ్రమించి శ్రద్ధతో పని చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని మరోమారు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ఓటర్లును ఆయన కోరారు.

## సంతబొమ్మాళిలో విశ్వహిందు పరిషత్ సమావేశం

సంతబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలోని దేవాలయ ప్రాంగణంలో విశ్వహిందు పరిషత్ సంతబొమ్మాళి మండల సమావేశం భజరంగ్‌దళ్ సంయోజక్ రావాడ రాజశేఖర్ ధర్మ ప్రచార ప్రముఖ్ టంకాల సూరప్పడు ఆధ్వర్యంలో 18 మందితో ధార్మిక జట్టు ఏర్పాటు చేశారు. అయోధ్య బాలరాముని అక్షింతలు పంపిణీ, మతమార్పిడి నుంచి హిందువులను రక్షించుకోవడం తదితర అంశాలు చర్చించారు. వెంకటరమణ శర్మ చొక్క గణపతి, బాడాన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపురంలో ఎలుగు హల్‌చల్


సంతబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త



మండలం సంతబొమ్మాళి పంచాయతీ శివరాంపురం అమ్మవారి ఆలయం ఆవరణలో శనివారం రాత్రి ఎలుగుబంటి హల్‌చల్ చేసింది. ఈ ప్రాంగణంలో ఎలుగుబంట్లు సంచారం అంతరించిపోయిందని అనుకున్న తరుణంలో మళ్లీ ఎలుగుబంటి సంచారంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఇప్పటికైనా అటవీ అధికారులు స్పందించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంతబొమ్మాళి పంచాయతీ ప్రజలు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

## జగన్‌రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధం

### మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, జనవరి 28 ప్రభాతవార్త

జగన్‌రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైంది. ఇక మిగిలింది 74 రోజులు మాత్రమేనని మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయం నుంచి అన్నారు. వైఎస్సార్ సీపీ దురాగతాలను ప్రజాకోర్టులో శిక్ష పడే సమయం ఆసన్నమైంది. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్‌రెడ్డి వైఎస్సార్ నేతలు చెబుతుంటే మరోవైపు ప్రజలు కూడా వారిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్‌రెడ్డి అహంకారానికి, వైఎస్సార్‌సీపీ ఆరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగస్తులు అంతా సిద్ధమయ్యారు. ఎన్నికల తర్వాత వైఎస్సార్ సీపీ జెండా కనుమరుగవ్వనుంది. ఆంధ్రప్రదేశ్ పూర్తిగా నాశనం చేసిన వైకాపా పార్టీ లాంటి పార్టీ ప్రజలకు అవసరం లేదు. యుద్ధం మొదలైంది. అందుకు తెలుగుదేశం సిద్ధమైంది. ఈ కురుక్షేత్రం ధర్మయుద్ధంలో టీడీపీ జనసేనలు గెలుస్తాయి. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి కనీసం ఒక ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. టీడీపీ అధికారంలో ఉంటే సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవి. తాడేపల్లి ప్యాలెస్‌కు నేరుగా డబ్బులు చేరుతున్నందునే రాష్ట్రంలోని మద్యం దుఖాణాల్లో ఆన్‌లైన్‌లో చెల్లింపులు లేవు. జగన్‌రెడ్డి భూసర్వే చేసి ప్రజల భూములు లాక్కోవాలని చూస్తున్నాడు. వైకాపా నాశిరకం మద్యం కారణంగా 35 లక్షల మంది పైగా ప్రజలు ఆసుపత్రి పాలవ్వగా దాదాపు 30వేల మంది మరణించారు. రాష్ట్రంలో మద్యాన్ని నిషేదిస్తానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి 25 ఏళ్లపాటు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి 36 వేల కోట్లు అప్పు తీసుకున్నాడు. జగన్‌రెడ్డి అభ్యర్థులకు సీట్లు ప్రకటిస్తుంటే అభ్యర్థులు మాత్రం వైసీపీని వదిలి పోతున్నారు. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, నలుగురు వైసీపీ ఎంపీలు వైసీపీ వదిలి వెళ్లిపోయారు. రానున్న ఎన్నికల్లో ఈ వైకాపా ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు.

## తేలుకుంచిలో 30 నుంచి సుదర్శన యజ్ఞం

ఇచ్ఛాపురం, జనవరి 28 ప్రభాతవార్త

మండలం తేలుకుంచి గ్రామంలో ఈ నెల 30న సుదర్శన యజ్ఞం నిర్వహిస్తున్నట్లు కాంతిమతి గోష్టి వికస్ తరంగిణి సభ్యులు తెలిపారు. త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ, రామానుజ జీయర్‌స్వామి పర్యవేక్షణలో వాసుదేవ్ పెరుమాళ్ ప్రధానార్చకులు ఆధ్వర్యంలో మంగళవారం యజ్ఞం ప్రారంభమై అదేరోజు పూర్ణాహుతి ఉంటుందని చెప్పారు. అనంతరం లక్ష్మి కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విష్ణు సహస్రనామ పారాయణ నామార్చన రాత్రి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 31 బుధవారం తీర్థగోష్టి, గురుదీక్ష ఉంటుందని చెప్పారు. రెండురోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురుదీక్ష తీసుకునేవారు 9347181006 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.

## మృతి చెందిన ఆశ్రమ వృద్ధురాలుకు దహన సంస్కారాలు



కంచిలి, జనవరి 28 ప్రభాతవార్త

నాలుగు సంవత్సరాలు క్రితం అనాథగా సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం దరి చేరిన వయోవృద్ధురాలు పొట్నూరు తవిటమ్మ (86) ఆదివారం మృతి చెందింది. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఇచ్ఛాపురం హెడ్ కానిస్టేబుల్ రామారావు తన స్వహస్తాలతో బంధువులు, స్వచ్ఛంద సంస్థ మిత్రులు, మృత్యుంజయ ఫౌండేషన్ మిత్రులు, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, సహచర సీతయ్య పౌండేషన్ సభ్యులు సానా గణేష్, కిమ్మోజి ఢిల్లేశ్వరరావు మృతి చెందిన ఆశ్రమ వృద్ధురాలికి అంతిమ సంస్కారాల కార్యక్రమం నిర్వహించారు. అనాథ నారాయణసేవలో తరించిన సేవామూర్తులకు సీతయ్య ఫౌండేషన్ తరపున వ్యవస్థాపకులు గుల్ల రమేష్, గుల్ల మోహనరావులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఓనిలా ఫంక్షన్‌కు హాజరైన వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ

పాతపట్నం, జనవరి 28 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గంలో హిరమండలం వైఎస్సార్ సీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ పిన్నింటి రామారావు మనవరాలు అప్పలరెడ్డి, రేవతిల ఏకైక పుత్రిక ఓనిల ఫంక్షన్‌లో పాల్గొని శృతిహాసన్‌రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు గొల్లంగి మోహనరావు, పతివాడ రమణరావు, గండేమి వెంకటరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఇప్పై ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆడుదాం ఆంధ్రా

### విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, జనవరి 28 ప్రభాతవార్త

పాతపట్నం మండలం కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని ఆటగాళ్లను ఉద్దేశించి మాట్లాడుతూ యువకుల్లో దాగియున్న ప్రతిభను ఇటువంటి ఆటల ద్వారా పెంపొందించుకోవచ్చునని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర యువత ఆరోగ్యంగా శరీర ధారుఢ్యం కలిగి ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ ఆంధ్ర రాష్ట్ర యువత కీర్తి దేశంలోనే వెలుగొందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కర ఉమా, వీవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంచు చంద్రయ్య, జెఎసి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, వైసీపీ విభాగ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, ఎం.తాతయ్య మాస్టారు, మొర్రి గణపతిరావు, కర్రి లక్ష్మీనారాయణతో పాటు పీఈటిలు, వైసీపీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిల అభివృద్ధి జగనన్నతో సాధ్యం

### ఆసుపత్రి అదనపు భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, జనవరి 28 ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిల అభివృద్ధి జగనన్నతో సాధ్యపడిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం సామాజిక ఆసుపత్రిలో ఆదివారం ఆసుపత్రి అదనపు భవనాలను ప్రారంభ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదవాడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలని ఉద్దేశ్యంతో ఆసుపత్రులను ఆధునీకరించి ఆదర్శవంతంగా చూపించారని అన్నారు. కోటిన్నర నాడు నేడు నిధులతో నిర్మించిన ఈ అదనపు భవన నిర్మాణం అందరికీ ఉపయోగపడాలని ఆమె ఆకాంక్షించారు. 30 పడకల ఆసుపత్రిని 50 పడకలుగా తీర్చిదిద్దిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామసుందరరావు, మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపీపీ దొరసావిత్రమ్మ, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, ఎంఎస్ఎం డైరెక్టర్ ఎరుకోల వెంకటరమణ, జెఏసి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, ఎజిపి గేదెల సూర్యం, సిహెచ్‌సి డైరెక్టర్లు మజ్జి వరదరాజు, కర్రి రజనీతో పాటు మద్దు తాతయ్య, కర్రి లక్ష్మీనారాయణ, మండల యువజన విభాగం అధ్యక్షుడు గోకవలస రాము, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు మరియు శాఖ ఈఈ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంపాక ఇసుక ర్యాంపు వలన వాహనదారులకు ఇబ్బందులు

జలుమూరు, జనవరి 28 ప్రభాతవార్త



జలుమూరు మండలంలోని దొంపాక ఇసుక రాంపును పట్టించుకునే నాధుడు ఎవరూ లేరు. అందుకు గల నిదర్శనం తరచూ రోడ్డు మార్గమధ్యలో లారీలు, ట్రాక్టర్లు అడ్డంగా గంటల కొలది నిలబడుతున్నాయని వాహనదారులు అంటున్నారు. శ్రీకాకుళం నుండి వయా అల్లాడ మీదుగా శ్రీముఖలింగం వెళ్లుటకు తరచూ రద్దీ ఎక్కువగా ఉండడం వలన వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వాహనదారులు పేర్కొన్నారు. ఇసుక లారీలు, ట్రాక్టర్లు తరచూ తిరగడమే కాకుండా పరిమితికి మించి లోడులు తీసుకెళ్లాడం వలన రోడ్లు గోతులుగా తయారైనట్లు తెలుపుతున్నారు. ఇకనైనా ఆయా మండల, జిల్లా శాఖ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించగలరని వాహనదారులు తెలుపుతున్నారు. ఇసుక ర్యాంపులో బాటలు కూడా బాగు లేకపోవడం వల్ల లారీ యజమానులు తమ లారీలు మరమ్మతులకు గురౌతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నందిగాం మండలంలో పర్యటన

కోటబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నేడు సోమవారం 2.30 గంటలకు నందిగాం మండలంలోని కవిటి అగ్రహారం, మర్లపాడు పంచాయతీల్లో పర్యటించనున్నట్లు స్థానిక టీడీపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## చిన్నహరిశ్చంద్రపురం రానున్న హైపర్ ఆది

కోటబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త



మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలోని పంచరామక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న జబర్దస్త్ కళాకారుడు హైపర్ ఆది వారి బృందం రానున్నట్లు ప్రధాన నిర్వాహకుడు ఉప్పాడ కనకరాజు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిచే సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## నైని శారణ్య ఆశ్రమంలో ప్రకృతి పూజ

ఇచ్ఛాపురం, జనవరి 28 ప్రభాతవార్త



నూతనంగా ఏర్పాటు చేస్తున్న నైనిశారణ్య పీఠంలో ప్రకృతిపూజ కార్యక్రమం నిర్వహించారు. వ్యవస్థాపకులు బాల బ్రహ్మానంద స్వామిజీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. సత్యసాయి జిల్లా సేవాసమితి వంద మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, కాశి, ప్రభు పాత్రో గోపాల్, ఈశ్వరరావు, సింహాచలం పాడి, కేశవసాహు, భాస్కర్, పితాంబర్‌సాహు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## కొత్త చెలికానివలసలో గడ్డికుప్ప దగ్ధం

రేగిడి, జనవరి 28 ప్రభాతవార్త



రేగిడి మండలం కొత్తచెలికానివలస గ్రామసమీపంలో అదే గ్రామానికి చెందిన రైతు రాకోటి అసిరయ్యకు చెందిన గడ్డికుప్ప దగ్ధమైంది. అటుగా వెళ్తున్న కొందరు మంటలు చెలరేగడం చూసి కేకలు పెట్టడంతో సమీపంలో ఉన్న గ్రామస్తులు చేరుకుని మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేశారు. వారి ప్రయత్నం చేజారడంతో పాలకొండ అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది ఐసిఎస్ ఎఫ్ఓ జె.సర్వేశ్వరరావు, ఎల్.ఎఫ్ కె.దుర్గారావు, ఫైర్‌మెన్‌లు కె.సత్యన్నారాయణ, హరిప్రసాద్, డిఓ పి.అసిలయ్యలు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ మేరకు ఫైర్ సిబ్బంది సర్వేశ్వరరావు, దుర్గారావులు మాట్లాడుతూ రాకోటి అసిరయ్యకు చెందిన గడ్డి కుప్ప దగ్ధం అయ్యిందని సమీపంలోని చెరుకు తోటలు మరో ఆరుగురు రైతులకు సంబంధించిన గడ్డి కుప్పలు ఉన్నాయని మేము ప్రయత్నం చేసినా చేయి దాటిందని, వెంటనే చేరుకోవాలని స్థానికులు తెలిపారని అన్నారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడం జరిగిందని తెలిపారు. రైతు రాకోటి అసిరయ్య మాట్లాడుతూ సుమారు మూడు ఎకరాల పంటకు సంబంధించిన గడ్డి కుప్ప దగ్ధమైందని ఈ ఘటన ఏ విధంగా జరిగిందో అర్థం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతు అసిరయ్య కోరారు. రంగారాయిపురం గ్రామానికి చెందిన చెరుకు రైతు మక్క చిన్నంనాయుడు, గడ్డికుప్పలకు చెందిన రైతులు దాసు చిన్నారావు, కొరటాన రమణ, కోమటి సూరయ్య, తదితర రైతులు పాలకొండ అగ్నిమాపక సిబ్బందికి తెల్పడంతో సిబ్బంది హుటాహుటిన చేరుకుని మంటలను అదుపు చేయడంతో తమ పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూశారని అన్నారు. జరిగిన సంఘటనలో సుమారు 30వేలు ఆస్తినష్టం ఉంటుందని అంచనా.

## జగన్‌రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైంది

### పాలకొండ టీడీపీ పార్టీ ఇన్‌చార్జ నిమ్మక జయకృష్ణ



వీరఘట్టం, జనవరి 28 ప్రభాతవార్త

జగన్‌రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైందని, ఇంకా మిగిలింది 70 రోజులు మాత్రమేనని వైఎస్సార్ దురాగతాలను ప్రజాకోర్టులో శిక్షపడే సమయం ఆసన్నమైందని తెలుగుదేశంపార్టీ పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ అన్నారు. ఆదివారం తన స్వగృహం ఎం.రాజపురం గ్రామంలో విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని వైసీపీ పార్టీ, కార్యకర్తలు అంటుంటే మరోవైపు ప్రజలుకూడా వాళ్లని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్‌రెడ్డి అహంకారానికి, వైఎస్సార్ పాలనకు స్వస్తి చెప్పేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలను పూర్తిగా నాశనం చేసిన పార్టీ వైకాపా పార్టీ అని ఇటువంటి పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అవసరం లేదని ఆయన అన్నారు. కొత్త పన్నులు వేసి ధరలు పెంచి ప్రజల యొక్క రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్న సైకో జగన్‌రెడ్డి టీడీపీ హయాంలో లేని అప్పులు కష్టాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయో ప్రజలు ఆలోచించాలని అన్నారు. నష్టపోయిన రైతులు, ఉద్యోగం రాని యువత, మహిళలు టీడీపీ యొక్క స్టార్ క్యాంపైన్లేనని ఆయన అన్నారు. ఒకప్పుడు 200 ఉన్న కరెంటు బిల్లు నేడు 5 రెట్లు పెరిగి వెయ్యి అయ్యిందన్నారు. టీడీపీ హయాంలో అందరికి ఉచితంగా దొరికిన ఇసుక ఇప్పుడు సామాన్య ప్రజలకు అందనంత ధరలో చేరిందన్నారు. వైకాపా నాశిరకమైన మద్యాన్ని విక్రయించి ప్రజల ఆరోగ్యాలో చెలగాటమాడుతుందని ఆయన అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారని వైకాపాకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు తహతహలాడుతున్నారని జయకృష్ణ అన్నారు.

## ఎస్సీ ఎస్టీ టిఎఫ్ డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎంపీ

వీరఘట్టం, జనవరి 28 ప్రభాతవార్త



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ డైరీలు, క్యాలెండర్లును, స్టిక్కర్ క్యాలెండర్లు, పాకెట్ క్యాలెండర్లు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆదివారం శ్రీకాకుళంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో వీటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్లు, డైరీలు ఉపాధ్యాయులకు ఎంతో మేలు చేకూరుస్తాయని ఆయన అన్నారు. ఈ డైరీలో ఉపాధ్యాయులకు సంబంధించిన జీఓలు, ఇతర సమాచారం పొందుపర్చడంతో వారికి ఎంతో మేలు చేకూర్చినట్లు అవుతుందని ఆయన అన్నారు. తొలుత ఎంపీ రామ్మోహన్‌నాయుడును రాష్ట్ర, జిల్లా, దళిత సంఘ నాయకులు దుశ్శాలువతో, పూలమాలతో సత్కరించి బుద్ధుని ప్రతిమను సంఘ జ్ఞాపకార్థంగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పోతల దుర్గారావు, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొంత సుబ్బారాయుడు, కొప్పల డేనియల్, రాష్ట్ర మీడియా కన్వీనర్, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు అన్ను వెంకటరావు, ప్రధాన కార్యదర్శి శైల రమేష్‌బాబు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవల అప్పన్న, కింజరాపు నూకరాజు, ఉద్యోగ సంఘ నాయకులు నూతలపాటి భరత్ భూషణ్ రాజుమరియు సంఘ సభ్యులు, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అంపోలు ప్రతాప్, కోశాధికారి బసవల చిన్నారావు, కార్యదర్శులు సవలాపురపు వెంకటరమణ, కంఠ కృష్ణ, ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎచ్చెర్ల మురళి, బి.రాజులు, బి.జగన్నాథరావు, సంఘ సభ్యులు ఉపాధ్యాయులు, అంబేద్కర్‌వాదులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వైపే ప్రజలు చూపు

### -రానున్నది టీడీపీ ప్రభుత్వమేవీరఘట్టం పట్టణ నాయకులు బల్ల హరిబాబు



వీరఘట్టం, జనవరి 28 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయో తమ తడఖా ఏమిటన్నది చేసి చూపిస్తామంటూ ప్రజలు ఎదురు చూస్తున్నారని వీరఘట్టం పట్టణ శాఖ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బల్ల హరిబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఇందులో ఏమాత్రం సందేహం లేదని ఆయన అన్నారు. ప్రజలు వైకాపా ప్రభుత్వంపై పూర్తిగా నమ్మకాన్ని కోల్పోయారని విధివిధానాలు లేని పార్టీగా ప్రజలు గుర్తించారని విధివిధానాలు లేని పార్టీగా ప్రజలు గుర్తించారని ఆయన అన్నారు. మన రాష్ట్రానికి రాజధాని ఎక్కడ అంటే చెప్పుకోలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఒకప్పుడు అభివృద్ధి చేసేందుకు పోటీ పడిన పరిస్థితులు ఉండేవని అయితే నేడు అవేమీ కనిపించడం లేదని ఆయన అన్నారు. ప్రజలు కోరుకునేది రాష్ట్ర అభివృద్ధిని మాత్రమేనని ఆయన అన్నారు. పాలకొండ నియోజకవర్గంలో రోజురోజుకు తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని తమ నాయకుడు నిమ్మక జయకృష్ణ గెలుపు తథ్యమని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో త్వరలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన అన్నారు.





పాతపట్నం మండలం తామర గ్రామంలో ఇటీవల శివ్వాల పార్వతమ్మ స్వర్గస్తులైన వారి కుమారులు శివాల రామచంద్ర, శివాల కృష్ణమూర్తిలను నియోజకవర్గం సీనియర్ నాయకులు సలాన మోహనరావు పరామర్శించారు.

ప్రభాతవార్త-పాతపట్నం

29-01Pg10exHMNWJQERV:Layout 1 1/1/02 6:11 AM Page 1



# చేజేతులా వదులుకున్న తొలిటెస్ట్




## బ్యాటింగ్ వైఫల్యంతోనే భారత్ ఓటమి

## 28 పరుగుల తేడాతో ఇంగ్లండ్ విజయం

**హైదరాబాద్(ఉప్పల్):** ఇంగ్లండ్ భారత్‌జట్లమధ్య హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా ముగిసిన తొలిటెస్టులోభారత్ ఓటమి చవిచూసింది. ఇరుజట్లు విజయం కోసం హోరాహోరీ పోరాడినా ఇంగ్లండ్ అద్భుత బౌలింగ్‌తోభారత్‌కు షాకిచ్చింది. నాలుగోరోజు ఇంగ్లండ్‌రెండో ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోరుచేయడంతో భారత్‌ముందు 231 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. అయితే ఛేదనలో భారత టాపార్డర్, మిడిలార్డర్ తడబడింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 69.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. ఫలితంగా ఇంగ్లండ్ 28 పరుగుల తేడాతో గెలిచింది. ఛేదనలో 119 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన భారత్‌ను అశ్విన్ 84 బంతుల్లో 28 పరుగులు సాధించాడు. కోనశ్రీకర్‌భరత్ 59 బంనతుల్లో 28 పరుగులుచేసి ఆదుకున్నారు. భారత్ విజయానికి చేరువగా వచ్చినాతొలిటెస్టు ఆడుతున్న ఇంగ్లండ్ స్పిన్నర్ టామ్ హార్ట్లీ తన స్పిన్‌తో భారత్‌ను చుట్టేసి ఇంగ్లండ్‌కు విజయాన్ని అందించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఆతడు ఏడు వికెట్లు తీసి భారత్‌ను దెబ్బతీసాడు. ఆదివారంఓవర్‌నైట్ స్కోరు 316-6తో ప్రారంభించిన ఇంగ్లండ్ మరో 104 పరుగులుజోడించింది. ఓలిపోప్ 196 పరుగులుచేసి తృటిలో డబుల్‌సెంచరీ కోల్పోయాడు. రిహాన్ అహ్మద్ 28, టామ్ హార్ట్లీ 34 పరుగులతో రాణించడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోరుచేసింది. టీమిండియా ముందు 231 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. లక్ష్యఛేదనలో భారత్‌కు ఓపెనర్లు తొలి వికెట్‌కు 42 పరుగులుజోడించారు. తొలి ఇన్నింగ్స్‌లో ధాటిగా ఆడిన జైస్వాల్ రెండో ఇన్నింగ్స్‌లో 35 బంతులాడి 15 పరుగులే చేసాడు. టామ్ హార్ట్లీచేసిన 12వ ఓవర్‌లో భారత్‌కు డబుల్‌షాకులు తాకాయి. జైస్వాల్‌తోపాటు శుభ్‌మన్‌గిల్‌కూడా ఔట్ అయ్యాడు. 58 బంతులాడి 39 పరుగులుచేసిన రోహిత్‌శర్మను కూడా హార్ట్లీనే ఔట్‌చేసాడు. 63 పరుగులకే భారత్‌మూడు వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో కెఎల్‌రాహుల్ 22 పరుగులుచేసి ఆతడికి జతగా అక్షర్‌పటేల్ 17పరుగులుచేసాడు. ఈ ఇదనదరూ నాలుగో వికెట్‌కు 32 పరుగులుజోడించారు. కానీ టీ విరామం తర్వాత భారత్‌ను హార్ట్లీమళ్లీ దెబ్బకొట్టాడు. అక్షర్‌పటేల్‌ను ఔట్‌చేసి ఇండియాను ఒత్తిడిలోకి నెట్టాడు. ఆదుకుంటారనుకున్న రాహుల్‌శ్రేయస్ అయ్యర్(13)లు నిరాశపరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో 87 పరుగులుచేసిన రవీంద్రజడేజా రెండు పరుగులచేసాడు. స్టోక్స్ అద్భుతమైన త్రోకు రనౌట్ అయ్యాడు. అయ్యర్‌ను జాక్‌లీచ్ ఔట్‌చేయడంతో భారత్ ఏడు వికెట్లు నష్టపోయి కష్టాల్లోపడింది. క్రమం తప్పకుండా వికెట్లు నష్టపోతున్న భారత్‌ను సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్‌తోపాటు కీపర్ శ్రీకర్‌భరత్ ఆదుకున్నారు. స్పిన్‌తో విజృంభిస్తున్న ఇంగ్లండ్ బౌలర్లను ఈజంట అద్భుతంగా అడ్డుకుంది.

అనవసర షాట్లకు పోకుండా మంచి బంతులను గౌరవిస్తూనే గతితప్పిన బంతులకే పరుగులు రాబట్టారు. 8 వికెట్‌కు ఈ ద్వయం 8వ వికెట్‌కు 57 పరుగులుజోడించింది. ఇంగ్లండ్ బౌలర్లను 21 ఓవర్లపాటు నిలువరించారు. చివరిరోజుకు ఫలితం వస్తుందని, సోమవారం వరకూ లాగుతారని అంతాభావించారు. ఆతమరో రెండు ఓవర్లలో ముగుస్తుందనగా భరత్‌ను హార్ట్లీ బౌల్డ్‌చేసాడు. ఆతర్వాతి ఓవర్‌లోకూడా అశ్విన్‌ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. చివరి బ్యాటర్‌గా వచ్చిన సిరాజ్ 12 బుమ్రా ఆరు పరుగులు పదో వికెట్‌కు 25 పరుగులుజోడించారు. అయితే మళ్లీ హార్ట్లీయే వేసిన చివరి ఓవర్‌లో సిరాజ్ స్టంపౌట్ కావడంతో ఇంగ్లండ్ ఘనవిజయం సాధించింది.



## బ్యాటింగ్ వైఫల్యమే కొంపముంచింది

### తొలి టెస్ట్ ఓటమిపై రోహిత్

**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఓటమి తర్వాత కెప్టెన్ రోహిత్‌శర్మ మాట్లాడుతూ బ్యాటింగ్ వైఫల్యంతోనే ఓడిపోయామని చెప్పాడు. తొలతి ఇన్నింగ్స్‌లో 190 పరుగుల ఆధిక్యం లభించడంతో మేం గెలుస్తామన్న నమ్మకం ఉండేదని, కానీ ఓలీపోప్ మాత్రం అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను మలుపు తిప్పాడని అన్నాడు. భారత పరిస్థితుల్లో నేనుచూసిన ఉత్తమ ఇన్నింగ్స్ పోప్‌దే. ఆతడి ఆటతీరుకోసం ఎంత చెప్పుకున్నా తక్కువే. అయితే 230 పరుగులేమీ పెద్ద లక్ష్యం కాదని రోహిత్ అన్నాడు. ఏది ఏమైనా మేం ఒక టీమ్‌గా విఫలం అయ్యాం. మ్యాచ్‌ను ఐదోరోజువరకూ తీసుకెళ్లాలని భావించాను. కానీ వెంటవెంటనే వికెట్లు నష్టపోవడంతో మ్యాచ్ నాలుగురోజుల్లోనే ముగిసిపోయింది. అయితే మా లోయర్ ఆర్డర్ బ్యాటర్లుమాత్రం చివరివరకూ పోరాడారని మ్యాచ్ తర్వాత రోహిత్‌శర్మ అన్నాడు.

# అండర్19 యుఎస్‌ఎపై భారత్ గెలుపు!



**బ్లోంఫోంటీన్:** ఐసిసి అండర్19 ప్రపంచకప్‌లో భారత్ హ్యాట్రిక్ నమోదుచేసింది. గ్రూప్‌స్టేజిలో యుఎస్‌పై 201 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 326 పరుగులుచేసింది. అర్షిన్ కులకర్ణి 108 సెంచరీ సాధించగా ముషీర్‌ఖాన్ 73 పరుగులతో అర్ధసెంచరీ పూర్తిచేసాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన యుఎస్ఎ 8 వికెట్లు నష్టపోయి 125 పరుగులకే పరిమితమైంది. ఉత్కర్ష్‌శ్రీవాత్సవ 40 పర్వాలేదనిపించాడు. అమోఘ్ ఆరేపల్లి 27 పరుగులుచేయగా ఆరిన్ నడక్కర్ణి 20 పరుగులతో పోరాడినా ఓటమి అంతరం మాత్రం తగ్గింది. భారత బౌలర్లు నమన్ తివారినాలుగు, రాజ్ లింబాని, మురుగన్ అభిషేక్‌ప్రియాంషుమోలియా, సౌమీ పాండే తలోక వికెట్‌తీసారు. మంగళవారం నుంచి సూపర్‌సిక్స్ మ్యాచ్‌లు ప్రారంభం అవుతాయి. యుఎస్ఎ పై భారత్ బ్యాటర్లు చెలరేగారు. ఓపెనర్ ఆదర్శ్‌సింగ్ 25తో అర్షిన్‌కులకర్ణి తొలి వికెట్‌కు 46 పరుగులుజోడించాడు. ఆదర్శ్ ఔట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన ముషీర్‌ఖాన్‌తోకలిసి అర్షిన్ రెండో వికెట్‌కు 155పరుగుల భాగస్వామ్యం నిరినమంచాడు. ముషీర్ ఔట్ అయినప్పటికీ కెప్టెన్ ఉదయ్ సహారన్ 35తో అర్షిన్‌మరో 56 పరుగులుజోడించాడు. ఈ క్రమంలో అర్షిన్ సెంచరీ పూరినతచేసుకున్నాడు. యుఎస్ఎ బౌలర్లు పుంజుకోవడంతో స్వల్ప వ్యవదిలో భారత్ వికెట్లను చేజార్చుకుంది. ప్రియాన్షు మోలియా 27, సచిన్‌దాస్ 20, అరవెల్లి అవనీశ్ 12పరుగులుచేసారు. యుఎస్ఎ బౌలర్లు అతీంద్ర సుబ్రమణియన్ రెండు, ఆరిన్ నడక్కరి,ఆర్యగార్గ్, రిషిరమేష్ తలో వికెట్ పడగొట్టారు.

# శ్రీలంకబోర్డుపై నిషేధం ఎత్తేసిన ఐసిసి




**కొలంబో:** శ్రీలంక క్రికెట్‌కు అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి గుడ్‌న్యూస్ చెప్పింది. గత ఏడాది నవంబరులో శ్రీలంకక్రికెట్‌పై విధించిననిషేధాన్ని తాజాగా ఎత్తివేసింది. కొంతకాలంగా లంక క్రికెట్‌బోర్డుపై ఓ కన్నేసి ఉంచిన ఐసిసి బోర్డు తీసుకుంటున్న చర్యలపై సంతృప్తిని వ్యక్తంచేసింది. శ్రీలంక క్రీడామంత్రి హారిన్ ఫెర్నాండో ట్వీట్‌చేస్తూ ఎస్సెల్సీపై నిషేధం ఎత్తివేసిందని ప్రకటించారు. గత ఏడాది వన్డే వరల్డ్‌కప్‌లో లంక దారుణ వైఫల్యం నేపథ్యంలో శ్రీలంక ప్రభుత్వం ఎస్సెల్సీ బోర్డుసభ్యులపై వేటువేసింది. క్రికెట్‌బోర్డులోప్రభుత్వ జోక్యాన్ని ఒప్పుకునేదిలేదని, ఐసిసి ఎస్సెల్సీపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. నిషేధంతో లంక ఈ ఏడాది ఐసిసి అండర్19 ప్రపంచకప్ ఆతిథ్య హక్కులను కోల్పోయింది. ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో జరుగుతున్న ఈ టోర్నీ వాస్తవానికి లంకలో జరగాలి.ఐసిసి నిషేధానికి వ్యతిరేకంగా లంకబోర్డు నవంబరు 21న అప్పీల్‌చేసింది. ఈ క్రమంలో ఐసిసి సిఇఒ జెఫ్ అల్లార్డిస్ లంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేతోపాటు హారిన్ ఫెర్నాండోతో చర్చలుజరిపారు. చర్చలతో సంతృప్తిచెందిన ఐసిసి తాజాగా నిషేధాన్ని ఎత్తివేసింది.

# సింగిల్స్‌లోనూ షాకిచ్చిన ఇటలీ స్టార్ జన్నిక్ సిన్నర్



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి మరో టైటిల్ నెగ్గాలనిచూసిన వరల్డ్ నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌కు సెమీస్ లో షాకిచ్చిన ఇటలీ కుర్రాడు జన్నిక్ సిన్నర్ మరో సంచలనప్రదర్శనతో ఈ టోర్నీ విజేతగా నిలిచాడు. ఈ 24 ఏండ్ల సంచలనం ఆదివారంమెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో 3-6, 3-6,6-4,6-4, 6-3 తేడాతో డానిల్ మెద్వదేవ్‌ను ఓడించాడు. తాజా ఓటమితో ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ దక్కించుకోవాలన్న మూడో సీడ్ మెద్వెదేవ్ కలకలగానే ఉండిపోయింది. 2021, 2022లలో కూడా మెద్వెదేవ్ ఫైనల్‌చేరి పరాజయం పాలయ్యాడు. సెమీస్ జొకోవిచ్‌ను ఓడించి ఫైనల్‌కు దూసుకొచ్చిన నాలుగోసీడ్ సిన్నర్ తుదిపోరులో తొలిరెండు సెట్లు ఓడిపోయినా పుంజుకున్నాడు. వరుసగా మూడు సెట్లు గెలిచి తన కెరీర్‌లో తొలిగ్రాండ్ స్లామ్ టోర్నీని దక్కించుకున్నాడు. ఈ విజయం ద్వారా ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ నిలిచాడు. 2014 తర్వాత జొకోవిచ్, ఫెదరర్, నాదల్‌కాకుండా ఆసీస్ ఓపెన్ టోర్నీ గెలిచిన తొలిప్లేయర్ అతడే కావడం విశేషం. 2014లో స్విట్జర్లాండ్‌కు చెందిన స్టాన్ వావ్రింకా గెలిచాడు.

# 27 యేళ్ల తర్వాత ఆసీస్‌పై విండీస్ గెలుపు



**బ్రిస్బేన్:** దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత ఆస్ట్రేలియాపై వెస్టిండీస్ అద్భుత విజయం సాధించింది. ఆసీస్ గడ్డపై 27 ఏళ్ల తర్వాత ఓ టెస్టు గెలిచింది. ఈ సూపర్ గెలుపుతో సిరీస్‌ను సమంచేసుకుంది విండీస్. వెస్టిండీస్ చరిత్రాత్మక విజయంతో సత్తాచాటింది. ఆస్ట్రేలియాకు కంచుకోటగా భావించే బ్రిస్బేన్‌లో ఆజట్టును విండీస్ ఓడించింది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగాజరిగిన రెండు టెస్టుల్లో ఆదివారం వెస్టిండీస్ ఎనిమిది పరుగుల తేడాతో ఆసీస్‌పై ఉత్కంఠ విజయం సాధించినాలుగోరోజే గెలిచింది. వెస్టిండీస్ యువబౌలర్ షామర్ జోసఫ్ ఏడు వికెట్లతో అద్భుతప్రదర్శనచేసాడు. బ్యాటింగ్‌చేస్తున్న సమయంలో కాలివేలికి తీవ్ర గాయమైనా నొప్పిని భరిస్తూ బౌలింగ్‌చేసిన 24 ఏళ్లకుర్రాడు ఏకంగా ఏడు వికెట్లు తీసి ఆసీస్‌ను కుప్పకూల్చాడు. విండీస్‌కు చరిత్రలో నిలిచే విజయం అందించాడు. 2016 పరుగుల లక్ష్యఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ జట్టు 207 పరుగులకు ఆలౌట్ అయింది. సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ 146 బంతుల్లో 91 పరుగులు చేసాడు. చివరివరకూ అజేయంగా నిలిచి ఒంటరిపోరాటం చేసాడు. కామెరూన్‌గ్రీన్ 42 మినహా ఇతర బ్యాటర్లు విఫలం అయ్యాడు. వెస్టిండీస్‌యువ పేసర్ షామర్ జోసెఫ్ 11.5 ఓవర్లలో ఏడు వికెట్లుతీసి విజృంభించడంతో ఆసీస్ బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. అల్జారి జోసెఫ్ రెండు,జస్టిన్‌గ్రీవ్స్ ఒక వికెట్‌తీసారు. దీనితో ఈరెండు టెస్టుల సిరీస్ 1-1తో సమం అయింది. రెండు వికెట్లకు 60 పరుగుల ఓవర్‌నైట్ స్కోరువద్ద నాలుగోరోజయిన నేడు ఆటకొనసాగించింది. స్మిత్ ఓవైపు నిలకడగా గ్రీన్‌కాసేపు సహకరించాడు.ఆతర్వాత ట్రావిస్ హెడ్, మిచెల్‌మార్ష్‌లు ఆడారు.మార్ష్ పది, అలెక్స్‌క్యారి రెండేరెండు పరుగులుచేసాడు. మిచెల్ స్టార్క్ 21పరుగులు, ప్యాట్‌కమిన్స్‌ను రెండు పరుగులతో షామర్‌జోసెఫ్ ఓ డించాడు. అరంగేట్రంచేసిన సిరీస్‌లోనే రెండోసారి ఐదు వికెట్ల ప్రదర్శన చేసాడు. చివరిగా జోస్ హేజిల్‌వుడ్‌కు పరుగులియ్యకుండా పెవిలియన్‌కు పంపించాడు. రెండోటెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 311 పరుగులుచేయగా ఆస్ట్రేలియా తొమ్మిది వికెట్లకు 289 పరుగులవద్ద డిక్లేర్‌చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 193 పరుగులుచేయగా ఆస్ట్రేలియా ముందు 216 పరుగుల లక్ష్యం నిలిపింది. అయితే చివరివరకూ ఉత్కంఠగా సాగిన రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ విజయం సాధించింది.

# రిస్క్ తగ్గాలంటే విభిన్న పోర్టుఫోలియోల్లో పెట్టుబడులు!

**ముంబై, జనవరి 28:** ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ ఒడుదుడుకులను చూశాయి. ముఖ్యంగా జనవరి 23న సెన్సెక్స్ ఏకంగా 1000 పాయింట్లకు పైగా కోల్పోవడం ఆందోళనకు గురిచేసింది. బుల్స్ జోరు కొంత కనిపించినప్పటికీ బేర్స్ గ్రిప్‌లోనే మార్కెట్లు ఈ వారం



ప్రధానంగా కొనసాగాయి. దీంతో మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి చెలరేగి లక్షల కోట్లు విలువైన పెట్టుబడిదారుల సంపద ఆవిరైంది. ఇలా మార్కెట్లు భారీగా పతనమైనప్పుడు ఇన్వెస్టర్లు గుర్తుంచుకోవాల్సిన, తమ డబ్బును సురక్షితంగా ఉంచుకునేందుకు పాటించాల్సిన ముఖ్యమైన సూత్రాలను ఇప్పుడు పరిశీలిద్దాం. ఈ క్రమంలో వచ్చే వారం మార్కెట్లు ఎలా ఉంటాయనే ఆందోళన కూడా పెట్టుబడిదారుల్లో ప్రధానంగా కొనసాగుతోంది. ఒక్కసారిగా మార్కెట్లు కుప్పకూలడంతో పెట్టుబడిదారులు భయాందోళన చెందకూడదు. భయంలో తీసుకున్న హఠాత్తు నిర్ణయాల కారణంగా తప్పులు చేసేందుకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. మార్కెట్ల పతనం సాధారమైనది తర్వాత ఏం జరుగుతుందో పరిగణించాల్సి ఉంటుంది. డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియో రంగాల్లో రిస్క్ బ్యాలెన్స్ చేస్తుంది. మార్కెట్ల క్రాష్‌లు మీ పెట్టుబడులను సులభంగా వైవిధ్య పరచవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. మార్కెట్ల క్రాష్ సమయంలో ముందుగా పుకార్లను నమ్మటానికి దూరంగా ఉండడం చాలా ముఖ్యం. తప్పుడు సమాచారాన్ని నమ్మటం వల్ల వినాశకరమైన పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడానికి పురిగొల్పుతుంది. మార్కెట్ల క్రాష్ సమయంలో భయపడి పెట్టుబడిదారులు చేయకూడని పని నాణ్యమైన స్టాక్‌లలో పెట్టిన సొమ్మును ఎట్టి పరిస్థితుల్లోనూ విరమించకూడదు. పరిస్థితులు చక్కబడగానే ఈ స్టాక్‌లు తమ సామర్థ్యాన్ని తిరిగి పొందే అవకాశం ఉంది. మార్కెట్ క్రాష్ అనేది పోర్ట్‌ఫోలియో పనితీరును ఆడిట్ చేసేందుకు, పెట్టుబడుల్లో జరిగిన లొసుగులను సరిచేసుకోవడానికి వెసులుబాటు కల్పిస్తుంది. పోర్ట్‌ఫోలియోను తిరిగి రీషఫుల్ చేసేందుకు సరైన సమయంగా దీనిని పరిశీలించాలి. మార్కెట్ల పతనం సమయంలో నగదు నిల్వలు కలిగి ఉండడం ప్రయోజనకరం. ఇది మిమ్మల్ని సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా నాణ్యమైన స్టాక్‌లను తక్కువ ధరలకు కొనుగోలు చేసేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. క్రాష్ నుంచి పెట్టుబడిదారులు అంతర్లీన డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడం వల్ల అడ్డంకులను అవకాశాలుగా మార్చుకోవడంలో దోహదపడుతుంది. మార్కెట్ల పతనం సమయంలో మీరు ఆర్థిక సలహాదారులను సంప్రదించడం ఉత్తమం. వారు మార్కెట్లలోని పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకుని సరైన పెట్టుబడి సలహాలను అందిస్తారు. ఇది పెట్టుబడి నిర్ణయాలను సులభతరం చేస్తుంది. పెట్టుబడులు వాస్తవానికి దీర్ఘకాలిక వ్యవహారమని గుర్తుంచుకోండి. స్వల్పకాలిక మార్కెట్ హెచ్చుతగ్గులు గొప్ప స్కీమ్‌లో బాగా విభిన్నమైన పోర్ట్‌ఫోలియోను ప్రభావితం చేయవు. మార్కెట్ విపత్తులను ఎదుర్కోవటానికి సమర్థవంతమైన మార్గం గత తప్పుల నుంచి నేర్చుకోవడం. ప్రతి మార్కెట్ తిరోగమనం ఒక పాఠం.

# బడ్జెట్‌పై రియాల్టీ రంగం కోటి ఆశలు..

**న్యూఢిల్లీ, జనవరి 28:** రియల్ ఎస్టేట్ డెవలపర్లు ప్రభుత్వం నుంచి 4 ప్రధాన అంచనాలను కలిగి ఉన్నారు. ఈ రంగం మరింత బలంగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో రియల్ ఎస్టేట్ రంగం కీలక పాత్ర పోషించడమే దీనికి కారణం. పెరుగుతన్న ఇళ్ల విక్రయాలు సిమెంట్, స్టీల్, ఇటుకలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఇతర వస్తువుల అమ్మకాలు పెరగడమే కాకుండా ఉపాధి అవకాశాల సృష్టి జరుగుతుందని వినియోగదారులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి పరిశ్రమ హోదా కల్పించాలనే డిమాండ్ చాలా రోజులుగా ఉంది. క్రెడాయ్ -ఎన్‌సిఆర్ చైర్మన్, గౌర్ గ్రూప్ సిఎండి మనోజ్ గౌర్ మాట్లాడుతూ, దేశ ఆర్థిక వృద్ధిలో రియల్ ఎస్టేట్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. హోదా అతిపెద్ద డిమాండ్‌గా ఉంది. రియల్ ఎస్టేట్ రంగంలో డిమాండ్ పెంచేందుకు గృహ కొనుగోలుదారులకు నిబంధనలను సులభతరం చేయడానికి, అధిక రెపో రేట్లు గృహ రుణాలను ఖరీదైనవిగా మారుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వం పన్ను




మినహాయింపులను అందిస్తే తప్ప రియాల్టీ రంగం అభివృద్ధి చెందని నిపుణులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మొత్తం అమ్మకాలలో రూ.కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్ల వాటా 2022లో 27శాతం నుంచి 2023లో 34శాతానికి పెరిగింది. అలాగే మొత్తం గృహాల విక్రయాల్లో అఫర్డబుల్ హౌసింగ్ వాటా 30శాతానికి తగ్గింది. సెక్షన్ 24 కింద రుణాలపై పన్ను మినహాయింపు రూ.5 లక్షలకు పొడిగించాలని డిమాండ్ ఉంది. హౌసింగ్ డిమాండ్ నానాటికీ పెరుగుతోంది. నయన్ రహేజా ప్రకారం సరసమైన గృహాలపై ప్రభుత్వం కొన్ని ఉపశమనాలు ప్రకటిస్తూ బాగుంటుందన్నారు. ప్రజలకు అందుబాటు ధరలో ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కొన్ని పథకాలను ప్రకటించాలని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేశారు. సరసమైన గృహాలపై జిఎస్‌టి రేటు 1శాతానికి, అయితే ఈ కేటగిరీ వెలుపలి గృహాలపై 5శాతం జిఎస్‌టి వర్తిస్తుంది. ఈరెండు షరతులను మార్చాలని రియల్‌ఎస్టేట్ దెవలపర్లు డిమాండ్ చేస్తున్నారు.

# సేల్స్‌ఫోర్స్ నుంచి 700 మంది ఉద్యోగులు ఔట్

**ముంబై, జనవరి 28:** దిగ్గజ కంపెనీల లేఆఫ్స్‌తో ప్రారంభమైన కొత్త యేడాది అదే పంథాలో కొనసాగుతోంది. లక్షలాది మంది ఇప్పటికే కొలువులు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉండగా, మరిన్ని లేఆఫ్స్ ఇచ్చేందుకు ఆయా కంపెనీలు వెనకాడడం లేదు. క్లౌడ్ ఆధారిత కస్టమర్ రిలేషన్ షిప్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ దిగ్గజం సేల్స్‌ఫోర్స్ ఈ సారి లేఆఫ్స్ ప్రకటించింది. కంపెనీ వ్యాప్తంగా ఉన్న సుమారు 700 మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. మొత్తం 70వేల మంది సిబ్బందిలో ఒక శాతానికి ఉద్వాసన పలకాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఏడాది క్రితం కూడా ఇలాగే ఏకంగా 10 శాతం మంది ఉద్యోగులపై సేల్స్‌ఫోర్స్ వేటు వేసింది. దాదాపు 8వేల మంది సిబ్బంది కొలువు పోగొట్టుకున్నారు. ఖర్చులను తగ్గించాలనే పెట్టుబడిదారుల ఒత్తిడికి తలొగ్గక తప్పనిసరి పరిస్థితుల్లో అలా చేయాల్సి వచ్చింది. అయితే తాజా నిర్ణయం వల్ల కోతలు తక్కువే కావడంతో ఇది సాధారణ సర్దుబాటు కావచ్చని నివేదిక పేర్కొంది. గతేడాది కంపెనీ పలు సవాళ్లను ఎదుర్కొంది. కరోనా విజృంభణ అనంతరం విక్రయాలు మందగించడం దాని వృద్ధిని ప్రభావితం చేసింది. ఇలియట్ మేనేజ్‌మెంట్ వంటి క్రియాశీల పెట్టుబడిదారులు సంస్థలో వాటాలను కొనుగోలు చేశారు. మార్జిన్ విస్తరణను వేగవంతం చేయాలని సిఇఒ మార్క్ బెనియోఫ్‌ను కోరారు. వీటిని నెరవేర్చడానికి ఉద్యోగాల కోతలతో పాటు రియల్ ఎస్టేట్ హోల్డింగ్‌ను తగ్గించాల్సి వచ్చింది.




# వాణిజ్యం

# అంబానీ, అదానీల పవర్ వార్..

## పోటీగా రంగంలోకి ప్రభుత్వ సంస్థ

**ముంబై, జనవరి 28:** దేశీయ ఇంధన రంగంలోకి భారీగా పెట్టుబడులు తరలి వస్తున్నాయి. పవర్ సెక్టార్‌లో ఇప్పటికే ఉన్న ఆయా ప్లేయర్స్ తమ కంపెనీల కెపాసిటీని మరింత పెంచేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ సమయంలో ఓ సంస్థను కొనుగోలు చేసేందుకు అంబానీ, అదానీలతో పాటు ప్రభుత్వం కూడా పోటీ పడుతోంది. ల్యాంకో అమర్‌కంటక్ పవర్ ఛత్తీస్‌గఢ్‌లో బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్రాజెక్టును నిర్వహిస్తోంది. కాగా ప్రస్తుతం కార్పొరేట్ దివాలా ప్రక్రియను కొనసాగిస్తోంది. మొదటిదశలో 300 మెగావాట్ల చొప్పున రెండు యూనిట్ల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. వీటి నుంచి హర్యానా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు విద్యుత్ సరఫరా జరుగుతోంది. దీనిని దక్కించుకోవడానికి ఇప్పుడు బిజినెస్ మ్యాన్స్ ఇద్దరి మధ్య సమరం నెలకొంది. ఈ రేసు నుంచి తప్పుకునేందుకు నవీన్ జిందాల్‌కు చెందిన జిందాల్ పవర్, అమరావతి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ప్రస్తుతం పోటీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పవర్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నేతృత్వంలోని కన్సార్టియం మాత్రమే ఉన్నాయి. అదానీ పవర్ గేర్ మార్చి గతంలో ప్రతిపాదించిన 3,650 కోట్లను 4,100 కోట్లకు సవరించి హీట్ పెంచింది. దీంతో రుణదాతల అభ్యర్థల మేరకు మరోసారి వేలం జరగనుంది. అయితే పిఎఫ్‌సి కన్సార్టియం 3,020 కోట్ల రిజల్యూషన్ ప్లాన్‌తో



ఇప్పటికే ముందుకు వచ్చింది. వేలంలో పాల్గొనాల్సిందిగా మొదటగా రంగంలోకి దిగిన రిలయన్స్ కంపెనీకి కూడా ఆహ్వానం అందింది. కాగా ఈ త్రికోణ పోటీలో ఆ పవర్ కంపెనీని ఎవరు దక్కించుకుంటారో వేచి చూడాలి మరి.

# ఇండియా నుంచి తొలి కృత్రిమ మేధ యూనికార్న్..

**ముంబై, జనవరి 28:** ఓపెన్ ఏఐ తన ఆర్టిఫిషియల్ మోడల్ చాట్‌జిపిటిని రిలీజ్ చేయడంతో ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు రియల్ సామర్థ్యాన్ని పూర్తిగా గుర్తించింది. దీంతో దిగ్గజ సంస్థల నుంచి ఆయా స్టార్టప్స్ వరకు ఏఐ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌ని విరివిగా ప్రారంభించాయి. వాటిలో ఒకటైన ఓలా గ్రూప్ ఇప్పుడు చరిత్ర సృష్టించింది. మ్యాట్రిక్స్ పార్టనర్స్ నేతృత్వంలో ఓలా గ్రూప్‌కి చెందిన ఏఐ సంస్థ 'కృత్రిమ్', తాజా ఫండింగ్ రౌండ్‌లో 50 మిలియన్ డాలర్లను సేకరించినట్లు కంపెనీ ప్రకటించింది. ఈమొత్తంతో కంపెనీ విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో భారత్ నుంచి ఆవిర్భవించిన మొదటి యూనికార్న్‌గా రికార్డులు నెలకొల్పింది. సేకరించిన నిధుల ద్వారా ఏఐ ల్యాండ్‌స్కేప్‌లో విప్లవాత్మక మార్పులు చేయనున్నట్లు ఆ సంస్థ తెలిపింది. కొత్త ఆవిష్కరణల దిశగా పనిచేయడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా తన పరిధిని విస్తరించడం తమ లక్ష్యాలుగా పేర్కొంది. అయితే కృత్రిమ్ తన బేస్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌ని గత నెలలోనే ఆవిష్కరించడం విశేషం. 'ఇండియా తన స్వంత ఏఐని నిర్మించుకోవాలి. కృత్రిమ్ ద్వారా మొట్టమొదటి పూర్తిస్థాయి ఏఐ కంప్యూటింగ్ స్టాక్‌ను రూపొందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా మొదటి రౌండ్ నిధుల సేకరణను విజయవంతంగా ముగించినందుకు సంతోషిస్తున్నాము. వినూత్న ఏఐ సొల్యూషన్స్‌తో భారత్‌తో పాటు ప్రపంచానికి కూడా అర్థవంతమైన సహకారాన్ని అందించగలమని నమ్ముతున్నాం' అని కంపెనీ వ్యవస్థాపకులు భవిష్ అగర్వాల్ వివరించారు. బెంగళూరు, శాన్‌ఫ్రాన్సిస్కోలోని ప్రముఖ కంప్యూటర్ శాస్త్రవేత్తల బృందంచే ఎల్‌ఎల్‌ఎం మోడల్ శిక్షణ పొందింది. అనేక భారతీయ భాషలను పూర్తిగా అర్థం చేసుకోగలగడంతో పాటు అనర్గళంగా మాట్లాడగలిగే సామర్థ్యం కృత్రిమ్ ఏఐ సంభాషణ అసిస్టెంట్‌కి ఉన్నట్లు తెలిసింది. జనవరి 2024 వరకు ముందస్తు యాక్సెస్ ప్రోగ్రామ్ అమలు చేస్తామని కంపెనీ గత నెలలోనే ప్రకటించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.